ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

20-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 290, పేజీలు : 10+6 వెల : 8.00



24లో అధికారం వైఎస్సార్సీదే: మంత్రి సురేష్ 2లో

ఆప్ మంత్రికి జైల్లో మసాజ్ 5లో




## డిసెంబరు 7 నుంచి శీతాకాల పార్లమెంటు

### 29 దాకా సమావేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 19:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు షెడ్యూల్ విడుదలైంది. డిసెంబరు 7వ తేదీ నుంచి శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. డిసెంబరు 7 నుంచి 29వ తేదీ వరకు ఉభయసభల సమావేశాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. శీతాకాల సమావేశాల్లో మొత్తం 17 పనిదినాలు ఉంటాయని చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్‌ధన్‌కర్ ఎగువ సభలో కార్యకలాపాలను నిర్వహించే మొదటి సెషన్ ఇది కావడం గమనార్హం. కాగా పార్లమెంట్ సమావేశాల కంటే ముందే ఈ నెల 21వ తేదీన ప్రీ బడ్జెట్ సమావేశాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఈ సమావేశాలను ప్రారంభిస్తారు. 2023,24 ఆర్థిక సంవత్సర బడ్జెట్ తయారీకి సూచనలు కోరుతూ మంత్రి సమావేశాలు నిర్వహించనున్నారు. పరిశ్రమల చాంబర్లు, మౌలిక సదుపాయాలు, పర్యావరణ రంగం నిపుణులతో దృశ్యమాధ్యమం ద్వారా సమావేశం అవుతారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

### చివరి లబ్ధిదారునికీ ప్రతి సంక్షేమ కార్యక్రమం అందాలి

### 'గడపగడపకు' కార్యక్రమంలో సూచనలన్నీ అమలు చేయాలి

### గ్రామ సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించాలి: సిఎం జగన్



**విజయవాడ, నవంబరు 19ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని సిఎంఎం వైఎస్ జగన్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశంఅన్నారు. అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం 40నెలల కాలంలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలపై అన్ని ప్రభుత్వశాఖ ఉన్నతాధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.సమాచార శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి అధికారులతో ఎప్పటికప్పుడు గడప,గడపకు కార్యక్రమాలపై నివేదికలు తీసుకుంటున్నారు. కీలకంగా ఆయా కుటుంబాలు ప్రత్యేకంగా సూచించిన కార్యక్రమాలను,అవసరతలను సచివాలయం పరిధిలో రూ.20 లక్షల నిధులు కేటాయించినందున తక్షణం పరిష్కరించుకోవాలని ఆదేశిస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన అధికారులతో గడప,గడప ద్వారా లభించిన అంశాలపై పూర్తి శ్రద్ధ పెట్టాలని సూచించారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.

రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. 81వేల మంది, చేనేత కార్మికులకు రూ.24 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. 82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా 43లక్షల మంది తల్లులకుఅమ్మఒడి పథకం వారిబ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగు వేలకోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సు మెంటుగా జమచేసామన్నారు.వాహనమిత్ర, రైతుభరోసా,పింఛను కానుక, సున్నావడ్డీ, లా నేస్తం, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి,ఆరోగ్యశ్రీ,ఆరోగ్య ఆసరా, వసతి దీవెన, విద్యాదీవెన, చోదుడు, కాపు నేస్తం, గోరుముద్ద, 30లక్షల పట్టాలు, కంటివెలుగు, పాఠశాలలు, అంగన్ వాడీలు, ఆస్పత్రుల్లోను "నాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని ≫2



కనువిందు చేసిన కార్ల రేసింగ్ 2లో

## '3 రాజధానులు ఇక తథ్యం'

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** శాస్త్రీయ విధానంతోనే పరిపాలన వికేంద్రీకరణ అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.మూడు రాజధానులు ఎపి ప్రభుత్వ అభిమతం అని స్పష్టం చేసారు.ఈ నినాదంతోనే వచ్చే ఎన్నికలకు వెళ్తామన్నారు.ఆదాయం అంతా ఒకే చోట కేంద్రీకృతం కావడం సరికాదని తాము భావిస్తున్నట్లు తెలిపారు వికేంద్రీకరణ ఎందుకు అవసరమో ప్రజలకు వివరంగా స్పష్టంగా చెబుతున్నామన్నారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వికేంద్రీకరణ, తదనుగుణ పాలనాభివృద్ధిపై తమకు స్పష్టత ఉందన్నారు. వికేంద్రీకరణకు సంబంధించి తమ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందన్నారు.అమరావతిలోనూ రాజధాని ఎందుకు ఉండాలో చంద్రబాబు ఎందుకు సమాధానం చెప్పలేక పోతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకు మళ్లీ అధికారంలోకి వస్తాననే ఆశ సన్నగిల్లిందన్నారు.అందుకే ఎక్కడ బడితే అక్కడ ఆవేశంతో ఊగిపోతున్నారన్నారు. చంద్రబాబు తీవ్ర నిస్పృహతో ఉన్నారన్నారు. న్యాయ రాజధానిపై వైఖరి అడిగితే సమాధానం చెప్పాలన్నారు. అంతేగాని స్థానిక ప్రజలను బెదిరిస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

కర్నూలు వెళ్లినప్పుడు న్యాయరాజధానిపై ప్రజలు నిలదీయారా, ప్రజలు అడిగితే సమాధానం చెప్పకుండా బెదిరిస్తారా? అని ప్రశ్నించారు.చంద్రబాబు మాటలతో టిడిపి అంటే తిట్టు, దూషణలు, బూతుల పార్టీ అని మరో సారి రుజువైందన్నారు, అన్ని చిట్‌ఫండ్స్ మాదిరిగానే మార్గదర్శిలో తనిఖీలు చేస్తే కక్ష సాధింపు అని గగ్గోలుపెడుతున్నారన్నారు.డిపాజిట్లు తీసుకుని డైవర్ట్ చేసినట్లు ఫిర్యాదులు వస్తే తనిఖీలు చేయొద్దా? మీరు ఏం చేసినా ఊరుకోవాలా? అని ప్రశ్నించారు.చంద్రబాబును ప్రజలు వచ్చే ఎన్నికల అనంతరం ఇంటికే పరిమితం చేస్తారన్నారు.



## పిఎస్‌ఎల్‌వి సి-54 26న నింగిలోకి

### 9 ఉపగ్రహాలతో ప్రయోగం

### వీక్షకుల గ్యాలరీకి అనుమతి

**శ్రీహరికోట (తడ), నవంబరు 19 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 26న పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక ప్రైవేటు రాకెట్ ప్రయోగం తర్వాత ఆ వెంటనే ఇస్రో పిఎస్ఎల్‌వి రాకెట్ ప్రయోగాన్ని చేపట్టింది. శ్రీహరికోటలోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి 26న మధ్యాహ్నం 11.56 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఇఒఎస్-06 ఇందులో ప్రధాన శాటిలైట్. దీనితోపాటు ఇండియా, భూటాన్ సంయుక్తంగా రూపొందించిన అకా ఐఎన్ఎస్-2బి ≫2

## రాష్ట్రానికి 'ఇదేం ఖర్మ'!



### ప్రారంభించిన చంద్రబాబు నాయుడు

### టిడిపి కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**మంగళగిరి, నవంబరు 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ రివర్స్ పాలనపై టిడిపి చేపట్టనున్న ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. శనివారం టిడిపి రాష్ట్ర కార్యాలయంలో తెలుగు దేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు.

తెలుగుదేశం జాతీయ భావాలతో పనిచేసిన పార్టీ దేశంలో అనేక సంస్కరణల్లో టిడిపి భాగస్వామిగా ఉందన్నారు.టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంత బాధ్యతగా ఉన్నామో..ప్రతిపక్షంలోనూ అంతే బాధ్యతగా ఉండి సేవ చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అనిచెప్పారు. 1978లో నేను మొదటిసారి ఎమ్మెల్యేను అయ్యాను అనేక మంది ముఖ్యమంత్రులను చూశానని,జగన్ ఇటువంటి సీఎంను చూడలేదని విమర్శించారు.

మూడున్నరేళ్లక్రితం అచ్చెన్నాయుడుతో మొదలు సోషల్ మీడియా కార్యకర్తల వరకు అందర్ని వేధించారని అన్నారు. కర్నూలును మెగాసిటీ చేస్తామన్నారు.విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం అని స్పష్టంగా చెప్పాం అన్నారు.కేసుల నుంచి జగన్ తప్పించుకోలేడు అని సుప్రీం కోర్టుచెప్పిందని తప్పుచేసిన జగన్ ఎప్పటికైనా శిక్ష నుంచి తప్పించుకోలేడన్నారు.రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోతున్నాయి. వైఎస్సార్సీ ఎమ్మెల్యేల నుంచి సిఎం వరకు పరిశ్రమల నుంచి వాటాలకోసం ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. మైనార్టీ బిసి ఎస్సీ,ఎస్టీ వర్గాలను దారుణంగా దెబ్బతీశారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి వెన్నెముకగా ఉంది వెనుకబడిన వర్గాలేనన్నారు. కేంద్రంలో ఎర్రం నాయుడుకు క్యాబినెట్ పదవిఇచ్చి గౌరవించామని గుర్తు చేశారు. పేదవాళ్లకు ఇంటిపేరుతో కూడా ఈ ప్రభుత్వం రూ.6వేల కోట్ల అవినీతికి పాల్పడిందన్నారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలి.సీఎం కటౌట్‌కు ఉన్న ప్రాధాన్యం ప్రజల ప్రాణాలకు ఇవ్వడం లేదు ఇదేం ఖర్మ? అని వ్యాఖ్యానించారు.ఓటుకు వైసీపీ వాళ్ళు రూ.10 వేలు ఇచ్చినా... అవినీతి పోలీసు లున్నా మనం గట్టిగా ఎదుర్కోవాలని,దానికి ఇప్పటి నుంచే మనం సిద్ధంఅవ్వాలి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకొని నిర్వహించాలన్నారు.

## తెలుగు భాషాభ్యున్నతికి సంస్కరణలు తప్పనిసరి

### అధికార భాషాసంఘం అధ్యక్షుడు విజయ్‌బాబు 6లో



## తిరుమలకొండల్లో భారీగా ఎర్రచందనం పట్టివేత

**తిరుమల, నవంబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా ఎంతో విలువైన శేషాచలం కొండల్లో నెలవైన ఎర్రచందనం వృక్షాలను నరికి అక్రమంగా దుంగలను తరలించేస్తున్నారు. స్మగ్లర్ల కట్టడికి ఓ వైపు అటవీశాఖ, పోలీసు టాస్క్‌ఫోర్స్ వ్యూహాత్మకంగా చర్యలు తీసుకుంటున్నా స్మగ్లర్లు తమదైన శైలిలో ఎర్రచందనం తరలించేస్తున్నారు. శనివారంఉదయం తిరుమలఅడవుల్లో ఎర్రచందనం వృక్షాలను నరికి దుంగలను తరలిస్తున్న 9మంది నిందితులను అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

### 9 మంది అరెస్టు

పట్టుకున్నారు. వారినుంచి 85 ఎర్రచందనం దుంగలు, 4 ద్విచక్రవాహనాలు, అశోక్‌లేల్యాండ్ గూడ్స్ వాహనం స్వాధీనంచేసుకున్నారు. ఈ వివరాలను అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ ఎస్‌పి మేడా సుందరరావు మీడియాకు వెల్లడించారు. కర్నూలు రేంజి డిఐజి సెంధిల్‌కుమార్ ఆదేశాలతో అందిన సమాచారంతో అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డి,సిఐ రామకృష్ణ ≫2

## స్వచ్ఛ సంకల్ప్, క్లాప్ భేష్

### •ప్రశంసలు కురిపించిన ఎన్జీటి •పెనాల్టీ నుంచి మినహాయింపు

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్జీటీ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్వచ్ఛా సంకల్ప,క్లాప్ కార్యక్రమ నిర్వాహణ పట్ల ప్రశంసలు కురిపించింది. చెత్త నియంత్రణల అంశాలల్లో ఎపి తీసుకుంటున్న కార్యచరణ పట్ల అభినందనలు తెలుపుతూ పెనాల్టీ నుంచి భారీ మినహాయింపును ఇచ్చింది. జగనన్న స్వచ్ఛ సంకల్పం అమలుతో ఈ అరుదైన అవకాశం రాష్ట్రానికి దక్కింది. అయిదు రాష్ట్రాలకు వేల కోట్ల జరిమానా విధించిన నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఎపిలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కాన్సెప్ట్‌వల్ల ఎటువంటి జరిమానావిధించకపోగా సంతృప్తి చెందింది. ఎన్జీటీ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యర్థాల నిర్వహణపై సరైన చర్యలు తీసుకుంటున్న విధానాల పట్ల అభినందనలు తెలిపింది. వ్యర్థాల నిర్వాహణ సరిగ్గా పాటించని తెలంగాణాకు రూ.3,800కోట్ల్, పశ్చిమబెంగాల్‌కి రూ.మూడు వేల కోట్లు,మహారాష్ట్రకు రూ.12కోట్లు, రాజస్థాన్‌కి రూ.3వేల కోట్లు, కర్ణాటకకు రూ.2,900 కోట్లు ఎన్‌జిటీ జరిమానా విధించింది. ఏపీ ప్రభుత్వానికి ఎన్జీటీ గతంలో నోటీసులు జారీచేసింది. అయితే రాష్ట్రప్రభుత్వం ఘన, ద్రవ వ్యర్థాలు, మురుగు నీటి నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను పరిశీలించిన కమీషన్ సంతృప్తిని వ్యక్తంచేసింది. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించాలనే లక్ష్య సిద్ధితో సిఎం జగన్ ఉన్నారు.నగరాల్లో,పట్టణాల్లో. జగనన్న స్వచ్ఛా సంకల్పం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఆయన నేరుగా ఈ వ్యవహారంలో అధికారులకు మార్గదర్శనం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలను,నగరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బిన్ ఫ్రీ, లిట్టర్ ఫ్రీ, గార్బేజ్ ఫ్రీ అభివృద్ధిపర్చడమే ప్రభుత్వంలక్ష్యంగా పెట్టుకుంది. తడి,పొడి, ప్రమాదకర




మైన వ్యర్థాలను వేరు చేసిందుకు వీలుగా ఇంటికి మూడు చొప్పున 1.21 కోట్ల డస్ట్‌బిన్‌లను పంపిణీ చేసింది. అంతే కాకుండా పొడిచెత్త నుండి హానికర వ్యర్థాలను వేరు చేసేందుకు చర్యలు తీసుకుంది. తిరిగి ఉపయోగించ దగిన వస్తువులను వినియోగం తీసుకుని వచ్చే ప్రక్రియలను చేపట్టింది.జీపీఎస్ ట్రాపింగ్‌తో కూడిన 2,737 గార్బేజ్ ఆటో టిప్పర్లు, 287 ఈ- ఆటోలు,880 ట్రక్కులు టిప్పర్లు, ట్రాక్టర్లు 480 కంపాక్టర్లును వినియోగిస్తున్నారు. చెత్తను తాత్కాలికంగా నిల్వచేసే ప్రాసెసింగ ప్లాంట్లకు చేర్చే ప్రక్రియలో భాగంగా 123 గార్బేజ ట్రాన్‌ఫర్ స్టేషన్లు(జీటీఎస్)ను ఏర్పాటు చేసారు.దీంతో పురపాలక సంఘాల్లో రోజుకు 6,890 టన్నుల ఘనవ్యర్థాలను,86 లక్షల మెట్రిక్ టన్నుల ప్రమాదకర వ్యర్థాలను,150 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలను ప్రాసెసింగ్ చేస్తున్నారు.ఇవ్వన్నింటిని గమనించిన ఎన్జీటీ ఏపీ విధానాలను ప్రశంసించింది.

## ప్రపంచంలో ప్రతి దేశానికి ఉగ్ర ముప్పు - కేంద్ర హోంమంత్రి అమిత్‌షా 5లో



## మర్రి శశిధర్ రెడ్డిపై తెలంగాణ కాంగ్రెస్ వేటు

### ఆరేళ్లు పార్టీనుంచి బహిష్కరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** సీనియర్ కాంగ్రెస్ నేత మర్రి శశిధర్‌రెడ్డిపై పిసిసి క్రమశిక్షణా సంఘం చర్యలు తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరేళ్ల పాటు మర్రి శశిధర్‌రెడ్డిని బహిష్కరించారు. రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి మర్రి శశిధర్‌రెడ్డి కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాను కలవటంతో కాంగ్రెస్ చర్యలు తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుండటంతో కాంగ్రెస్ చర్యలు తీసుకుంది. శుక్రవారంనాడు శశిధర్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిశారు. పార్టీ మార్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని ఆయనతో చెప్పినట్లు తెలిసింది. సహచరులతో చర్చించి మరో వారం రోజుల్లో ఆయన బిజెపిలో చేరనున్నారని సమాచారం. మరోవైపు మర్రి శశిధర్‌రెడ్డి తన ట్విట్టర్ హ్యాండిల్‌లో ఆల్వేస్ కాంగ్రెస్ మ్యాన్ అనే పదాన్ని తొలగించారు. దీంతో మర్రి శశిధర్‌రెడ్డి పార్టీ మారతారన్న ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయింది. రెండు,మూడు రోజుల్లో మర్రి శశిధర్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

20-11Pg2exHNWMJQE:Layout 1 11/20/22 12:48 AM Page 1





శనివారం పల్నాడుజిల్లా వినుకొండలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

# 2024లో వైఎస్సార్సీపీదే అధికారం

## ఓటమి భయంతో మతిభ్రమించి చంద్రబాబు విషప్రచారం

### పరిపాలన వికేంద్రీకరణలో భాగంగానే మూడు రాజధానుల ప్రతిపాదన

### పేదల సొంతింటి కలను నెరవేర్చాం

### మీడియా సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్

**వినుకొండ (పల్నాడుజిల్లా), నవంబరు 19, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేని కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉండే గ్యాస్, పెట్రోల్, డీజిల్ వంటి అంశాలతో 'బాదుడే-బాదుడు,' 'ఇదేమీ కర్మ' వంటి కార్యక్రమాలు చేపడుతూ వైఎస్సార్సీపై తప్పుడు ప్రచారం చేయడం సిగ్గు చేటుగా ఉందని రాష్ట్ర మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం వినుకొండలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి విచ్చేసిన ఆయన స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ 2024లో టిడిపి పరాజయం పొందుతుందన్న భయంతో చంద్రబాబునాయుడు మతిభ్రమించి ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు కర్నూలు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి, ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మేకపోతు గాంభీరం ప్రదర్శిస్తూ రౌడీలకు రౌడీని, గూండాలకు గూండాని అంటూ చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అలాగే టిడ్కో ఇళ్లపై చేస్తున్న తప్పుడు విష ప్రచారాన్ని మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కేవలం రూపాయి రిజిస్ట్రేషన్‌తోనే పేదవాడికి సొంతింటి కలను నెరవేరుస్తున్నారని అన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిన చంద్రబాబు ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా గాలికి వదిలేశారని విమర్శించారు.

మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వం తక్కువ ధరరకే పేదలకు ఇస్తుందన్నారు. కర్నూలు జిల్లాలో టిడ్కో ఇళ్లను పూర్తిగా లబ్ధిదారులకు అందజేసిన ఫోటోలు మీడియాకు చూపించారు. చంద్రబాబు మాదిరిగా తమకు గ్రాఫిక్స్ కట్టడాలు చేతకావన్నారు. మూడు రాజధానులపై ప్రజలు సానుకూలంగా ఉంటే అమరావతి రైతులతో ఉద్యమాలు చేయిం చడం ఏంటనీ ప్రశ్నించారు. బూతుల పార్టీగా మారిన టిడిపి పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా తిరిగి అధికారంలోకి వస్తుందని, 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమే లక్ష్యం

≫ తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమ్యాల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. 40నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్కవేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129 అన్నారు. వాటిలో83 అమలు చేసామన్నారు. మొత్తం 95శాతం వాగ్దానాలు అమలు చేసామన్నారు.మిగిలిన త్వరలో అమలు చేస్తామన్నారు. మద్యనిషేదాన్ని దశల వారి అమలు చేస్తామన్న వాగ్దానానికి అనుగుణంగా అనేక మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

రాష్ట్రంలో మద్యం అమ్మకాలు గణీయంగా తగ్గాయన్నారు.గతంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం అమ్మకాలను ఉదయం మొదలకుని అర్ధరాత్రుళ్ల దాటినా చేసే వారన్నారు. గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్టు దుకాణాలు ఉండేవన్నారు. మనం అధికారంలోకి రాగానే వాటిని పూర్తి నిర్మూలించామన్నారు. ప్రైవేటు రంగంలో లిక్కరు విక్రయాలను నిలిపివేసామన్నారు.మద్యం దుకాణాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తుందన్నారు. గతంలో మాదిరిగా బెల్టు దుకాణాలు లేకుండా చేయగలిగామన్నారు.మద్యం నియంత్రణ కోసం లిక్కరు ధరలు విపరీతంగా పెంచామన్నారు.గతంలో వారానికి అయిదుసార్లు తాగేవాళ్లు ఇప్పుడు రెండు సార్లే తాగుతున్నారన్నారు.రాష్ట్రంలో మద్యం శాతం అమ్మకాలు 24శాతం తగ్గాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల,సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి, పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు. ఇంగ్లీషు ల్యాబులు ఇతర అంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు. కచ్చితంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజాభిప్రాయినికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు.మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు.వారికి పాఠశాలకు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్థితులను "మనబడి, నాడు,నేడు"తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు. 16 వైద్యకళాశాలు, మూడు వైద్యవిశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్య వచ్చి 76ఏళ్ల అయినప్పటికి చదువుకునే అవకాశం లేదన్నారు. విద్యాపరమైన అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నాము, అభివృద్ధి అందరికి అందుబాటులో ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. మేనిఫెస్టోను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు చేసిన కృషి గొప్పదన్నారు. ఇంటింటి సర్వే చేసి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళల భద్రత కోసం దిశచట్టాన్ని తీసుకొచ్చామన్నారు. ప్రతి దిశ పోలీసు స్టేషన్‌పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉద్యోగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్‌ద్వారా ఎక్కడ మహిళలపైదాడులు,ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లును ఏర్పాటు చేసామన్నారు.

# ఎర్రచందనం పట్టివేత

≫ మూడు బృందాలుగా తిరుమలలోని పాపవినాశనం, ఘాట్‌రోడ్లు, మామందూరుమిట్ట ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. తిరుమల నుంచి తిరుపతికి వెళ్లే ఘాట్‌రోడ్డులోని 7వ మైలువద్ద కొంతమంది ఎర్రచందనం దుంగలతో వస్తుండటంతో వారిని వెంబడించి పట్టుకున్నారు. వీరినుంచి 30 ఎర్రచందనం దుంగలు అక్కడికక్కడే స్వాధీనం చేసుకున్నారు. 9మంది నిందితులు స్థానికులేనని వారిలో పెంచలయ్య(49), పరంధామయ్య(45), సందూరి సుబ్రమణ్యం(36), బోయలగడ్డ మునస్వామి(68),మంకు వరదరాజులు(60), నారగంటి మురళి(45), కొండారెడ్డి చెంగల్రాయడు(36),మల్లికార్జున(25),. ఆరుముల్ల శ్రీనివాసులు'24) ఉన్నారు. మొత్తం 1.5టన్నుల బరువుగల 85 ఎర్రచందనం దుంగలు సుమారు 1.20కోట్ల ఊరపాయలు విలువైనవి స్వాధీనం చేసుకున్నారు.




శనివారం వారణాసిలో కాశీ తమిళ సంగమమ్‌ను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# 26న నింగిలోకి

≫ అనే ఉపగ్రహాన్ని కూడా ప్రయోగిస్తున్నారు. ఇంకో ఉపగ్రహం మన యూనివర్శిటీ విద్యార్థులు తయారు చేసిన ఆనంద్ శాటిలైట్. ఈ మూడింటితో పాటు యాస్ట్రోక్యాస్ట్ శ్రేణిలో నాలుగు ఉపగ్రహాలు, థైబోల్ట్ శ్రేణిలో మరో రెండు ఉపగ్రహాలను కూడా పిఎస్ఎల్వి సి-54 ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నట్లు శనివారం ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఇదిలావుంటే ఈ సారి పిఎస్ఎల్వి- సి54 రాకెట్ ప్రయోగానికి షార్‌లోని లాంచ్ వ్యూ గ్యాలరీకి అనుమతి కల్పిస్తున్నారు. వీక్షకుల గ్యాలరీ నుంచి మధ్యాహ్నం పూట రాకెట్ ప్రయోగాన్ని వీక్షించే అవకాశానికి రిజిస్ట్రేషన్లను ఇస్రో ఆహ్వానించింది. ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి ఎల్‌వీజీ.షార్.జీవోవీ.ఇన్ అనే వైబ్‌సెట్‌కు ఔత్సాహికులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇస్రో వర్గాలు వెల్లడించాయి.

# కేరళలో అయ్యప్ప స్వాముల బస్సు ప్రమాదంపై సిఎం జగన్ ఆరా

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యాత్రికులు ప్రయాణిస్తున్న శబరిమల యాత్ర బస్సు కేరళలో ప్రమాదానికి గురైంది.ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరా తీసారు. సీఎంవో అధికారుల నుంచి ఈ ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏలూరు మండలం మాదేపల్లికి చెందిన భక్తులు శబరిమల యాత్ర ముగించుకొని తిరిగి వస్తుండగా కేరళలోని పతనంథిట్ట సమీపంలోని మలుపు వద్ద స్కిడ్ అయి బోల్తా పడిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.84మంది భక్తులు రెండు బస్సుల్లో శబరిమల వెళ్లారని,తిరిగి వస్తున్న సమయంలో ఇవాళ ఉదయం 8గంటలకు ఒక బస్సు ప్రమాదానికి గురైందని చెప్పారు. ప్రమాదానికి గురైన బస్సులో 44 మంది ప్రయాణిస్తున్నారు వారిలో 40మందికరి గాయాలయ్యాయన్నారు. తీవ్రంగా గాయపడిన ఐదుగురికి పథనాంతిట్ట వైద్యశాలలో చికిత్స అందిస్తున్నట్లు సీఎం జగన్ వివరించారు.మిగిలిన యాత్రికులకు వసతి,భోజనం ఏర్పాట్లు చేస్తున్నామని,పతనంథిట్ట అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు సీఎంవో అధికారులు వివరించారు. క్షతగ్రాతులకు వైద్యంతో పాటు సరైన సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## వారం - వర్జ్యం

20-11-2022 ఆదివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం

కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ

ఏకాదశి ఉ.06-58; హస్త రా.10-21

శేష వర్జ్యం ఉ.07-50

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** గృహ రుణాలు తీరుస్తారు. కాలాను గుణంగా చేసే వ్యాపారులకు లాభాలధికం.

**వృషభం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. స్థిరాస్తులు కొనుగోలు.

**మిథునం:** విదేశీ ప్రయాణ యోగం. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** పనులు నిదానంగా సాగుతాయి. సంయమనం కోల్పోకండి.

**సింహం:** వివాదాలు సమసిపోతాయి. సోదరుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** శత్రువులు మిత్రులవుతారు. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. వాహన యోగం.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. చిరు వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**వృశ్చికం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ఊహించని ధన లాభం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. చిరు వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# చెంచు గిరిజనుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి ఆదిమూలపు సురేష్

### నల్లమల అటవీ ప్రాంతం చెంచుగూడెంలో వీల్‌చైర్‌లోనే 'గడప గడపకు మనప్రభుత్వం' నిర్వహణ

**ఒంగోలు, నవంబరు19, ప్రభాతవార్త ప్రతినిధి:** చెంచు గిరిజనుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ద్యేయమని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్పష్టం చేశారు.. ప్రకాశం జిల్లో పెద్దదోర్నాల మండలం చింతల చెంచుగూడెంలో శనివారం రాత్రి జరిగిన గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన వీల్ చైర్‌లోనే కూర్చుని పర్యటించారు.. చెంచు గిరిజనులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు.. మోలికి ఆపరేషన్ చేయించుకున్న మంత్రి వీల్‌చైర్‌లోనే గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు.. చెంచు గిరిజనులకు భూహక్కు కల్పించే విధంగా దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరడెడ్డి ఆర్ఓఎఫ్ఆర్ చట్టాన్ని తీసుకురావటం జరిగిందన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా చెంచు, గిరిజనులను భూయజమానులుగా మార్చిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. చెంచు గిరిజుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయటం జరుగుతోందన్నారు.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెంచుల సంక్షేమం కోసం ఎనలేని కృషిచేస్తున్నారని తెలిపారు. ప్రతి చెంచు గిరిజనుడు ఆర్థికంగా ఎదగాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను పరిశీలించటమే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరినీ సంక్షేమ పథకాలు అందాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు.. చింత పంచాయతీలోని ప్రతి గూడెంలో మౌలిక వసతులు కల్పించటంతోపాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరుగుతోందన్నారు.. చింతలలోని చెంచు గిరిజనులు గృహనిర్మాణానికి లబ్దిదారులు చెల్లించాల్సిన డిపాజిట్ మొత్తాన్ని తాన చెల్లిస్తానని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.. రూ.20 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ, విద్యుత్ సరఫరా, రేషన్‌కార్డుల జారీ వంటివి అందించటానికి కృషిచేస్తున్నామని అన్నారు. ఏవైనా సమస్యలుంటే నిర్ణీత వ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. కార్యక్రమంలో డిఎల్‌డిఒ సాయికుమార్, ఐటిడిఎ అధికారి మురళీధర్, డిఇలు రామకృష్ణ, సుబ్బారెడ్డి, ఎంపిపి పద్మావతి, జడ్పీటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చెంచు గిరిజల విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దోనార్నల ఎస్ఐ శ్రీనివాసరావు బందోబస్తు పర్యవేక్షించారు.

# రేసింగ్ కార్లతో దద్దరిల్లిన హుస్సేన్ సాగర్ తీరం

## పోటీలను ప్రారంభించిన తెలంగాణ మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** నగరంలోని హుస్సేన్ సాగర్ తీరంలో ఇండియన్ రేసింగ్‌లీగ్ ప్రారంభమైంది. స్ట్రీట్ సర్క్యూట్‌పై స్పోర్ట్స్ కార్లు రయ్.... రయ్ మంటూ పరుగులు తీశాయి. రేసింగ్‌కి ముందు ట్రయల్ రన్ నిర్వహించారు. క్వాలిఫెయింగ్ 1,2 తర్వాత రేస్1 స్విచ్‌ను ఐటీ,పరిశ్రమల మంత్రికెటిఆర్ ప్రారంభించారు. 3.10 గంటలనుంచి 3.20 గంటల వరకు క్వాలిఫయింగ్-1 డ్రైవర్ ఏ బృందం,3.30 నుంచి 3.40 నిమిషాల వరకు క్వాలిఫయింగ్-2 బి బృందం రేస్ ప్రారంభించింది. సాయంత్రం 4 గంటలనుంచి 4.45గంటల వరకు మెయిన్ రేస్ జరిగింది. 2023 ఫిబ్రవరి 11న జరగనున్న ఫార్ములా ఈ-కార్ రేస్ ప్రిపరేషన్‌లో భాగంగా శనివారం,ఆదివారం ఇండియన్ రేసింగ్ నిర్వహిస్తున్నారు. శనివారంనాడు పెట్రోల్ కార్లతోనే రేస్ నిర్వహించారు. ఈ రేసింగ్‌లో 12కార్లు, 6బృందాలు, నలుగురు డ్రైవర్లు, మహిళా రేసర్లు పాల్గొన్నారు. 50 శాతం దేశంలోని రేసర్లు, మరో 50శాతం విదేశీరేసర్లు ఇండియన్ రేసింగ్ లీగ్‌లో పాల్గొన్నారు. పెట్రోల్ కార్లు 240కి.మీ. స్పీడ్‌తో వెళ్లాయని, ఎలక్ట్రిక్ కార్లయితే గరిష్ట వేగం 320 కి.మీ. ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

**తరలి వచ్చిన అభిమానులు...**

రేసింగ్‌ను వీక్షించడానికి పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. నిర్వాహకులు కూడా ప్రేక్షకుల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.రూ. 1250 నుంచి రూ.6వేల వరకు టిక్కెట్ల ధరలు ఉన్నాయి. మొత్తం 7500 టిక్కెట్లు అమ్ముడుపోయాయని నిర్వాహకులు తెలిపారు. ఈ రేసింగ్‌లో మొత్తం 18 మూల మలుపులు ఉన్నాయి. ప్రతి మూల మలుపు వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి ప్రమాదం జరిగినా వెంటనే చికిత్స అందించడానికి,ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా అంబులెన్స్‌ను కూడా సిద్ధంగాఉంచారు. హైదరాబాద్, బెంగళూరు, గోవా, చెన్నై,కొచ్చి బృందాలు రేసింగ్‌లో పాల్గొన్నాయి.

**కుంగిన విఐపీ గ్యాలరీ, పక్కనే ఉన్న కెటిఆర్,హిమాన్షు**

ఇండియన్ రేసింగ్ లీగ్‌లో అపశ్రుతి చోటుచేసుకుంది. కార్ రేసింగ్ లీగ్‌ను మంత్రి ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం రేస్‌లను కెటిఆర్,ఆయన కుమారుడు హిమాన్షు తిలకించారు. అయితే ఐమాక్స్ పక్కన ఉన్న వీఐపీ గ్యాలరీ ఉన్నట్లుండి కుంగింది. స్టేజ్ కుంగిన సమయంలో కెటిఆర్, హిమాన్షు అక్కడే ఉన్నారు. ఎవరికీ ఎలాంటి హానీ జరుగకోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.27కోట్లు

మరణాలు-66.25 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 556

మరణాలు - 17

**తెలంగాణలో**

తాజా కేసులు- 14

మృతులు -0

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:19/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 769917
2nd Prize Rs.7000/- 29218
3rd Prize Rs.3500/-
02020 07877 23056 47826 55361
69150 69951 88917 95101 96608
4th Prize Rs.200/-
0141 3662 5327 6014 6311 6390 8205
8789 8981 9511
5th Prize Rs.100/-
1671 1950 1966 2357 3409 4762 5256
6208 8887 9486
6th Prize Rs.50/-
0065 1295 2350 3879 5713 8227 9052
0192 1307 2416 3881 6246 8268 9180
0460 1352 2427 4091 6594 8272 9260
0522 1493 2655 4193 6694 8299 9425
0526 1524 2805 4411 6877 8321 9429
0585 1665 2953 4468 6939 8438 9669
0643 1698 3091 4494 7002 8515 9702
0659 1858 3125 4602 7132 8599 9822
0670 1945 3277 4621 7137 8656 9824
0674 1955 3476 4939 7244 8661 9969
0813 2084 3555 5012 7317 8791
0844 2116 3578 5295 7373 8839
0964 2135 3631 5356 7859 8843
0981 2308 3724 5423 7860 8851
1157 2342 3819 5484 7961 8900

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 938382
2nd Prize Rs.7000/- 17260
3rd Prize Rs.3500/-
00027 11917 16199 24803 26731
32826 57609 75113 93963 97199
4th Prize Rs.200/-
0497 3149 4679 5062 5244 6153 6314
7138 8631 9221
5th Prize Rs.100/-
0336 0961 1432 2864 4359 6724 6922
7953 8651 9449
6th Prize Rs.50/-
0112 1790 4059 6124 7252 8431 9367
0127 1883 4109 6229 7295 8544 9436
0280 1922 4123 6251 7485 8587 9495
0380 2001 4166 6282 7559 8655 9533
0596 2061 4510 6306 7598 8690 9582
0653 2400 4630 6368 7677 8724 9608
0696 2480 4687 6379 7785 8945 9611
0872 2778 4773 6587 7790 8970 9751
1019 2813 4891 6734 7827 9063 9767
1158 2964 5112 6739 8074 9096 9944
1203 3266 5140 6792 8126 9142
1231 3331 5219 7003 8129 9220
1365 3428 5418 7098 8200 9262
1442 3694 5771 7187 8275 9273
1664 3734 5947 7242 8408 9353

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:19/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 538936
2nd Prize Rs.7000/- 51492
3rd Prize Rs.3500/-
05277 44667 45150 52179 57890
59224 69078 71224 77920 98410
4th Prize Rs.200/-
0069 2004 2527 3272 6323 6371 6816
8085 8415 8524
5th Prize Rs.100/-
0040 0370 0943 1072 2108 3507 3627
3730 4315 9819
6th Prize Rs.50/-
0163 1364 2840 4558 6547 7386 9251
0302 1455 2942 4708 6684 7403 9367
0328 1605 3027 4750 6694 7501 9568
0576 1926 3111 4944 6706 7533 9603
0620 2080 3252 4982 6804 7758 9735
0666 2103 3616 5373 6843 7942 9746
0701 2219 3623 5616 6932 8105 9799
0709 2228 3784 5698 6999 8157 9846
0712 2251 3917 5763 7013 8239 9899
0904 2257 3962 5777 7024 8382 9963
0911 2288 3974 5991 7101 8388
0991 2303 4004 5994 7172 8570
1128 2407 4061 6077 7275 9007
1138 2467 4169 6184 7305 9091
1220 2790 4390 6330 7369 9246

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 948334
2nd Prize Rs.7000/- 14970
3rd Prize Rs.3500/-
01740 21400 32599 60332 61160
61214 73028 73697 87662 96007
4th Prize Rs.200/-
0205 0344 0652 1872 2859 4120 5879
8621 9097 9287
5th Prize Rs.100/-
1451 2651 2788 3403 4263 5192 7843
8309 8584 9849
6th Prize Rs.50/-
0121 1638 2987 4598 6875 7621 9139
0176 1686 3368 4629 7000 7756 9152
0322 1705 3430 4854 7013 7905 9312
0381 1913 3551 4876 7080 8017 9386
0565 1951 3576 4971 7114 8197 9558
0589 1975 3807 5060 7132 8264 9572
0745 2205 3920 5386 7157 8407 9650
0810 2465 4243 5400 7202 8623 9906
0996 2471 4267 5512 7208 8653 9913
1015 2569 4374 5618 7251 8824 9977
1136 2689 4384 5817 7437 8885
1221 2737 4401 5996 7461 8906
1236 2777 4520 6082 7543 8995
1566 2868 4540 6293 7558 9050
1589 2935 4558 6578 7586 9073

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:19/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 892142
2nd Prize Rs.7000/- 32643
3rd Prize Rs.3500/-
05257 06144 18018 18374 29711
46746 55575 60677 91590 91739
4th Prize Rs.200/-
1033 2392 2521 4009 5114 5983 6090
6786 7115 9163
5th Prize Rs.100/-
0305 1957 2165 3141 4468 5270 8251
8438 9330 9910
6th Prize Rs.50/-
0020 2053 3057 3939 5604 7810 9306
0309 2102 3060 4069 5786 8058 9318
0403 2152 3132 4164 5875 8187 9449
0718 2322 3195 4189 6149 8207 9550
0736 2370 3224 4336 6190 8359 9690
0770 2513 3409 4464 6201 8414 9722
0946 2532 3522 4751 6566 8465 9745
1134 2655 3548 5096 6772 8543 9828
1138 2702 3549 5164 6853 8575 9838
1360 2744 3617 5166 7137 8730 9944
1427 2757 3660 5209 7239 8972
1760 2772 3705 5287 7256 9130
1854 2820 3719 5440 7332 9224
2012 3013 3774 5481 7365 9228
2041 3014 3931 5578 7532 9304

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 138524
2nd Prize Rs.7000/- 57294
3rd Prize Rs.3500/-
04912 08586 23593 27591 55805
57549 59056 74455 82277 88250
4th Prize Rs.200/-
0752 1537 1774 4662 6080 6686 6918
7259 7672 8248
5th Prize Rs.100/-
1122 1683 1849 2060 2208 2333 3215
3794 5927 8382
6th Prize Rs.50/-
0053 1938 3085 4456 5905 7518 9042
0234 1987 3114 4741 5988 7720 9148
0246 1994 3152 4761 6144 7977 9223
0382 2029 3221 4775 6157 8073 9256
0452 2171 3262 4853 6241 8104 9323
0519 2224 3346 5006 6325 8114 9473
0746 2227 3372 5170 6415 8194 9549
0815 2388 3375 5204 6482 8286 9854
1018 2417 3632 5247 6596 8311 9983
1025 2434 3670 5262 6739 8442 9997
1128 2461 3846 5330 6771 8452
1138 2519 4033 5336 6939 8540
1285 2688 4214 5344 7190 8809
1307 2696 4247 5705 7247 8837
1413 2868 4385 5843 7472 8865

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:19/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 362468
2nd Prize Rs.7000/- 06465
3rd Prize Rs.3500/-
17526 23195 30264 42098 42462
45228 46565 74522 77957 99515
4th Prize Rs.200/-
0007 1715 3222 3234 4140 4475 5604
5705 7836 8957
5th Prize Rs.100/-
0017 0307 4914 5495 6475 7106 7507
8016 8700 9783
6th Prize Rs.50/-
0251 1693 3212 4519 5772 7234 9130
0289 1705 3237 4607 5848 7644 9349
0576 1868 3345 4707 6004 7656 9415
0712 1980 3414 4774 6036 7797 9502
0914 1986 3478 4847 6165 7918 9546
0991 2021 3839 4948 6662 7993 9562
1087 2096 3931 4981 6675 8028 9684
1096 2173 3953 5260 6780 8157 9778
1128 2174 3958 5423 6858 8262 9811
1201 2197 4049 5450 6869 8329 9966
1236 2425 4264 5533 6895 8662
1245 2469 4265 5542 6935 8675
1259 2672 4309 5552 7076 8837
1315 2911 4319 5602 7153 8928
1386 3049 4497 5612 7232 9106

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 523942
2nd Prize Rs.7000/- 54008
3rd Prize Rs.3500/-
00326 11847 28571 29397 41961
81402 81668 85817 90946 96893
4th Prize Rs.200/-
1393 3426 4700 4934 5044 5286 5293
5858 6989 7124
5th Prize Rs.100/-
1348 2307 2451 3821 4279 5056 6011
8514 8539 9061
6th Prize Rs.50/-
0011 1414 2298 3649 4679 6571 8930
0820 1417 2313 3816 4693 6737 9017
0848 1428 2355 3855 4713 6747 9107
0876 1474 2365 3873 4768 6852 9335
0884 1493 2409 3938 5236 6855 9586
0917 1608 2479 3979 5288 6891 9650
0980 1653 2714 4088 5391 6952 9693
0993 1899 2793 4093 5430 7242 9714
0998 1915 2884 4250 5510 7264 9980
1019 1973 2980 4355 5727 7274 9982
1032 2145 3001 4370 5730 7788
1149 2147 3050 4395 5841 7842
1179 2168 3083 4506 5933 8458
1259 2192 3174 4667 6158 8465
1365 2292 3465 4673 6238 8775

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:19/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 146167
2nd Prize Rs.7000/- 36262
3rd Prize Rs.3500/-
15156 30216 31140 31365 49864
58587 69920 87533 91491 92060
4th Prize Rs.200/-
0036 0238 2206 3189 3675 4305 6234
7269 7393 9732
5th Prize Rs.100/-
0279 1048 3114 3361 4635 5686 5707
5739 5763 6097
6th Prize Rs.50/-
0004 1535 2776 5355 6565 7679 8900
0035 1629 2814 5463 6582 7694 8921
0173 1640 3083 5511 6672 7730 8932
0235 1910 3147 5613 6723 7755 8956
0341 1963 3242 5750 6885 7808 9168
0476 1981 3620 5787 6952 7921 9401
0616 1991 3640 5829 7079 7961 9462
0634 2064 3725 6002 7156 8092 9828
0814 2229 3774 6014 7297 8130 9952
0895 2469 4424 6054 7372 8243 9989
0900 2489 4512 6353 7390 8500
0974 2559 4543 6358 7466 8571
1304 2613 4625 6449 7569 8631
1481 2615 4803 6471 7630 8662
1525 2769 5154 6496 7633 8707

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 734910
2nd Prize Rs.7000/- 74244
3rd Prize Rs.3500/-
16532 34357 35967 36216 45838
52684 53441 59759 64571 84089
4th Prize Rs.200/-
0805 1517 2053 3184 5848 7097 7624
7795 8592 9189
5th Prize Rs.100/-
1109 1977 4182 4562 4572 5114 5608
5664 6565 9223
6th Prize Rs.50/-
0084 1208 2592 3818 5812 7076 8943
0137 1313 2934 4129 5856 7148 9059
0141 1339 2959 4132 6092 7258 9086
0159 1491 2967 4152 6102 7395 9143
0188 1554 2971 4596 6195 7484 9232
0334 1563 3102 4640 6247 7500 9732
0395 1966 3233 4870 6457 7610 9901
0457 2019 3431 4902 6499 7711 9905
0717 2131 3457 4954 6503 7817 9981
0728 2143 3470 5050 6505 8070 9984
0952 2188 3477 5147 6673 8306
1037 2239 3520 5287 6690 8472
1051 2319 3542 5388 6759 8585
1175 2327 3651 5540 6776 8753
1177 2434 3772 5697 6917 8805

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:19/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 468710
2nd Prize Rs.7000/- 81750
3rd Prize Rs.3500/-
13749 24415 35147 35956 46326
57146 68253 79226 81310 92529
4th Prize Rs.200/-
0926 1298 1527 2200 3491 4307 5108
6033 8476 9240
5th Prize Rs.100/-
1158 1479 1862 2055 2692 3178 5770
8482 9033 9883
6th Prize Rs.50/-
0030 1712 3461 4562 5886 7060 8902
0239 1720 3476 4596 5981 7076 8917
0754 1851 3479 4935 6071 7231 8989
0847 1914 3533 5136 6156 7288 9025
0877 1927 3544 5358 6204 7525 9171
0948 1992 3608 5443 6318 7630 9481
1108 2054 3624 5550 6347 8038 9565
1122 2120 3630 5592 6386 8189 9616
1209 2232 3753 5609 6404 8286 9647
1311 2314 4194 5674 6479 8308 9867
1374 2397 4263 5699 6560 8369
1511 2577 4345 5744 6701 8521
1529 2614 4480 5769 6792 8573
1660 2711 4487 5772 6818 8627
1692 3368 4499 5881 6980 8837

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 178324
2nd Prize Rs.7000/- 56794
3rd Prize Rs.3500/-
12257 23469 34593 45730 56144
67497 67925 78416 89457 91522
4th Prize Rs.200/-
0823 0868 2856 4601 4787 5204 7301
8508 9285 9496
5th Prize Rs.100/-
0993 1468 1473 2442 2801 3009 5597
6301 6621 8400
6th Prize Rs.50/-
0044 1400 2886 4242 5860 7710 9167
0168 1733 2996 4286 6037 7755 9246
0178 1856 3104 4288 6481 8277 9335
0182 1876 3317 4345 6489 8364 9472
0186 1880 3332 4459 6533 8406 9521
0231 1921 3418 4487 6537 8455 9542
0370 2046 3476 4623 6593 8482 9807
0444 2384 3487 4690 6940 8527 9859
0626 2401 3523 4903 7379 8532 9880
0685 2520 3549 5540 7551 8536 9992
0739 2591 3710 5580 7557 8544
0849 2656 3720 5605 7576 8613
1132 2682 3731 5692 7589 8641
1260 2718 4057 5718 7694 8788
1340 2723 4179 5726 7700 8979

20-11Pg3fVS:Layout 1 11/20/22 12:49 AM Page 1






20-11Pg4 :Layout 1 11/20/22 12:50 AM Page 1



# రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న 'క్యాసినో'

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన క్యాసినో వ్యవహారంలో ఈడీ తాఖీదులు అందుకుని విచారణకు హాజరైన హైదరాబాద్ వ్యాపారి చీకోటీ ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ క్యాసినో వ్యవహారం అనేది తెలుగు రాష్ట్రాల్లో నిషేధించబడినా భారత్‌లోని గోవాతో పాటు అనేక దేశాల్లో ఇది చట్టబద్ధంగా కొనసాగుతున్న జూద క్రీడగా తెలిపారు. క్యాసినోలు నిర్వహించడంవల్ల తాను ఏదో తప్పుచేశానని అనుకోవడం లేదని, ఇదంతా లీగల్‌గానే సాగిందని ఆయన వెల్లడించారు. దీనిపై ఈడీ అధికారులు తనను విచారించిన మాట నిజమేనని, అయితే తనను నమ్ముకుని తనతోపాటు క్యాసినోలకు వచ్చిన వారిపేర్లను తాను ఎక్కడా బయట పెట్టలేదని, ఇది ధర్మం కాదని ఆయన తెలిపారు. తనకు



రాజకీయాలతో సంబంధంలేదని, అన్ని పార్టీల నేతలతో పరిచయాలు వున్నాయని ఆయన చెప్పారు. తాను క్యాసినోలు నిర్వహించి తెలుగు రాష్ట్రాల నుంచి పలువురిని వాటికి తీసుకువెళ్లిన మాట వాస్తవమేనని, ఇందుకు సిగ్గుపడడం లేదని, తనలాంటి చాలామంది వీటిని నిర్వహిస్తున్నారని ఇదంతా అనేకచోట్ల జరిగేదనని ఆయన తెలిపారు. తాను నిర్వహించిన క్యాసినోలకు విఐపిలు, వివిఐపిలు వచ్చింది నిజమేనని, అయితే తాను వారి పేర్లు బయట పెట్టబోనని ఆయన తెలిపారు. కాగా ఇదే అంశంపై మెదక్ డిసిసిబి ఛైర్మన్ దేవేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ క్యాసినోలో ఎలాంటి నేరంలేదని అన్నారు. తాను గోవాలో క్యాసినోలకు వెళ్లినట్లు ఆయన తెలిపారు. అయితే ఇందులో ఏదో జరిగిపోతుందని అనుకోవడం సరైంది కాదని ఆయన తెలిపారు.

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

హైదరాబాద్‌లోని సైదాబాద్‌కు చెందిన చిన్నపాటి రియల్టర్ చీకోటి ప్రవీణ్ విదేశాల్లో నిర్వహించిన క్యాసినోల వ్యవహారం తెలుగురాష్ట్రాల్లో రాజకీయంగా ప్రకంపనలు రేపుతోంది. వాస్తవానికి ప్రవీణ్ విదేశాల్లో సొంతంగా వీటిని నిర్వహించలేదు. అక్కడి బడా క్యాసినోలకు ప్రవీణ్‌తో పాటు అతని అనుచరులు కొందరు ఇక్కడ ఏజెంట్లుగా వున్నారు. వీరంతా కలిసి తెలుగురాష్ట్రాలకు చెందిన రాజకీయ నేతలు, వారి బంధువులను, బడా బాబులను ప్రైవేటు విమానాలు, హెలికాప్టర్లలో నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేషియా సహా ఇంకొన్ని దేశాలలోని క్యాసినోలకు తీసుకువెళ్లడం చాలా కాలంగా జరుగుతోంది. ఇలా వెళ్లినవారు అక్కడ వారం పది రోజుల పాటు జల్సాగా గడిపి తిరిగి రావడం జరుగుతోంది. ఇంతవరకు భాగానేవున్నా ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు అక్రమంగా విదేశాలకు తరలివెళ్లినట్లు ఇదంతా ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్లు, డబ్బుల తరలింపులో హవాలా రాయుళ్ల హస్తంవున్నట్లు కేంద్ర దర్యాప్తుసంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ ఆలస్యంగా తెలుసుకుని విచారణ మొదలు పెట్టింది. నాలుగు నెలల్రకితం జరిగిన మొదటి దఫా విచారణలో మొదట చీకోటి ప్రవీణ్‌తోపాటు అతని అనుచరులు పాల్గొనగా మలిదఫాగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సోదరులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణ, అనంతపురం జిల్లా వైకాపా ఎంఎల్ఎ గురునాథ్ రెడ్డి, టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, ఒకప్పటి హీరోయిన్, ప్రస్తుత నిర్మాత చార్మీ కౌర్‌లను ఈడీ విచారించింది. ఇదే సమయంలో మరికొందరికి ఈడీ తాఖీదులు ఇచ్చినట్లు తెలుస్తోంది. తాఖీదులు అందుకున్న వారు గుంబనంగా వుంటూ విచారణకు హాజరయ్యే వరకు ఎవరికీ చెప్పడం లేదు. దీంతో చీకోటి క్యాసినో వ్యవహారం తాలూకు విచారణ ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. క్యాసినో (మందు, మగువలతో పాటు ఆట పాటలతో పాటు సకల సౌకర్యాలు కలిగిన ఖరీదైన జూద గృహాలు) గురించి అందరికి తెలిసిందే. విదేశాల్లో అనేకచోట్ల ఇవివున్నా మన దేశంలో ఒక్కగోవాలోనే ఇలాంటివి వున్నాయి. పలు రాష్ట్రాల్లో పేకాట క్లబ్బులు వున్నా ఇంతటి వసతులు కలిగిన క్యాసినోలు మాత్రం ఎక్కడాలేవు. అయితే క్యాసినో ప్రియులు ఇప్పటికీ దేశంలో వేలసంఖ్యలో వుండడంతో గోవాలోని క్యాసినోలకు సంవత్సరం పొడవునా ఫుల్‌గిరాకి వుంటుంది. ఇక్కడి క్యాసినోలకు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలతోపాటు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్దసంఖ్యలో జూదగాళ్లు తరచూ వెళుతుంటారు. క్యాసినోల నిర్వాహకులకు ఆయా ప్రాంతాలలో లోకల్ ఏజెంట్లు వుంటారు. ఈక్రమంలో వారికి గోవాలోని క్యాసినో నిర్వాహకులు గిరాకీనిబట్టి కమీషన్లు అందజేస్తుంటారు. ఇలా గోవాలోని



క్యాసినోలకు లోకల్ ఏజెంట్లుగా పనిచేసిన కొందరు ఆ తరువాత శ్రీలంక, థాయ్‌లాండ్, నేపాల్, ఇండోనేషియా సహా ఇంకొన్ని దేశాల్లోవున్న విలాసవంతమైన క్యాసినోలలో వాటాలు పొందే వరకు లేదా వాటికి భారత్‌లో లోకల్ ఏజెంట్లుగా ఎదిగే స్థాయికి ఎదిగారు. ఇదే సమయంలో కొందరు క్యాసినో ఏజెంట్లు పొరుగునే వున్న చిన్నదేశం నేపాల్‌తో పాటు ఆ దేశానికి, సరిహద్దుల్లో భారత భూభాగంలో జన సంచారం తక్కువగా వుండే గ్రామీణప్రాంతాలలో సొంతంగా క్యాసినోలను ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగి దండిగా సంపాదించసాగారు. ఇలా ఈ స్థాయికి ఎదిగిన కొందరిలో హైదరాబాద్‌కు చెందిన సైదాబాద్‌వాసి చీకోటి ప్రవీణ్, బోయిన్‌పల్లి ఆర్య సమాజ్ ప్రాంతానికి చెందిన మాధవరెడ్డితో పాటు ఇంకొందరు కొన్నేళ్లుగా శ్రీలంక, నేపాల్, ఇండోనేషియాలలో క్యాసినోలను నిర్వహించడం, లేదా అక్కడి క్యాసినోల నిర్వాహకులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని తెలుగు రాష్ట్రాలనుంచి జూదగాళ్లను స్పెషల్ ఫ్లైట్‌లు, హెలికాప్టర్‌లలో తరచూ ఆయా ప్రాంతాలకు తరలిస్తూ దండిగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది. కాగా చీకోటి ప్రవీణ్, మాధవరెడ్డిలతోపాటు వారి అనుచరులు కొందరుకొంతకాలంగా క్యాసినో ప్రియులను శ్రీలంకకు తీసుకువెళ్లి అక్కడ వారం రోజుల పాటు క్యాసినోలలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసే వారని ఈడీ గుర్తించింది. ఇందుకోసం ఒక్కోవ్యక్తి దగ్గర మూడు లక్షలరూపాయల నుంచి ఐదు లక్షలరూపాయల వరకువసూలు చేసే వారని ఈడీకి సమాచారం అందింది. శ్రీలంకలో ఏడాది గా ఆర్థిక, రాజకీయసంక్షోభం ఏర్పడడంతో క్యాసినోలఏజెంట్లు తమ మకాంను ఇండోనేషియా, నేపాల్‌కు మార్చారని, ఇదే సమయంలో నేపాల్ పశ్చిమ బెంగాల్‌కు సరిహద్దులోభారత్‌లో గల సిలిగురి, నేపాల్, బిహార్, యుపి సరిహద్దుల్లో గలగ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకంగా ఎవరికి అనుమానం రాకుండా జూద గృహాలను నిర్వహించే వారని ఈడీ తేల్చినట్లు తెలిసింది. ఇందులో ప్రవీణ్, మాధవరెడ్డిలు గత జూన్ నెల పదవ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఇండో నేపాల్ సరిహద్దులో ఓ క్యాసినో ఏర్పాటు చేసి ఇందుకోసం ప్రత్యేకంగా భారీగా ప్రైజ్ మనీని గెలుపొందిన వారికి చెల్లించారని ఈడీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ డబ్బు కోట్లరూపాయలలో వుందని ఈడీ గుర్తించింది. హైదరాబాద్, వైజాగ్‌ల నుంచి ప్రత్యేక విమానంలో మొదట పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురికి అక్కడినుంచి రోడ్డు మార్గం ద్వారా నేపాల్‌లోని క్యాసినోల స్థావరాలకు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారిని తీసుకువెళుతున్నట్లు గుర్తించిన ఈడీ అధికారులుదీనిపై పక్కా సమాచారంతో హైదరాబాద్‌లో ప్రవీణ్, మాధవరెడ్డి, సంపత్ సహా ఏడుగురు వ్యాపారుల ఇళ్లపై గత ఆగస్టునెలలో రెండు దఫాలుగా మొత్తం ఎనిమిది చోట్ల దాడులు చేసి, కీలక పత్రాలను జప్తు చేయడం సంచలనం రేపింది. ఇదే సమయంలో ప్రవీణ్, మాధవ రెడ్డిలతో పాటు మరికొందరిని మూడు రోజుల పాటుగంటల తరబడి ప్రశ్నించి అనేక ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. విచారణ అనంతరం ఈడీ అధికారులు వీరి బ్యాంకు ఖాతాలను పరిశీలించి కోట్లాది రూపాయల లావాదేవీలు జరిగినట్లు గుర్తించారని తెలిసింది. క్యాసినోలకు కావాల్సిన నగదును హైదరాబాద్‌లోనే ఇందులో పాల్గొనే వారినుంచి వసూలుచేసి, దీనికి బదులుడాలర్ల రూపంలో హవాలా రూపంలో క్యాసినో కేంద్రాలకు తరలించినట్లు ఈడీ తేల్చడం మరింత సంచలనం రేపింది. ఇందుకోసం హైదరాబాద్‌లోని బేగంబజార్, జూబ్లీహిల్స్ లో హవాలా ఏజెంట్లు రంగంలోకిదిగి పనులు చక్కపెట్టినట్లు ఈడీతేల్చింది. ఈక్రమంలోనే ఫెమా నిబంధనలు ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన ఈడీ అధికారులు ఆకోణంలో సమాచారం సేకరించి క్యాసినో నిర్వాహకులను విచారించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో క్యాసినోలలో పాల్గొన్న రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, సినీతారల వివరాలను కూడా ఈడీ అధికారులు సేకరించినట్లు సమాచారం. మలి దఫాగా గత బుధవారంనాడు మంత్రి తలసాని సోదారులు మహేష్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్‌లను ఈడీ అధికారులు ఫెమా చట్టం తాలూకు నిబంధనలు, మనీ ల్యాండరింగ్ చట్టంలో భాగంగా విచారించినట్లు తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటితోకలిసి పలువిదేశాలకు క్యాసినోలకు వెళ్లినట్లు ఈడీగుర్తించి దీని ఆధారంగానే వీరిని విచారించిన ట్లుగా తెలిసింది. గతంలో వీరిద్దరు చీకోటి అనుచరులుగా వున్న ట్రావెల్ ఏజెంట్లు విదేశాలకు బుక్ చేసిన ఫ్లైట్ టికెట్లలో కొన్ని మహేష్ యాదవ్, ధర్మేందయాదవ్‌ల పేర్లువున్నట్లు ఈడీగుర్తించినట్లు తెలిసింది. విదేశాల్లో క్యాసినోలకు హాజరైనతీరు, ఈ సందర్భంగా జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి వీరిద్దరిని ఈడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించినట్లు సమాచారం. విదేశాలలో క్యాసినోలలో పాల్గొనేందుకు వెళ్లిన సమయంలో ఇక్కడి నుంచి తీసుకువెళ్లిన నగదు విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించారా? లేదా? అనే అంశంపైనా ఈడీ అధికారులు తలసాని సోదరులను ప్రశ్నించినట్లు సమాచారం. వీరి తరువాత మరుసటి రోజున అనంతపురం జిల్లా వైకాపా ఎంఎల్ఎ గురునాథ్ రెడ్డిని, టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, నిర్మాత చార్మి కౌర్‌లను, శుక్రవారం నాడు టిఆర్ఎస్ ఎంఎల్‌సి రమణలను ఈడీ విచారించింది. ఇందులో రమణ విచారణ సమ యంలో అస్వస్థకు లోనవడంతో ఆసుపత్రికి తరలించారు. ఇదే కేసులో మంత్రి తలసారి పిఎ హరీష్‌తో పాటు మరికొందరికి ఈడీ తాఖీదులు జారీ చేసింది. దీంతో క్యాసినోల వ్యవహారంపై ఈడీ విచారణ ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. ●

# పదవుల పంతం..

పశ్చిమబెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల కేంద్రంపైమరింత పదునైన బాణాలను సంధిస్తున్నారు. ఒకదాని తర్వాత మరొకటి ప్రయోగిస్తూనే ఉన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బద్ధవ్యతిరేక ముఖ్యమంత్రులలో ఆమె మొదటి వారు కావడంతో మిగిలిన వారి కంటెకెస్త ఎక్కువగానే ఆమె విమర్శలు చేస్తూ ఉంటారు. ఎప్పటికైనా ఏవిధంగానైనా తాను కూడా ప్రధాన మంత్రి కావాలన్నది ఆమె రాజకీయ సంకల్పం. అలా ఆమె ఇటీవల కాలుదువ్వుతున్న వాటిలో సిబిఐ, ఇ.డి లు, పార్లమెంటరీ కమిటీలు కనిపిస్తాయి. బెంగాల్ ప్రభుత్వాన్ని శక్తిహీనం చేయడానికి కేంద్రం ఇడి, సిబిఐలను ప్రయోగిస్తున్నదంటూ విరుచుకుపడుతున్న మమత తాజాగా పార్లమెంటరీ కమిటీలపై కూడా తమ యుద్ధాన్ని ప్రకటించారు. వారం రోజుల క్రితం బీర్భూమ్ జిల్లా పార్టీ అధ్యక్షుడు 'కెస్టో'ను పోలీసులు అరెస్టు చేసినప్పటి నుంచి ఆమె రగిలిపోతున్నారు. తమకు సంబంధం లేకపోయినా, వివిధ కేసుల కింద సిబిఐ, ఇడి ఇరికిస్తున్నాయనీ, తృణమూల్ కాంగ్రెస్ నేతలలో అధైర్యాన్ని పెంచడానికే కేంద్రం అటువంటి చర్యలకు పాల్పడుతున్నదనీ ఆమె ఆరోపిస్తున్నారు. వారి బెదరింపులు చూసి మీరు భయపడకండి. మిమ్మల్ని రక్షించుకోవడానికి నా ప్రాణం ఉన్నంత వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను' అంటూ తమ నేతలలో ధైర్యాన్ని కలిగించడానికి ఆమె ప్రయత్నిస్తున్నారు. వారం రోజులుగా ఈ వివాదం రగులుతున్న సమయంలోనే కేంద్రం కొన్ని పార్లమెంటరీ కమిటీల అధ్యక్షుల్ని ప్రకటించడం, వాటిలో ఒక్కటి కూడా టిఎంసికి లభించకపోవడంతో ఆమె ఇప్పుడు మరింతగా కత్తులు నూరుతున్నారు. కేంద్రానికి రెండువారాల గడువు ఇస్తున్నాననీ, ఈలోగా తప్పుదిద్దుకొనకపోతే ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటిస్తామనీ ఆమె హెచ్చరిస్తున్నారు. ఆమె లేవనెత్తిన ఈ కొత్త వివాదాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే టిఎంసి వాదనలో నిజం ఉన్నదనే అనిపిస్తుంది. లోక్‌సభలో ఆధిక్యత కలిగిన జాతీయ స్థాయి ఉన్న ప్రాంతీయ పార్టీలలో తృణమూల్ కాంగ్రెస్ మొదట చెప్పుకోవలసిన పార్టీయే. అందులోసందేహం లేదు. లోక్‌సభలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తర్వాత, అధిక ప్రతిపక్ష ఎంపీలున్న పార్టీగాతృణమూల్ కాంగ్రెస్‌ను చెప్పవచ్చు. ఆ పార్టీకి 36మంది ఎంపీలుండగా, తర్వాత 34 మంది ఎంపీలతో డిఎంకె పార్టీ రెండోస్థానంలో ఉంది. అది కూడా జాతీయస్థాయి కలిగిన ప్రాంతీయపార్టీయే. కానీ ఆపార్టీకి మూడుకమిటీల అధ్యక్షులను ఇచ్చి తమకు ఒక్కటికూడా ఇవ్వకపోవడమేమిటన్నది ఆమెప్రశ్న. కేంద్రానికి అనుకూలంగా ఉన్న ప్రాంతీయ పార్టీలకు పార్లమెంటరీ కమిటీల అధ్యక్ష పదవులు కట్టబెడుతున్నారనీ, కేంద్రాన్ని వ్యతిరేకించే వారికి మొండిచేయి చూపుతున్నారనేది ఆమె ఆరోపణ. గణాంకాలు పరిశీలిస్తే ఆమె ఆరోపణల్లోఅసత్యం లేదనే అనిపిస్తుంది.



మమతాబెనర్జీ

పార్లమెంటరీ కమిటీలను కేంద్రం ఇటీవల పునర్వ్యవస్థీకరించి కొత్తఅధ్యక్షులను నియమించింది. కొన్ని కమిటీలకు పాతవారినే కొనసాగించింది. వివిధ పార్లమెంటరీ కమిటీలకు మొత్తం 56మంది ఛైర్‌పర్సన్‌లను నియమించగా, వాటిలో ఒక్కటి కూడా తృణమూల్ కాంగ్రెస్‌కు లభించకపోవడంతో ఈఅంశం ఇప్పుడు తీవ్రవివాదాస్పదమవుతోంది. కేంద్రానికి అనుకూలంగా ఉండే విపక్షాలకుకూడా అధ్యక్ష పదవులు పంచిపెట్టారనీ, వ్యతిరేకించే వారికి నిబంధనల ప్రకారమైనా ఒక్కటి కూడా ఇవ్వలేదనీ టిఎంసి బాహాటంగానే నిప్పులు చెరుగుతోంది. అలా ఒక్కకమిటీ కూడాదక్కని పార్టీలలో ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్)కూడా ఉంది. ఆ పార్టీకి కూడా లోక్‌సభలో 10మంది ఎంపీలుఉన్నా, ఒక్క ఛైర్మన్ పదవి అయినా లభించకపోవడం గమనించవలసిన అంశం. ఆప్ కూడా కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విషయం తెలిసినదే. గుజరాత్‌కుజరుగనున్న ఎన్నికలలో బిజెపికి గట్టిపోటీఇస్తూ అధికారంలోకి రావడానికి యధాశక్తిప్రయత్నాలు చేస్తోంది. పంజాబ్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడమేగాక, మరో రెండుమూడు రాష్ట్రాలలోనైనా అధికారంలోకి రావాలనీ, అధికారం దక్కకపోతే కనీసం ప్రధాన ప్రతిపక్షంగానైనా ఉండాలనీ ఆప్ గట్టి ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ కేంద్రంలోని బిజెపికి 'కంటిలోని నలుసు'లా మారడంతో ఆ పార్టీకి కూడా ఒక్క ఛైర్మన్ పదవి దక్కలేదని భావిస్తున్నారు. అయితే 21 సీట్లున్న బిజెడి(బిజూజనతాదళ్)కి మాత్రం రెండు ఛైర్మన్‌పదవులు లభించాయి. ఆపార్టీ కేంద్రంతో 'రాజీ' ధోరణిలో సాగడం అందుకు కారణమైతే కావొచ్చు. జాతీయ ప్రతిపక్షమైన కాంగ్రెస్‌కు 5 ఛైర్మన్ పదవులు లభించగా, ఎపిలో అధికారంలో ఉన్న వైఎస్సార్సీకి 2, తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్‌కు ఒకటి లభించాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వారికి ఒక్క ఛైర్మన్ పదవి కూడా ఇవ్వరాదని భావిస్తే టిఆర్ఎస్‌కు కూడా లభించి ఉండకూడదు. ఎందుకంటే టిఎంసి కంటె ఎక్కువగానే టిఆర్ఎస్ కేంద్రాన్ని విమర్శిస్తూంటుంది గనుక. కానీ టిఆర్ఎస్‌కు ఒక్కటైనా ఇచ్చారుగనుక ( పార్టీకి ఉన్నఎంపీలు 16) కేంద్రం విధానం టిఎంసి విమర్శిస్తున్నట్లు అదికాదనే భావించాలి. కానీ తక్కువ ఎంపీలున్నవారికి కమిటీల అధ్యక్ష పదవులు లభించడం, పార్లమెంటులో మూడవ పెద్దపార్టీ అయిన టిఎంసికి ఒక్కటి కూడా లభించకపోవడం వివాదాస్పమవుతున్నది గనుక, అది భారీ తుపానుగా మారకుండా కేంద్రం తగినచర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. ఆ ఛైర్మన్ పదవులు లాంఛనమేగనుక ఇచ్చినంత మాత్రాన కేంద్రానికి వచ్చిన నష్టంగాని, పుచ్చుకొన్నవారికి వచ్చే లాభంగాని ప్రత్యేకంగా ఏమీ ఉండదు. ఆయాశాఖలు సక్రమంగా పనిచేస్తున్నాయా, లేదా అని పరిశీలించడమే ఈ కమిటీల ప్రధాన బాధ్యత. వాటిలోఅన్ని ప్రతిపక్షాలకు చోటు లభిస్తేనే ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహారించినట్లవుతుంది. ఈ మార్పు కనిపిస్తేనే మంచిది. ●

# 'స్పీకర్' రేసులో హాకీమ్‌జెఫ్రీస్!

అమెరికా

**గన్ని మోహన్**

ఉభయసభల్లో స్వల్ప స్థాయి పట్టుసాధించిన అమెరికా రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టేపనిలోపడ్డారు. ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రతినిధులసభకు స్వల్ప మెజార్టీ సాధించిన రిపబ్లికన్లు ఇపుడు స్పీకర్ పదవిపై ఫోకస్ పెంచారు. డెమొక్రాట్ల తరపున గడచిన రెండుదశాబ్దాలుగా స్పీకర్‌గా వ్యవహరించిన నాన్సీ పెలోసీ జనవరి నుంచి తాను ఈ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోవాలనుకుంటున్నట్లు ప్రకటించడంతో ఇపుడు రిపబ్లికన్లు స్పీకర్ పదవిని ఎలాగైనా సాధించే పట్టుదలతో కనిపిస్తున్నారు. అందుకు భిన్నంగా ఇపుడు డెమొక్రాట్లు కూడా తమ వ్యూహచాతుర్యం ప్రదర్శిస్తూ అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన నాయకుడిని రంగంలోనికి దించుతున్నారు. 82ఏళ్ల కాలిఫోర్నియా ప్రతినిధిగా ఎన్నికైన పెలోసీ సభలోనే తన ప్రసంగంలో తన వైఖరిని ప్రకటించారు. ఈమె ప్రసంగిస్తున్న సభకు అనేకమంది రిపబ్లికన్లు హాజరుకాకూడదని నిర్ణయించుకున్నప్పటికీ ఆమెమాత్రం తాను నాయకత్వ బాధ్యతలనుంచి తప్పుకుంటానని, అయితే శాన్‌ఫ్రాన్సిస్కో ప్రతినిధిగా కొనసాగుతానని వెల్లడించారు. చట్టసభకు 35ఏళ్లుగా ఇదేస్థానం నుంచి ఆమెఎన్నికవుతూ వచ్చారు. పెలోసీ తప్పుకుంటానని ప్రకటించడంతో ఇపుడు యుఎస్ కాంగ్రెస్ సభకు భారతీయ సంతతికి చెందినవ్యక్తి రేసులోకి వచ్చారు. డెమొక్రాట్ నేతగానే భారతీయ సంతతికి చెందిన హాకీమ్‌జెఫ్రీస్ స్పీకర్ అవుతారన్న ప్రచారం ఊపందుకుంది. సభ మెజార్టీనేత స్టెనీ హోయర్, సభ మెజార్టీ విప్ జిమ్ క్లైబర్న్ కూడా హాకీమ్‌కు మద్దతిచ్చారు. రిపబ్లికన్ల పట్టు పెరిగిన సభలో వీరుకూడా తమపదవులనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రతినిధులసభ సభ్యుడు రాజాకృష్ణమూర్తి మాట్లాడుతూ హాకీమ్ జెఫ్రీస్ తకు బాగాపరిచయం ఉన్న నాయకుడని, అతనొక సమర్థుడైన భారతీయ సంతతికి చెందిన నాయకునిగా ఎదిగారని వెల్లడించారు. రానున్న సభకు డెమొక్రటిక్ మైనార్టీ నేతగా కొనసాగేందుకు జాఫ్రీపేరు రావడం కూడా సంతోషంగానే ఉందని పేర్కొన్నారు. 52ఏళ్ల హాకీమ్ బ్రూక్లిన్‌ప్రాంతానికి చెందినవారు. న్యూయార్క్, బింగ్‌హాంటన్, జార్జిటౌన్ వర్సిటీ, న్యూయార్క్‌వర్సిటీ లాస్కూలు నుంచి పట్టాలుపొందారు. న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించిన హాకీమ్ కీలక విధానాలపైఎంతో కృషిచేసిన నేతగా పేరుంది. అంతేకాకుండా గిట్టుబాటు ధరల్లో గృహపథకం రూపకల్పనలో కీలకమైన వ్యక్తిగా నిలిచారు. జెఫ్రీస్ స్పీకర్‌పదవికి పోటీలో ఉంటానని ప్రకటించడంతో కాంగ్రెస్ ప్రతినిధులసభకు అమెరికాలో మొట్టమొదటి నల్లజాతీయుడిగా ముద్రపడ్డారు. ట్రంప్‌పై ప్రవేశపెట్టిన పదవీచ్యుతి తీర్మానం ప్రవేశపెట్టడంలో కీలకమైన డెమొక్రాట్‌గా కూడా నిలిచారు. ట్రంప్ తన పదవిని, హోదాను దుర్వినియోగం చేస్తున్నారని, చట్టసభల్లో మనం ఉన్నది దేనికి? ఇటువంటి వాటినుంచి అమెరికా రాజ్యాంగం, దేశాన్ని పరిరక్షించడానికి కాదా? అంటూ ఆయన ఆనాడు ట్రంప్



హాకీమ్‌జెఫ్రీస్


పదవీచ్యుతి తీర్మానంలో కీలకంగా వ్యవహరించారు. గతవారంలోనే తానుసభస్పీకర్ పదవికిపోటీలో ఉన్నానని ప్రకటించడంతో ఇప్పటివరకూ చూస్తే ఎలాంటి పోటీలేని వ్యక్తిగా ఆయన ఒక్కరే కనిపించారు. జెఫ్రీస్ ఉద్యోగవర్గానికి చెందిన సోషల్ వర్కర్ కుమారుడు. బ్రూక్లిన్ నల్లజాతీయుల గుండెల్లో నిలిచి ఉన్న వ్యక్తిగా ముద్రపడ్డారు. ఎవరు ఏంచెప్పినా వినడం, ఏ ఒక్కరి ప్రశ్నకు వెంటనే స్పందించకుండా జాగ్రత్తగా ఓర్పుగా సంయమనంతో వ్యవహరిస్తాడని జెఫ్రీస్‌కు పేరుంది. ప్రతినిధులసభలో డెమొక్రాట్లు తమ నేతను సహజంగానే ఈనెల 30వ తేదీ ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతసభ స్పీకర్‌పెలోసీతోపాటు ఇతర సీనియర్ డెమొక్రాట్లు కూడా సభలో యువతరానికి ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించే లక్ష్యంతోఉన్నారు. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభకు ఇపుడు స్పీకర్ ఎన్నిక అనివార్యం అవుతోంది. ఇపుడు ప్రతినిధుల సభాపక్ష నేతగా ఉన్న స్టెని హోయర్ వయోభారంతో ఉన్నాడు. ఆయనసైతం నాయకత్వ బాధ్యతలు చేపట్టేందుకు విముఖంగా ఉన్నారు. అలాగే సౌత్‌రోలినా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జేమ్స్‌క్లైబర్న్ పేరు కూడా వాడుకలో ఉంది. జోబైడెన్ ప్రాథమిక స్థాయి ఎన్నికల ప్రచారంలోనే క్లైబర్న్ ఎంతోకీలకంగా వ్యవహరించారు. ఇపుడు డెమొక్రాట్ల పక్షనేతగా ఆయనకూడా రేసులో నిలిచేఅవకాశం ఉన్నప్పటికీ హాకీమ్ జెఫ్రీస్‌కు ఎక్కువ మద్దతు లభిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అలాగే అమెరికా ప్రతినిధులసభాపక్ష డెమొక్రట్ నేత విప్ పదవికిసైతం డిమాండ్‌పెరిగింది. మసాచుసెట్స్‌కు చెందిన కేథరిన్ క్లార్క్‌ఈ పదవికి పోటీపడుతున్నాడు. అటు సభాపక్షనేత, ఇటు విప్ పదవులకుసైతం డెమొక్రాట్లపరంగా డిమాండ్ పెరిగింది. విలక్షణరాజకీయవేత్తగా పేరుపడిన నాన్సీపెలోసీ తైవాన్‌పర్యటన సందర్భంగా ఎంతటి వివాదాలు చెలరేగినా మొక్కవోని ధైర్యంతో ఆమె తైవాన్‌లో పర్యటించి వచ్చారు. ఓపక్క చైనా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేసింది. ఒక దశలో అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కూడా హెచ్చరికలుచేసినా నాన్సీపెలోసీ తైవాన్ భూభాగంలో అడుగుపెట్టి చైనీయులకు సైతం వణుకు పుట్టించారు. అలాగే హాంకాంగ్‌ను కూడా పర్యటించిన పెలోసీ ముక్కుసూటి తత్వం, విలక్షణ రాజకీయాలకు పెట్టిందిపేరుగా నిలిచారు. గతనెలలోనే ఆమె భర్తపై ఇంట్లోనే జరిగిన దాడితో ఆమె కొంత కలవరపాటుకు గురవడంతోపాటు వయోభారం మీదపడుతుండటంతో ఆమె క్రియాశీలక రాజకీయాలనుంచి దూరంగా ఉండాలని భావించారు. అందువల్లనే నాయకత్వ భాధ్యతల్లో ఉండబోనని అయితే సభలోప్రతినిధిగా మాత్రం కొనసాగుతానని ఆమెప్రకటించి సంచలనం కలిగించారు. ఇపుడు ఈపదవికి రేసులో హాకీమ్ జెఫ్రీస్‌పేరుఒక్కటే ప్రముఖంగా వినవస్తుండటంతో మరోభారతీయమూలాలున్న నాయకుడు అమెరికా చట్టసభలకు నాయకత్వం వహించనున్నాడని స్పష్టం అవుతోంది. ●

# ఐటిరంగంపై ఆర్థిక మాంద్య ప్రభావం!



రుద్రరాజు

కొవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలు తీవ్ర సంక్షోభానికి గురయ్యాయి. అత్యధికులు ఉపాధిని కోల్పోయారు. ఆకలి మరణాలు సంభవించాయి. చాలా మంది చిన్నారులు అనాథులుగా మారారు. అయితే ఇంతటి క్లిష్ట సమయంలో కూడా ఐటి రంగం మాత్రం ఒక వెలుగు వెలిగింది. ఎన్నో కొత్త నియామకాలు చేపట్టింది. ఉద్యోగులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించింది. ఏఒక్క పని దినం కూడా వృధాకాకుండా కొవిడ్ సమయంలో వర్క్‌ఫ్రమ్ హోమ్ చేపట్టి ఉద్యోగులకు అదనపు సౌకర్యాలు అందిస్తూ ఐటి రంగం అద్భుత ప్రగతిసాధించింది. ఈ సమయంలో నిపుణులైన ఉద్యోగులకు అద్భుత అవకాశాలు లభించాయి. ప్రాంగణ నియామకాలు ఎక్కువగా జరిగాయి. ఇంతటి ప్రగతి సాధించిన ఐటీ రంగం నేడు తీవ్రసంక్షోభంతో అతలాకుతలం అయ్యే పరిస్థితులు పొంచి ఉన్నాయి. ఈసంక్షోభం ఒక్కదేశానికి చెందిన సమస్య కాదు. ప్రపంచవ్యాప్తంగా నేడు ఐటిరంగంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. దీనికిగల కారణాలు పరిశీలిస్తే నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు అధికద్రవ్యోల్బణంతో అతలాకుతలం అవుతున్నాయి. ప్రధానంగా దీనిని అదుపు చేసే ఉద్దేశ్యంతో ద్రవ్య చలామణిని అరికట్టడానికి తొలుత అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచింది. ఇదే బాటలో మిగిలిన దేశాలు కూడా ఇదే మార్గాన్ని అనుసరిస్తున్న సంగతి మనకు విదితమే. మనదేశానికి చెందిన రిజర్వుబ్యాంకు కూడా వడ్డీ రేట్లను పెంచుతూ వచ్చింది. దీనికితోడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆరంభం కావడం వెరసి ఆర్థిక మాంద్యం ముందుకు వస్తుందనే భయాలు మరింత పెరిగాయి. అంతేకాదు ఆ సంకేతాలు రోజురోజుకు ఉధృతమవుతూ వస్తున్నాయి. కొవిడ్ విపత్తులో కూడా చెక్కు చెదరకుండా అభివృద్ధిబాటలో కొనసాగిన ఐటి రంగంపై ఇది పెనుప్రభావం చూపనుంది. ముమ్ముందు ఈరంగంలో 2008నాటి గడ్డు పరిస్థితులు పునరావృతంఅయ్యే అవకాశాలున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వీస్తున్న మాంద్యం గాలులు ఐటి రంగాన్ని నేరుగా తాకాయి. మారుతున్న ఈ పరిస్థితులలో మాంద్యం తీవ్రత రానున్న ఆరు నెలల నుంచి సంవత్సరంలోపు ఐటి రంగానికి ఎక్కువగా ఉంటుందని ప్రపంచ దేశాల సిఇఓలు సైతంహెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికలు దృష్టిలో ఉంచుకుని టెక్ కంపెనీలు ఇప్పటికే దిద్దుబాటు చర్యలు మొదలెట్టాయి. వ్యయ నియంత్రణకై విభిన్న మార్గాలు అమలుపరుస్తూ కంపెనీ ఉనికిని కాపాడుకోవడానికి సతమతం అవుతున్నాయి. దీనిలో భాగంగా చిన్న ఐటికంపెనీలే కాదు బడా కంపెనీలుసైతం ఉద్యోగులను తొలగించడంలో తమ వ్యూహాలను అమలుపరుస్తున్నాయి. కొత్తగా ప్రాంగణ నియామకాలు తగ్గిపోయాయి. క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎన్నో వడపోతల మధ్య ఎంపికచేసిన అభ్యర్థులకు ఆఫర్ లెటర్ వచ్చినప్పటికీ ఉద్యోగం లభిస్తుంది అనే నమ్మకం నేడులేకుండాపోయింది. ఆఫర్ లెటర్ విషయమై అభ్యర్థులు వివరణ కోరుతూఉంటే సమాధానం ఇచ్చేవాళ్లే కరువయ్యారు. కొన్ని కంపెనీలు అయితే ఆఫర్ లెటర్ ఇచ్చినవారికి మీకు వేరొక మంచి అవకాశంవస్తే ఉపయోగించుకోండి అంటూ ఉచితసలహాలు కూడా ఇస్తున్నాయి. మరికొన్ని కంపెనీలు అయితే ఇచ్చిన ఆఫర్ లెటర్లు కూడా వెనక్కి తీసుకుంటున్నాయి. హెచ్చు వేతనాలు తీసుకునే నిపుణుల వేతనాలలో సైతం కోతలు మొదలుపెట్టారు. ఉద్యోగులకు ఇచ్చే వేతనాల పెంపు వాయిదా వేయడం లేదా తక్కువ పెంపుతో సరిపెట్టే చర్యలద్వారా ఖర్చు తగ్గించుకునే ప్రయత్నాలు ఇప్పటికే మొదలయ్యాయి. ప్రమోషన్ల సంగతి సరే సరి. ఉద్యోగుల భారాన్ని తొలగించుకోవడానికి కొన్ని కంపెనీలు అయితే మూన్ లైటింగ్ అనేది ఒక సాకుగా చూపించి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. మరికొన్ని అయితే ఉద్యోగిలో సరైన నైపుణ్య ప్రమాణాలు లేవు అంటూ తీసేస్తున్నాయి. ఐటి బూమ్ ఉన్న సమయంలో ఈ లోపాలు కంపెనీలకు కనిపించలేదు. ఇటువంటి సందర్భంలో నూతన నియామకాలు విషయంపక్కనపెడితే గతంలో ఉన్న ఉద్యోగులకే తమ ఉద్యోగం ఉంటుందో ఊడుతుందో అన్న గ్యారంటీ లేకుండాపోయింది. ఈ సందర్భంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలు మొదలయ్యాయి. మరొకపక్క ఇంజినీరింగ్ పూర్తి చేసుకుని ప్రాంగణ నియామకం కోసం ఎదురు చూస్తున్న



వారికి నిరాశానిస్పృహలు మొదలయ్యాయి. ఇవన్నీచూస్తే ఐటి రంగంలో సంక్షోభం ఆరంభం అయ్యిందనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటికే మాంద్యం ప్రభావం ఐటిపై స్పష్టంగా కనిపిస్తోంది. యాపిల్, గూగుల్, ఫేస్‌బుక్ వంటి దిగ్గజ కంపెనీలు ఖర్చులను తగ్గించుకునేందుకు సిద్ధమయ్యాయి. ఉద్యోగులను క్రమంగా తగ్గించుకోవడం, తొలగించడం, లేఆఫ్స్ ఇవ్వడం, కొత్తగా నియామకాలు ఆపడం వంటివి చేస్తున్నాయి. అమెరికాలో అయితే ఈ ముప్పు పేరిట విభిన్న టెక్ కంపెనీలు ఇప్పటికే దాదాపు 45 వేల మందిని తొలగించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో భారత్ ఐటిరంగానికి రానున్నది గడ్డుకాలమే అని చెప్పవచ్చు. కొత్త ప్రాజెక్టులు వస్తాయి అనే నమ్మకం లేకుండాపోయింది. అయితే భారత దేశం ప్రపంచవ్యాప్తంగా ఎన్నోసంక్షోభాలను చూసింది. చాలా వాటిని ధీటుగాఎదుర్కొంది. అలాగే ప్రస్తుతం అమెరికా, యూరప్ లలో నెలకొన్న తాజా ఆర్థికమాంద్యం మనదేశ ఆర్థిక వ్యవస్థపై మాత్రం ప్రభావం చూపబోదని కొందరు నిపుణులుచెబుతున్నారు. వీరి దీమాకు కారణమేమంటే ప్రపంచ సాఫ్ట్‌వేర్ రంగంలో మన దేశం కీలకపాత్ర వహిస్తూ ఉంది. విదేశీ ఐటి దిగ్గజాలకు దీటుగా సమాధానం చెప్పగల కంపెనీలు ఇప్పుడు మనదేశంలోఉన్నాయి. కేవలం గడచిన 20 ఏళ్లలోనే అమెరికా, యూరప్ దేశాల ఐటి కంపెనీలకు సరితూగే కంపెనీలు ప్రస్తుతం మనదేశంలో కూడా ఉన్నాయి. మరి ఇన్నిసదుపాయాలు ఉన్నప్పుడు మనం భయపడాల్సిన అవసరంలేదు అనేదికొందరి ఆశావాహుల దృక్పథం. అయితే భారతదేశ ఐటిరంగం దేశీయంగా నిర్వహిస్తున్న కార్యకలాపాల కంటే అంతర్జాతీయంగా వివిధ దేశాలకోసం నిర్వహిస్తున్న కార్యకలాపాలే ఎక్కువ. అంటే మనదేశ ఐటి రంగం దాదాపుగా విదేశీ మార్కెట్లపైనే ఆధారపడి ఉందని అర్థం. భారత ఐటిరంగం ఇంత బలంగా తయారయ్యేందుకు ప్రధాన కారణం అమెరికా, ఐరోపా దేశాలే. కారణమేమంటే భారత ఐటిదిగ్గజ కంపెనీలకు పెద్దఎత్తున క్లయింట్స్ ఆర్డర్లు ఈ దేశాలనుంచే వస్తాయి. కనుక అక్కడ ఆర్థిక వ్యవస్థ సరిగా లేకుంటే అది భారత ఐటి కంపెనీలను కకావికలం చేసే అవకాశముంది. అమెరికా, ఐరోపా దేశాలకు ఐటిసేవలు అందిస్తూ విదేశీ వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయాలతోనే మన ఐటి కంపెనీలు నిలదొక్కుకుంటున్నాయి. భారత దిగ్గజ ఐటి కంపెనీల రెవెన్యూల్లో 80 శాతానికిపైగా ఉత్తర అమెరికా, యూరోపియన్ మార్కెట్ల నుంచే వస్తుందంటే పరిస్థితి మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఒక్కసారి ఆ దేశాల్లో ఐటి కంపెనీలు దెబ్బతింటే అది భారత ఐటి కంపెనీలు, ఉద్యోగులపై ఎంతగా ప్రభావితం చేస్తాయో అంచనా వేయడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే దేశీయంగా కూడా కొన్ని కంపెనీలు ఉద్యోగులకు లే ఆఫ్స్ ఇచ్చినట్లు వార్తలొచ్చాయి. గత సంవత్సరం అక్టోబర్‌తో పోలిస్తే ప్రస్తుతం అక్టోబర్ నాటికి 18 శాతం నియామకాలు తగ్గాయని వివిధ నివేదికలు చెబుతున్నాయి. వేతనాల పెంపు విషయంలో కూడా నీలినీడలు కమ్ముకోవడం స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని బట్టి ఇప్పటికే ఐటి రంగంలో సంక్షోభం ఆరంభమైందని తెలుస్తూ ఉంది. సరిగ్గా ఇటువంటి పరిణామాలతోనే 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ వచ్చినప్పుడు వేలాది మంది ఐటిఉద్యోగులు రోడ్డుమీద పడిన సంగతి మనకువిదితమే. ఈసారి కూడా అదే పరిణామలు జరిగే అవకాశాలు ఎక్కువే ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా, యూరప్‌లలో గడిచిన కొన్నిదశాబ్దాల్లో ఎన్నడూ చూడనంత ద్రవ్యోల్బణం ఉండడమే ఇందుకు కారణంగా వారుచెబుతున్నారు. ఈ క్రమంలో ఆటోమేషన్, రోబోటైజేషన్ వైపు ఐటిరంగం మళ్లే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇదే జరిగితే యేటా ఇంజినీరింగ్, డిగ్రీపట్టాలతో నైపుణ్యలేమితో బయటికొచ్చే లక్షల మందికిఐటి కొలువులు సాధించడం కష్టమవుతుంది. ప్రాంగణ నియామకాలు బాగా తగ్గుతాయి. ఎక్కువ జీతం ఉన్నవారిని తొలగించి తక్కువ జీతానికి పనిచేసేవారిచే నియామకాలు జరుపుతాయి. ఐటి ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నైపుణ్యంగల సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది ఉండదని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే నిపుణుల కొరతను పరిశ్రమ ఎదుర్కొంటున్నది. ఈసమయంలో ఉద్యోగం కోల్పోయినవారు లేదా వేతనాలలో కోత ఎదుర్కొన్న ఉద్యోగులకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం తథ్యం. ఎందుకంటే ఐటి ఉద్యోగులు తమకు వచ్చే అత్యధిక వేతనాలను దృష్టిలో ఉంచుకొని వేసుకున్న ప్రణాళికలు బ్యాంకులకు చెల్లించే ఈఎంఐలు విషయంలో ఇబ్బందులు ఎదుర్కోకతప్పదు. ఈతరుణంలో కంపెనీలు శాశ్వత ఉద్యోగుల స్థానంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించడం మొదలు పెడతాయి. ఏదిఏమైనా భారత్‌లో మాత్రం ప్రస్తుతం ఐటి రంగంలో సంక్షోభం అయితే ఉంది కానీ భయానక పరిస్థితులు మాత్రం లేవనే చెప్పొచ్చు. ●

20-11Pg5:Layout 1 11/20/22 12:52 AM Page 1





## అరుణాచల్‌ప్రదేశ్‌లో డోన్యీపోలో విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

**ఇటానగర్, నవంబరు 19:** అరుణాచల్ ప్రదేశ్‌లోని డోన్యీ పోలో విమానాశ్రయాన్ని గిరిజన పురోహితుల మంత్రాలు, పూజల నడుమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం ప్రారంభించారు. ఈ విమానాశ్రయం మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు కావడం విశేషం. ఈ విమానాశ్రయాన్ని రాష్ట్ర రాజధాని ఇటానగర్ నుంచి 15 కి.మీ. దూరంలోని హోలోంగి వద్ద ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతం అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దులోని ఇతర నగరాలతో అనుసంధానించబడింది. ఈ విమానాశ్రయం నుంచి వాణిజ్య విమానాలతోపాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి వచ్చినట్టయింది. కాగా, ఈ విమానాశ్రయానికి 2019లో ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన విషయం విదితమే.

## ర్యాగింగ్ పేరుతో విద్యార్థికి బలవంతంగా ముద్దులు

## ఐదుగురి అరెస్ట్, 12మందికి టిసిలు

**బరహాంపూర్:** ఒడిషాలో ఓ విద్యార్థినిపై సీనియర్లు ర్యాగింగ్ పేరుతో లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి కళాశాల యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టింది. ఈ ఘటనలో పాత్ర ఉన్నట్లు గుర్తించిన 12మంది విద్యార్థుల ను కాలేజీ నుంచి టిసి ఇచ్చి పంపించింది. మరోవైపు ఐదుగురు విద్యార్థుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో ముగ్గురిని కోర్టులో హాజరుపరచగా, మరో ఇద్దరు మైనర్లు కావడంతో జువైనల్ జస్టిస్ బోర్డులో హాజరుపరిచి, బాలల సంరక్షణ కేంద్రానికి పంపించారు. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాం జిల్లాలోని బినాయక ఆచార్య కళాశాలలో ర్యాగింగ్ ఘటన జరిగింది. డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థిని పట్ల ర్యాగింగ్ పేరుతో సీనియర్లు విపరీత చేష్టలకు పాల్పడ్డారు. కాలేజీలో చేరిన ఫ్రెషర్(పురుష) విద్యార్థితో విద్యార్థినికి బలవంతంగా ముద్దులు పెట్టించారు. ఫ్రెషర్ విద్యార్థి అభ్యంతరం చెప్పగా,అతణ్ని సీనియర్లు కొట్టారు. బాధిత విద్యార్థిని అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు యత్నించగా, పక్కనే ఉన్న సీనియర్ ఒకడు చేయి పట్టుకొని ఆపి కర్రతో బెదిరించాడు. ఈ ర్యాగింగ్ ఘటనను అక్కడే నిలబడి ఉన్న కొందరు సీనియర్ అమ్మాయిలు నవ్వుతూ చూస్తుండటం గమనార్హం. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈఘటనలో భాగస్వామ్యమున్న విద్యార్థులపై కళాశాలలోని క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా యాజమాన్యం చర్యలు తీసు కుంది. డిగ్రీ ప్లస్ త్రీచదువుతున్న ముగ్గురు విద్యార్థులు, ప్లస్ టు చదువుతున్న 9మంది విద్యార్థులకు టిసిలు ఇచ్చి పంపించింది. ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుల్లో ఒకడైన సీనియర్ విద్యార్థి అభిషేక్ నాయక్, బిజూ జనతాదళ్ విద్యార్థి విభాగానికి చెందిన వాడని తెలుస్తోంది. గతంలో ఓ లైంగిక వేధింపుల కేసు కూడా అతనిపై నమోదు కాగా, ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నాడు.



## మంచు చరియలు విరిగిపడి ముగ్గురు జవాన్ల మృతి

**శ్రీనగర్:** కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా మచిల్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వద్ద మంచు చరియలు విరిగిపడిన ఘటనలో ముగ్గురు భారత జవాన్లు మృతి చెందారు. 56 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన జవాన్లు శుక్రవారం పాకిస్తాన్, భారత్ మధ్య ఉన్న నియంత్రణ రేఖ వద్ద పెట్రోలింగ్‌కు వెళ్లినపుడు ఈ విషాదం జరిగింది. సైనికులపై మంచు చరియలు విరిగిపడ్డాయి. దాంతో, వారిపై పడిన మంచు ముక్కల్ని తొలగించి మిలిటరీ ఆస్పత్రికి తరలించారు. పెట్రోలింగ్‌లో ఉన్న మరో సైనికుడు హైపోథర్మియా(శరీర ఉష్ణోగ్రత పడిపోవడం)కు గురయ్యారు. ఆయన్ని కూడా ఆస్పత్రికి తరలించారు. అయితే, వీరు ముగ్గురు చనిపోయారని రక్షణశాఖ సంబంధించి శ్రీనగర్‌లో ఉన్న అధికారులు వెల్లడించారు. భారత్, పాక్ సరిహద్దుల్లోని హిమాలయాల ప్రాంతంలో ఇరు దేశాల సైనికులు ఇలాంటి ఘటనల్లో చనిపోవడం అప్పుడప్పుడు జరుగుతున్నాయి. 2017లో జరిగిన ఇలాంటి మూడు ఘటనల్లో 20మంది భారత జవాన్లు చనిపోయారు.

## యుపి జైలులో 140 మందికి హెచ్ఐవి

**లక్నో, నవంబరు 19:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ జైలులో హెచ్ఐవి సోకిన ఖైదీలు 140 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, జైలు లోపలికి వచ్చే ప్రతి ఖైదీకి హెచ్ఐవి, టిబి పరీక్షలు చేయించడం తప్పనిసరి. దీంతో 2016లో జైలుకు వచ్చిన 49 మంది ఖైదీలు హెచ్ఐవి బాధితులని తేలింది. అప్పటి నుంచి ఆ ఖైదీలు జైలులోనే ఉంటున్నారు. ప్రస్తుతం ఈ వైరస్ సోకిన బాధితుల సంఖ్య 140కి చేరిందని అధికారులు తెలిపారు. అందులో 35 మందికి టిబి కూడా సోకిందని వివరించారు. హెచ్ఐవి బాధితులకు దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నట్లు దస్నా జైలు అధికారులు తెలిపారు. దస్నా జైలు ఖైదీలతో కిక్కిరిసి పోయిందని అధికారులు చెప్పారు. జైలులో 1706 ఖైదీలను ఉంచేందుకు మాత్రమే సదుపాయాలు ఉండగా, ప్రస్తుతం 5500 మంది ఖైదీలు ఉన్నారని పేర్కొన్నారు. కాగా రోగనిరోధక శక్తిని నిర్వీర్యంచేసే ఈ వైరస్ సోకినవాళ్లు సరైన చికిత్స తీసుకోకుంటే ప్రాణాంతకంగా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. హెచ్ఐవి ముదిరిఎయిడ్స్‌గా మారుతుందని, దీనికిపూర్తిస్థాయిలో చికిత్సలేదని తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 556, మృతులు 17

## దేశంలో మొత్తం బాధితులు 4,46,68,523

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 556 కేసులు నమోదయ్యాయి. 17 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,68,523కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,31,171 మంది కోలుకోగా 6782 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,570కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,35,010కి చేరగా,79,85,786 మంది వరకు కోలుకున్నారు.1,48,403మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,24,999కి చేరింది.అందులో 67,51,596 మంది కోలుకున్నారు.71,458మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,70,704కి చేరింది. అందులో 40,28,777మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,771కి చేరింది.అందులో 35,55,171 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచంలో ప్రతి దేశానికీ ఉగ్ర ముప్పు

## సమష్టికృషితోనే నిర్మూలన సాధ్యం

### నో మనీఫర్‌టెర్రర్ సదస్సులో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, నవంబరు 19:** ప్రపంచదేశాల్లో పెచ్చుమీరుతున్న ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు ఏ ఒక్కదేశమో కృషిచేయడం కాకుండా సమిష్టికార్యాచరణతో ముందుకువెళ్లాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కోరారు. అంతర్జాతీయ సమాజం ఉగ్రవాదంపై ఉమ్మడిపోరును భుజంభుజం కలిపి కొనసాగించాలని కోరారు. సరిహద్దుల్లేని ఈ ఉగ్రవాద ముప్పును తుదముట్టించాల్సిందేనని ఆయన అన్నారు. మూడవ ఉగ్రవాదానికి సొమ్ములేవ్ అన్న అంశంపై నిర్వహించిన అంతర్ మంత్రిత్వశాఖల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాదులకు నిధులసాయం, ఉగ్ర సంస్థలకు సొమ్ముల పంపిణీ వంటి వాటిని సమూలంగా నిర్మూలించాలన్నారు. కొన్ని దేశాలు వాటి సంస్థలు ఉగ్రవాదాన్ని వాటి ప్రభుత్వ పాలసీగా కొనసాగిస్తున్నాయన్నారు. ఇలాంటి ఉగ్రస్వర్గధామాల్లో వాటి నిరవధిక చర్యలను తుదముట్టించాలని, ఇందుకోసం ముందు ఆర్థిక మూలాలను దెబ్బతీయాలనికోరారు. అన్ని దేశాలు కూడా వారి భౌగోళిక సరిహద్దులను దాటి అంతర్జాతీయంగా పరస్పరం సహకరించుకోవాలన్నారు. కొన్ని దేశాలు కావాలనే ఉగ్రవాదులకు సహకారం అందిస్తున్నాయని అంతేకాకుండా ఉగ్రవస్థావరాలను ఆమోదిస్తున్నాయన్నారు. ఉగ్రవాదానికి ఎలాంటి అంతర్జాతీయ సరిహద్దుల్లేవని, అన్ని దేశాలు కూడా తమ రాజకీయాలను పక్కనపెట్టి పరస్పరం సహకరించుకోవాలని కోరారు. నిఘా సంస్థల సమాచారాన్ని పారదర్శకంగా పరస్పరం పంచుకోవాలని, దీనివల్ల అంతర్జాతీయ సంస్థలకు ఈ ఉగ్రవాదాన్ని మట్టుబెట్టే ఆస్కారం మరింత పెరుగుతుందన్నారు. ఇందుకోసం మొదటగా పారదర్శకతతో కూడిన సహకారం అవసరమన్నారు. అన్నిదేశాలు, అన్ని సంస్థలు ఇందుకోసం ప్రతిజ్ఞ పూనాలని పటిష్టమైన విధానంలో నిఘా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కదేశం కూడా ఉగ్రసంస్థలను ముందే పసిగట్టి అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు యువతలో ఉగ్రభావాలను రెచ్చగొట్టేసంస్థలను ఉపేక్షించకూడదన్నారు. నోమనీఫర్ టెర్రర్‌సంసదేశంతోనే అన్ని దేశాలు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం శాశ్వత సచివాలయం కూడా ఏర్పాటుకావాలని భారత్‌లో ఇలాంటి కార్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. సహకారం, సమన్వయం, సంయుక్త కార్యాచరణ వంటివి ముఖ్యమని ఆయన అన్నారు. పరిశోధనా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, నిఘా ఏజెన్సీలు కీలకంగా పనిచేయాలన్నారు. గుర్తింపు, లక్ష్యం, నిర్మూలన అనే మూడు అంశాలే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అంతేకాకుండా ఇలాంటి సంస్థలపై న్యాయపరమైన చర్యలతోపాటు వాటి ఆస్తులను స్తంభింపచేసి, అవసరమైతే స్వాధీనం చేసుకోవాలని అమిత్‌షా సూచించారు.

## ఆప్ మంత్రికి జైల్లో మసాజ్..




**న్యూఢిల్లీ, నవంబరు 19:** ఆప్ మంత్రి సత్యేందర్ జైన్‌కు సంబంధించి బయటకు వచ్చిన ఓ విడియో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తీహార్ జైలులో ఆయనకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారంటూ తెలిపే జైలు సిసిటివి దృశ్యాలు ప్రస్తుతం చక్కర్లు కొడుతున్నాయి. బిజెపికి చెందిన పలువురు నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకు ధీటుగా ఆమ్ ఆద్మీ పార్టీ బరిలో నిలిచింది. దాంతో ఆ రాష్ట్రంలో ముక్కోణపు పోటీ నెలకొంది. ఈ సమయంలో ఆప్ పార్టీని ఇరకాటంలోకి నెట్టే అస్త్ర బిజెపికి లభించింది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ మంత్రి సత్యేంద్ర జైన్ వ్యవహారమే ఇందుకు కారణం. హవాలా రాకెట్, మనీ లాండరింగ్‌కు సంబంధించిన ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను మే 30వ తేదీన అరెస్టు చేసింది. అయితే తీహార్ జైలులో ఆయనకు కొందరు సిబ్బంది మసాజ్ చేస్తున్న ఓ విడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి ఆయన కాళ్లకు నూనె రాసి మసాజ్ చేశాడు. తర్వాత నలుగురైదుగురుజైలు గదిలోకి వచ్చి, జైన్‌తో మాట్లాడిన దృశ్యాలు కూడా బహిర్గతమయ్యాయి. జైల్లో జైన్‌కు విఐపి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఇటీవల ఆరోపణలు వచ్చిన క్రమంలోనే ఇవి బయటకు వచ్చాయి. అయితే ఈ విడియో ఇప్పుడు బిజెపికి అస్త్రంగా మారింది. ఆప్‌పై ఆ పార్టీ విరుచుకుపడింది. జైలులో వివిఐపి సదుపాయాలు అందుతున్నాయి. అలాంటి మంత్రికి కేజ్రీవాల్ మద్దతు పలుకుతారా? ఆయను తొలగించకూడదా? ఇది ఆప్ నిజస్వరూపాన్ని తెలియచేస్తోంది. నిబంధలన్నింటినీ చెత్తబుట్టలో పడేశారు అని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీరు అవినీతి, వివిఐపి సంస్కృతిని రూపుమాపడానికి పార్టీని ఏర్పాటు చేశారు. కానీ జైలులో ఒక అవినీతి నేతకు అన్ని సదుపాయాలు అందుతున్నాయి అని బిజెపి అధికార ప్రతినిధి గౌరవ భాటియా మండిపడ్డారు. అయితే దీనిపై బిజెపి ఆరోపణలను ఆప్ ఖండించింది. జైన్ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. ఆయనకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఆయన వేసుకునే మందులతోపాటు ఆక్యుప్రెజర్ కూడా చికిత్సలో భాగం అని వెల్లడించింది. గాయపడిన వ్యక్తి చికిత్సకు సంబంధించిన సిసిటివి దృశ్యాలను లీక్ చేసి, ఇలాంటి దారుణ వ్యాఖ్యలకు పాల్పడడం బిజెపికి మాత్రం సాధ్యమని వెల్లడించింది.

## క్షిపణి ప్రయోగ కేంద్రంలో కూతురితో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్

### మొదటిసారి కూతురిని ప్రపంచానికి చూపిన నియంత

**ప్యాంగ్యాంగ్:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్..తన కుటుంబ విషయాల్ని రహస్యంగా ఉంచుతారన్నది ఆయణ్ని నిశితంగా పరిశీలించే వారికి తెలిసిందే. అలాంటి నియంత లక్షణాలున్న కిమ్..ఇప్పుడు తన కూతురిని ప్రపంచానికి చూపించారు. శుక్రవారం ఖండాంతర క్షిపణి పరీక్షకు ముందు..ప్రయోగ కేంద్రాన్ని పరిశీలించేందుకు కిమ్ తన కూతురిని వెంట తీసుకొచ్చారు. ఇప్పటి వరకూ కిమ్‌కు ఎంతమంది పిల్లలు ఉన్నారన్నది తెలియదు. కిమ్‌కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడని గతంలో ఓ కథనం వెల్లడైంది. అయితే, వారెవరినీ ఇప్పటివరకు ప్రపంచంలో ఎవరికంటా కనపడకుండా ఉంచారు. దాంతో, ఒక బహిరంగ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకురావడం ఇదే మొదటిసారని పరిశీలకులు చెబుతున్నారు. 2013లో అమెరికన్ బాస్కెట్‌బాల్ స్టార్ డెన్నిస్ రోడ్‌మ్యాన్ ఉత్తరకొరియాలో తన పర్యటన గురించి వెల్లడించారు. తాను ఆ సందర్భంగా కిమ్ కుటుంబంతో గడిపానని తెలిపారు. కిమ్ కుమార్తె పేరు జుయె అని కూడా వెల్లడించారు. ఆ బాలికనే కిమ్ ఇప్పుడు తన వెంట తీసుకొచ్చినట్లుగా భావిస్తున్నారు. ఆ బాలికకు 12..13 ఏళ్లు ఉండొచ్చని అంచనా. అంటే మరో నాలుగైదేళ్లలో ఆ బాలికకు సైనిక బాధ్యతలు అప్పగించే అవకాశమున్నదంటున్నారు. అందుకే ఆమెకు దేశ రక్షణకు సంబంధించిన విషయాలను ప్రత్యక్షంగా అర్థమయ్యేలా చూపేందుకు తీసుకొచ్చినట్లుగా అంచనా వేస్తున్నారు. కిమ్ సతీమణి కూడా అరుదుగానే బయట కనిపిస్తారు. తన తర్వాత దేశాన్ని పాలించేందుకు వారసులను సిద్ధం చేసే ప్రణాళికతో కిమ్ ఉన్నట్లు భావిస్తున్నారు. తాను బాధ్యతలు నిర్వహించలేని స్థితికి చేరితే..అప్పటికింకా వారసులెవరూ



సిద్ధంకాని పక్షంలో తన సోదరికి తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించే యోచన కూడా ఉన్నట్లు అంచనా. శుక్రవారం ఉత్తర కొరియా పరీక్షించిన ఖండాం తర క్షిపణి జపాన్ ప్రాదేశిక జలాలకు సమీపంలో పడింది. అణ్వస్త్రాన్ని మోసుకు వెళ్లగల ఆ క్షిపణి అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో కిమ్ తన భవిష్యత్ ప్రణాళికలను ప్రపంచానికి పరోక్షంగా వెల్లడిస్తున్నట్లుగా భావిస్తున్నారు.

# ఇండోర్‌కువస్తే బాంబులతో చంపేస్తాం



## జోడోయాత్ర రాహుల్‌కు బెదిరింపులేఖలు

**ఇండోర్, నవంబరు 19:** భారత్‌జోడో యాత్రను నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీ యాత్ర ఆదివారం నుంచి మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశించనున్నది. ఈనేపథ్యంలో ఇండోర్‌లో అడుగుపెడితే రాహుల్ గాంధీని బాంబులతో చంపేస్తాం అంటూ రాసిన ఒక లేఖ బైటికి వచ్చింది. దీనితో భద్రతా అధికారులు మరింతగా దర్యాప్తును చేస్తున్నారు. ఇండోర్‌లో అడుగుపెడితే చంపేస్తామంటూ రాసినలేఖ జుని పోలీస్‌స్టేషన్‌పరిధిలోని ఒక స్వీట్ షాప్‌నుంచి లభించింది. దీనితో అక్కడ ఆ లేఖ ఎవరుపెట్టారో తెలుసుకునేందుకు స్థానికంగా ఉన్న సిసిసిపుటేజిలను పరిశీలిస్తున్నారు. ఇండోర్‌లో బాంబులుపెట్టి మాజీ సిఎం కమల్‌నాథ్‌ను చంపుతాం. అలాగే నిన్ను మీ తండ్రి రాజీవ్‌గాంధీ దగ్గరకు పంపిస్తామని లేఖలో రాసి ఉంది. ఈలేఖను స్వాధీనంచేసుకున్న పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తుచేస్తున్నారు. అయితే ఇది ఆకతా యిలపనా లేక మరెవరైనా నిజంగానే రాహుల్‌గాంధీని చంపేందుకు స్కెచ వేసారా అన్న కోణంలో దర్యాప్తుసాగుతోంది. రాహుల్‌చేపట్టిన జోడోయాత్ర ప్రస్తుతం మహారాష్ట్రలో కొనసాగుతోంది. ఆదివారంతో మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈనెల 20న మధ్యప్రదేశ్‌కు వస్తుంది. ఏడోతేదీ తెలంగాణనుంచి మహారాష్ట్రకు వెళ్లిన యాత్ర నాందేడ్, హింగోలి, వాషిమ్ జిల్లాలు కవర్‌చేసింది. అకోలా, బుల్దానా జిల్లాలమీదుగా యాత్ర కొనసాగి మధ్యప్రదేశ్‌లోకివెళుతుంది. ఇందులోభాగంగా నవంబరు 24న రాహుల్‌గాంధీ ఇండోర్‌లోని ఖల్సా స్టేడియంలో బసచేస్తారు. ఈక్రమంలోనే ఆయన్ను చంపేస్తామని లేఖరావడం తీవ్రదుమారంరేపింది. ఈఘటనను పోలీసులు లైట్‌గా తీసుకోలేదు. భద్రతా సిబ్బందిని అప్రమత్తంచేసి భద్రతను మరింతపెంచే ఆలోచనలో ఉన్నారు. వీడీ సావర్కర్‌పై రాహుల్‌చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యం లోనే ఈ బెదరింపులేఖ రావడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

# చొరబాటుకు యత్నించిన పాకిస్థానీ హాతం


**శ్రీనగర్, నవంబరు 19:** జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లోనినౌషెరా సమీపంలో ఒక చొరబాటుదారుడిని గుర్తించిన సరిహద్దుభద్రతా దళం సిబ్బంది పట్టుకునేందుకు ప్రయత్నించారు. తప్పించుకునేందుకు కాల్పులు జరపడంతో చొరబాటుదారుడు కాల్పుల్లో హతమైనట్లు పోలీసులు తెలిపారు. గతరాత్రి 11 గంటలప్రాంతంలో నౌషెరా సెక్టార్‌లోనే సరిహద్దుల నుంచి తప్పించుకుని భారత్‌లోకి చొరబడేందుకు మిలిటెంట్ ఒకడు ప్రయత్నించాడని అయితే లొంగిపోవాలని పదేపదే హెచ్చరించినా కాల్పులు జరపడంతో ఎదురుకాల్పుల్లో చనిపోయినట్లు వెల్లడించారు. నౌషెరాలోని కలాల్‌ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ఇటీవలికాలంలో సరిహద్దుల్లో పటిష్టమైన భద్రతా వ్యవస్థపనిచేస్తుండటంతో చొరబాట్లు తగ్గాయి. కానీ శీతాకాలం కావడంతో సిబ్బందిని ఏమార్చి చొరబాట్లకు ప్రయత్నించే కుట్రలకు మిలిటెంట్లు పాల్పడుతుండటంతో భద్రతా సిబ్బంది మరింత అప్రమత్తం అయ్యారు. ఇందులోభాగంగానే నౌషెరా సెక్టార్‌లో చొరబాటుకు యత్నించిన మిలిటెంట్‌ను మట్టుబెట్టినట్లు సైన్యం వెల్లడించింది.

# 64.27 కోట్లకుపెరిగిన కరోనా కేసులు

# 66.25 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 19:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కొన్నిదేశాల్లో తగ్గుతుంటే మరికొన్ని దేశాల్లో పెరుగుదలనమోదవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.25 లక్షలమంది చనిపోయారు. మరో 36.122 మందిపరిస్థితి విషమించింది రికవరీలు 62.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 23.67 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.55 లక్షలమంది చనిపోయారు. మరో 7469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.11 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 37.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.896 కోట్లమందికికరోనా సోకి వారిలో 15.60 లక్షలమందిచనిపోయారు. మరో 7986 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.41కోట్లకుపైగా నమోదుకాగా మరో29.47లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.70కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.94 లక్షలమందిచనిపోయారు. మరో 9415మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.91 కోట్లకుపైగ నమోదుకాగా మరో 63.95 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.47 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే మరో 13.34 లక్షలమంది చనిపోయారు.రికవరీలు 6.30కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,85లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లోకూడా కరోనా కేసులుపెరుగుతున్నాయి. ఇప్పటివరకూ 1.27కోట్లమందికి కరోనా సోకి వారిలో 2,57,992మందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.26లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.28కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో ఇప్పటివరకూ 21,997 మందిచని పోయారు. రికవరీలు 1.25 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది.మరో 2,85,860 మంది ఇప్పటికీ వైరస్‌తో చికిత్సకోసం ఆసుపత్రుల్లోచేరి సతమతం అవుతున్నారు.

## అత్యంత పురాతన గెలాక్సీని గుర్తించిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్



**కేప్ కెనావెరాల్:** ఇప్పటివరకూ ఖగోళ శాస్త్రవేత్తల కంటపడని తొలినాటి గెలాక్సీ లను(పాలపుంతలను) అమెరికాకు చెందిన నాసా ఏర్పాటు చేసిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్ గుర్తించింది. తాజాగా ఈ టెలిస్కోప్ రెండు గెలాక్సీలను గుర్తించింది. అందులో ఒకటి బిగ్‌బ్యాంగ్ (మహా విస్ఫోటనం) తర్వాత 35 కోట్ల సంవత్సరాలకు ఏర్పడింది కాగా, రెండోది 45 కోట్ల సంవత్సరాల తర్వాత ఏర్పడింది. ఇప్పటివరకూ ఉన్నరికార్డుల ప్రకారం హబుల్ టెలిస్కోప్ గుర్తిం చింది 40 కోట్ల సంవత్సరాల క్రితంది. అదే అత్యంత పురాతనమైందిగా భావిం చారు. తాజాగా ఆవిష్కరించిన గెలాక్సీ, బిగ్‌బ్యాంగ్ అనంతరం 35 కోట్ల తర్వా తదని రుజువైతే ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించినవాటిలో ఇదే పురాతనమైనదిగా రికార్డులకెక్కనున్నది. ఖగోళ శాస్త్రవేత్తల ప్రకారం విశ్వంలోని సమస్తం మహా విస్ఫోటనం అనంతరం ఏర్పడినవే. గెలాక్సీలు, గెలాక్సీ కేంద్రకాల చుట్టూ తిరిగే నక్షత్రాలు, నక్షత్రాల చుట్టూ తిరిగే గ్రహాలుసహా విశ్వంలోని సమస్తం బిగ్‌బ్యాంగ్ అనంతరం కాలక్రమేణా ఏర్పడినవే. బిగ్‌బ్యాంగ్‌కు ముందు విశ్వంలోని సమస్తం ఒకే ఒక ముద్దగా(సింగ్యులారిటీ స్థితిలో) ఉండేవి. బిగ్‌బ్యాంగ్ జరిగి దాదాపు 1380 కోట్లు గడిచిందని లెక్కలు వేశారు. అయితే, మొదటి గెలాక్సీలు ఎప్పుడు ఏర్పడ్డాయన్నదానిపై ఇంకా ఏకాభిప్రాయంగానీ, స్పష్టతగానీ ఖగోళశాస్త్రవేత్తల్లో లేదు. సైన్స్ విషయాలు ఏవైనాఆధారాలతో చూపించాల్సిందే. తాజా ఆవిష్కరణతో గెలాక్సీల ఏర్పాటు గతంలో అనుకున్నదానికంటే ముందుగానే జరిగి ఉంటుందనే అంచనాకు వచ్చేందుకు వీలు కల్పిస్తుంది.

## ఎయిర్‌పోర్టులో ఫైర్ ట్రక్కును ఢీకొట్టిన విమానం, ఇద్దరు మృతి


**లీమా, నవంబరు 19:** పెరూ విమానాశ్రయంలో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. రన్ వేపై నుంచి టేకాఫ్ అవుతున్న లాటమ్ ఎయిర్‌లైన్స్ విమానం ఓ ఫైర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా రన్‌వేను రాసుకుంటూ వెళ్లడంతో మంటలు చెలరేగాయి. విమానానికి ప్రమాదం సంభవించడంతో అందులోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. అయితే ఈ ప్రమాదంలో విమానంలోని ప్రయాణికులు గాయాలతో బయటపడ్డారు. కానీ విమానం ఢీకొట్టడంతో అగ్నిమాపక వాహనంలోని ఇద్దరు ఫైర్ ఫైటర్స్ ప్రాణాలు కోల్పోయారు. లాటామ్ పెరూ తెలిపిన వివరాల ప్రకారం, ఎల్‌ఎ 2213 విమానం లీఆ-జులియకా రూట్ కవర్ చేస్తోంది. టేకాఫ్ అవుతున్న సమయంలో రన్ వేపై ఉన్న ఓ ఫైర్ ట్రక్కును ఢీకొట్టింది. దీంతో విమానం ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి. రన్ వును రాసుకుంటూ వెళ్లడం నిప్పులు కురిశాయి. వెంటనే అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని బయటకు తీసుకొచ్చారు. అయితే చాలా మంది ప్రయాణికులకు ఈ ప్రమాదంలో గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రు లకు తరలించి చికిత్స అందించారు. పెరూ ఆరోగ్యమంత్రి మాట్లాడుతూ, గాయపడిన 20మంది ప్రయాణికులకు ఆసుపత్రిలో చికిత్స అందించామని చెప్పారు. స్వల్పంగా గాయపడిన 61 మంది ప్రయాణికులకు సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స అందించినట్లు మంత్రి తెలిపారు. కాగా ఈ విమాన ప్రమాదంపై పెరూ అధ్యక్షుడు పెడ్రో క్యాస్టిలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన ఫైర్ ఫైటర్స్ కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సమితిలో మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాకిస్థాన్

**న్యూయార్క్, నవంబరు 19:** ఐక్యరాజ్యసమితిభద్రతా మండలి సంస్కరణల అంశంపై సర్వప్రతినిధులసభలో మళ్లీ పాకిస్థాన్ భారత్‌పై నోరుపారేసుకుంది. మరోసారి జమ్ముకాశ్మీర్‌సమస్యను లేవనెత్తింది. దీనితోపాకిస్థాన్‌తీరును భారత్ మరోసారి సమితిలోనే ఎండగట్టింది. పాకిస్తాన్ అసత్యాలప్రచారంకోసం అంతర్జాతీయ సంస్థలను వేదికచేసుకుంటున్నదని, ఈ తీరును అంతర్జాతీయ సమాజం వ్యతిరేకించాలనిసూచించింది. పాకిస్థాన్ అసత్యాలనుప్రచారంచేసేందుకు ఇప్పటికీ కృషిచేస్తోందని మండిపడింది. సభలో సమితి భారత శాశ్వత మిషన్ కౌన్సెలర్ ప్రతీక్ మాథుర్ మాట్లాడుతూ అత్యున్నత సభను పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తోందన్నారు. కట్టడిచేసేందుక భారత్ రైట్ ఆఫ్ రిప్లై హక్కు వినియోగించుకుంటుందన్నారు. సమితి భద్రతా మండలి సంస్కరణలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంపై చర్చించేందుకు యుఎన్‌జిఎ సమావేశం అయితే పాక్‌ప్రతినిది సంబంధం లేకుండాజమ్ముకాశ్మీర్‌పై అనవసర వ్యాఖ్యలుచేసారన్నారు. ఎప్పటికీ జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పాకిస్తాన్ ఎప్పటికీ అదేగుర్తుంచుకోవాలన్నారు. యుద్ధంలో అతలాకుతలమైన ఆఫ్ఘన్‌ప్రజలకు సాయంచేయడంలో తన నిబద్ధతను భారత్‌స్పష్టంచేసింది. ఆఫ్ఘన్ పరిస్థితులపై భారత్ తీవ్రఆందోళన వ్యక్తంచేసింది. భద్రతా మండలి అరియా ఫార్ములా సమావేశం ఉద్దేశించి సమితిలో భారత శాశ్వతమిషన్‌ప్రతినిది ఆర్‌మధుసూధన్ మాట్లాడుతూ భారత్‌కు పొరుగుదేశంగా ఉన్న ఆఫ్ఘనిస్థాన్ దీర్ఘకాలభాగస్వామి అని చెప్పారు. తాలిబన్ స్వాధీనానికి ముందు భారత్ ఆఫ్ఘనిస్తాన్‌లో అభివృద్ధి, పునర్నిరామణం, సామర్థ్యం పెంపుదల లక్ష్యంగా 300 కోట్ల డాలర్లను వెచ్చించి ప్రాజెక్టులు అమలుచేసిందని మధుసూధన్ గుర్తు చేసారు.

## శ్రద్ధావాకర్ శరీరభాగాల కోసం నిందితుడిని పలుచోట్ల తిప్పిన పోలీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 19:** అఫ్తాబ్ అమీన్ చేతిలో హత్యకు గురైన శ్రద్ధావాకర్‌కు చెందిన మరిన్ని శరీర భాగాలను కనుగొనేందుకు ఢిల్లీ పోలీసులు ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు. అందులో భాగంగా నిందితుడు అఫ్తాబ్ అమీన్‌ను పూనావాలను శనివారం పోలీసులు దక్షిణ ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాలకు తీసుకెళ్లారు. పోలీసులు కథనం ప్రకారం అఫ్తాబ్ తన ప్రియురాలు శ్రద్ధా



వాకర్ (27)ను గత మే నెల 18న గొంతుకోసి చంపాడని, ఆ తర్వాత ఆమె శరీరాన్ని 35 భాగాలు కోసి ఫ్రిడ్జ్‌లో పెట్టాడు. దక్షిణ ఢిల్లీలోని మెహరౌలీలోని తన నివాసంలోని ఫ్రిడ్జ్‌లో ఆ 35 భాగాలను దాదాపు మూడు వారాలపాటు దాచి ఉంచి వాటిని నగరమంతటా చాలా రోజులపాటు కేవలం అర్థరాత్రి వేళల్లో మాత్రమో పారవేశాడని అధికారులు అన్నారు. మృతదేహాన్ని కోసేందుకు ఉపయోగించిన రంపాన్ని నిందితుడు మెహరౌలీ-గురుగావ్ రోడ్డులోని ఓ షాపు నుంచి కొనుక్కొచ్చాడని పోలీసు వర్గాలు తెలిపాయి. అయితే ఈ కేసులో నిందితుడు అఫ్తాబ్ నుంచి సేకరించిన వివరాల మేరకు పోలీసులు ఇంతవరకు మృతురాలు శ్రద్ధవాకర్ చెందిన 13 శరీరభాగాలను స్వాధీనం చేసుకు న్నారని, అయితే అవన్నీ ఎముకలు లేనివేనని అన్నారు. కాగా, మృతురాలి తల భాగం జాడ మాత్రం ఇంతవరకు తెలియలేదన్నారు. ఇదిలా ఉండగా గురుగావ్ ప్రాంతంలో శుక్రవారం కనుగొన్న మృతురాలి మరికొన్ని శరీరభాగాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అలాగే అఫ్తాబ్ నివాసం నుంచి పదునైన కత్తి వంటి దానిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, బహుశా దానితోనే శ్రద్ధావాకర్ మృతదేహాన్ని ముక్కలుగా కోసి ఉండవచ్చనే అనుమానంతో ఆ పదునైన కత్తి వంటి దానిని కూడా ఫోరెన్సిక్ పరీక్షకు పంపనున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు పోలీసులు స్వాధీనం చేసుకున్న మృతురాలి అస్థిపంజర అవశేషా ల డిఎన్ఎతో పోల్చి చూసేందుకుగాను మృతురాలి తండ్రి, సోదరుడి రక్త నమూనాలను సేకరించారని పోలీసులు శుక్రవారం తెలిపారు. నిందితుడి మోసపూరిత వ్యవహార శైలి దృష్టి కోణంలో పోలీసులు అఫ్తాబ్‌కు నార్కో-అనాలసిస్ పరీక్ష నిర్వహించారని దాన్ని కోర్టు ఆమోదించాల్సి ఉందని వారు అన్నారు. ఐదు రోజుల వ్యవధిలో నిందితుడు అఫ్తాబ్ సంబంధించిన నార్కో అనాలిసిస్ పరీక్ష పూర్తి చేయాలని ఢిల్లీ కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసిందని పోలీసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

20-11Pg6exHMNWJQE:Layout 1 11/20/22 12:50 AM Page 1



# పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించండి

## - మీగడ వెంకటేశ్వరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పట్టభద్రుల పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి వెంకటేశ్వరరెడ్డి

**శ్రీకాళహస్తి, నవంబర్ 19 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చినెలలో జరిగనున్న శాసనమండలి ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్(పిడిఎఫ్) అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. శనివారం శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నియోజకవర్గం నుంచి పట్టభద్రుల అభ్యర్థిగా తాను, ఉపాధ్యాయ శాసనమండలి అధ్యర్థిగా పొక్కిరెడ్డిబాబురెడ్డి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేసి తమను గెలిపించాలని కోరారు. తాము ఏరాజకీయ పార్టీకి వ్యతిరేఖం కాదని, అలాగని అనుకూలం కాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, పట్టభద్రులు పక్షం అన్నారు. తమను గెలిపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యలతో పాటు అసంఘటరంగం కార్మికులు, రైతుల సమస్యలపై శాసనమండలిలో వాణి వినిపించి వారికి న్యాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇక రాష్ట్రంలో ప్రస్తుతం 65వేలమంది ఒప్పంద, 2.45లక్షల మంది తాత్కాలిక, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. జగన్‌తన పాదయాత్ర సందర్భంగా ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిక గురించి మరచిపోయారని ఉద్యగుల భద్రతలేక, జీతాలు చాలక అనేక ఇబ్బందులు పడుతున్నారని మీగడ వెంకటేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిస్సాలో ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఇటీవల తన పుట్టినరోజును పురస్కరించుకుని 65వేల మంది ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ఇక పంజాబ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తేగుజరాత్‌లో సిపిఎస్ రద్దు చేస్తామని ఆప్ అధినేత కేజ్రీవాల్ హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనేత ప్రియాంకగాంధీ కూడా ఇదే హామీని ఇచ్చాన్నారు. జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక జగన్ మాట తప్పారన్నారు. సిపిఎస్ ఉద్యమంలోపాల్గొన్నందుకు వేలాందిమందిని అరెస్టు చేయడంతో పాటు సుమారు 10వేలమందిపై అక్రమకేసులు బనాయించిన ఘనత జగన్ సర్కారుకు దక్కిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసన తెలపడం ప్రాథమిక హక్కని అయతే జగన్ ప్రభుత్వం ఈ హక్కును కాలరాస్తోందన్నారు. ఉద్యగ, ఉపాధ్యాయ సమస్యలపై ఈసర్కారు ప్రజాస్వామ్య బద్ధంగా చర్చలు కూడా జరపడం లేదన్నారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చనప్పటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులుకు ఏడు డిఏలు బకాయిలు ఉన్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏనాడు ఇలా ఏడు డిఎలు బకాయిలు పడిన ప్రభుత్వం లేదన్నారు.

ఏపిలోఖాళీగా ఉన్న 28వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందని వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు.

రేషనలైజేషన్ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 56వేల మంది ఉపాధ్యాయ పోస్టులను అధికంగా చూపుతున్నాన్నారు. బదిలీల్లో కూడా జాప్యం చోటు చేసుకుంటోందని పదోన్నతి పొందిన వారు నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే బదిలీల ప్రక్రియ చేపట్టాలన్నారు.

మార్చినెలలో జరిగే శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ఈ సమస్యలపై పోరాటం చేసి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్ఎం.షరీఫ్, సిఐటియు నేతలు అంగేరిపుల్లయ్య, గంధమణి, పెనగడంగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుభాషాభ్యున్నతికి కొన్ని సంస్కరణలు తప్పని సరి



## అధికారభాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుభాషాభ్యున్నతికి కొన్ని సంస్కరణలు తప్పని సరని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు స్పష్టం చేసారు,అంతరా జ్తీయ స్థాయిలో తెలుగు విస్తృతంగా ప్రాచుర్యం జరిగేందుకు వీలుగా నిర్మాణాత్మక కృషి జరగాలన్నారు.తెలుగులో పదాల ఉత్పత్తికి ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటుగా, సందర్భో చితంగా ఇతర భాషా పదాలను వాడుకలోకి తీసుకునే అంశాలపై విస్తృతమైన చర్చ జరగాల్సి వుందన్నారు. విజయవాడ తుమ్మపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మల్లెతీగ సాంస్కృతీక సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సాహిత్య,సాంస్కృతిక ఉత్సవాల్లో ఆయన శని వారం తొలిరోజు సాయంత్రం జరిగిన సదస్సులో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం తెలుగుభాషాను విస్తృతం చేయడానికి సహకరిస్తోందన్నారు.అధికార భాషా సంఘం అంటే ఉగాది కవి సమ్మేళనాలు, పండితగోష్టులు నిర్వహించడానికి పరిమితమైన సంస్థ కాదన్నారు.కచ్చితంగా అధికార భాషను అన్ని రంగాల్లో వినియోగంలోకి తీసుకుని రావాల్సి వుందన్నారు. మాతృభాషలో కాలానుగుతంగా కొన్ని మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాటన్నింటిని గమనించి తగిన రీతిలో మేధావులు. భాషావేత్తలతో చర్చలు నిర్వహించాల్సి వుందన్నారు. సాహిత్య సేవకు కేవలం ప్రభుత్వమే కట్టుబడి ఉండి,నిధులు కేటాయించాలనే దానికి భిన్నంగా సాహిత య,సాంస్కృతిక సంస్థలు భాగస్వామ్యం కావాలన్నారు.సాహిత్యంలో అన్ని రకాల ప్రక్రియలకు సంబంధించిన విశేష ప్రచారం జరుగాల్సి వుందన్నారు.ఈ సభకు ముందు ప్రఖ్యాత గజల్ రచయిత రసరాజు అధ్యక్షతన జరిగిన సాహిత్య సదస్సులో తెలుగులో గజల్స్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలు తదితరంశాలపై చర్చ జరిగింది.డాక్టర్ రమణ యశస్వి రచించిన గజల్ సంపుటిని తీపి"ని గజల్ మాస్ట్రో కేతిరాజు శ్రీనివాస్ ఆవిష్కరించారు.అద్భుతమైన గజల్స్ పాడిన శ్రీనివాస్ ప్రేక్షక ప్రశంసలు పొందారు.గజల్ రచయితలు రెంటాల వెంకటేశ్వరరావు,ఎంవిడి శ్యామల,గోలి విజయ సభలో ప్రసంగించారు. వీరందరిని అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు,మల్లెతీగ వ్యవస్థాపకులు కలిమిశ్రీ. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు బిక్కి కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బతుకు భవితను చెప్పే సాధు నుదిటి గీతలు,ఆకలి కేకలకు చిహ్నాలని తెలంగాణా శాసనమండలి సభ్యుడు,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరేటి వెంకన్న స్పష్టం చేసారు.సాహిత్యంలో అంతర్లీనంశం ఎక్కువ జీవన ఆవేదననే అన్నారు.ఇందుకు వర్గ తారతమ్యాలుండవన్నారు. జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా తెలుగుసాహిత్యంలో ప్రజాపాట అనే అంశంపై డాక్టర్ ఘంటా విజయకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోరేటి మాట్లాడుతూ ఏ భాషలోనైనా సాహిత్య ప్రక్రియలన్ని ప్రజాజీవనం నుంచే వస్తాయన్నారు. ఆయా జీవితాలను లోతుగా చూసినప్పుడు ఉద్వేగభరిత సాహిత్యం ఉంటుందన్నారు. ఉద్యమ సాహిత్యమైనా,ఎద్దైనా జీవితాన్ని కవి చూసే దిశలో గేయం,కవిత్వం ఉంటాయన్నారు.సాంస్కృతి చైతన్యం సమాజగతిని మారుస్తోందన్నారు.చలనచిత్రగీత,గజల్స్ రచయిత బిక్కి కృష్ణ,మల్లెతీగ నిర్వాహకులు కలిమిశ్రీ,ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో గజల్స్‌కు సంబంధించిన వివిధ రచయి(త్రి)లు రచించిన 10కిపైగా సంపుటాలను ఈ కార్యక్రమంలో గోరేటి వెంకన్న ఆవిష్కరించారు.సాహిత్య,సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రఖ్యాత మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో గ్రంథాలయ పరిషత రాష్ట్ర అధ్యక్షులు ఎం.శేషగిరిరావు మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థలో అనేక సంస్కరణలను తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.విలేజీ/వార్డు సచివాలయాల్లో గ్రంథాలయాలు తప్పని సరిగా ఉండేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమరెడ్డి,పరీ ్ట9 పర్టిలిటీ సెంటరు విజయవాడ ప్రాంతీయ కన్సల్టెంట్ డాక్టర్ సుమవర్ష,గాంధీదేశం సాంఘిక సంక్షేమ సంస్థ వ్యవస్థాపకులు ఆర్‌ఆర్ గాంధీ నాగరాజన్, రాజేష్, చలపతిరావు.రాఘువేంద్రశేఖర్ పాల్గొన్నారు.

# తిరుమలలో వారాంతం భక్తుల రద్దీ

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతంతో కలియుగవైకుంఠం తిరుమలలో శనివారం ఉదయానికే భక్తులు భారీగా తరలివచ్చారు గత రెండు రోజులుగా మోస్తరుగా పెరిగిన శనివారం ఉదయానికి అనూహ్యంగా ఎక్కువయ్యారు. మధ్యాహ్నానికి కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో 30కంపార్టుమెంట్లు నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఆరు గంటల సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వదర్శనంలో 52వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. ఆలయం లోపలకు వెళ్ళే భక్తుల సంఖ్యకు తగ్గట్లు స్వామివారి దర్శనానంతరం అంతేసంఖ్యలో భక్తులు వెలుపలకు చేరుకుంటున్నారు. ఈ రద్దీ సోమవారం వరకు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని టిటిడి వర్గాలు భావిస్తున్నాయి.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



సీజ్ చేసిన గంజాయితో సిఐ సతీష్‌కుమార్, టౌన్ ఎస్సై గోవిందరావు

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), నవంబర్ 19 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి పురుషోత్తపురం స్మశానవాటిక సమీపంలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్‌చేసినట్లు సిఐ డివివి సతీష్‌కుమార్ చెప్పారు. సర్కిల్ కార్యాలయ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టణ ఎస్సై కె.గోవిందరావుకు వచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారుల సమక్షంలో సోదాలు నిర్వహించగా ఒడిశా కె.సువాని గ్రామానికి చెందిన ఘనశ్యామ్‌బెహారా గజపతి జిల్లా నుంచి 33 కిలోల గంజాయిని ద్విచక్ర వాహనంపై తీసుకు వచ్చినట్లు చెప్పారు. వీటిని పురుషోత్తపురం గ్రామానికి చెందిన రెయ్యి త్రినాథ్ మరియు పైల వాసులకు అమ్మకం నిమిత్తం అందిస్తుండగా ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనం స్వాధీన పర్చుకున్నట్లు చెప్పారు. గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని చెప్పారు. గజపతి జిల్లా ఉదయ్‌పూర్ తదితర ప్రాంతాల నుంచి గంజాయిని మూటల్లో తీసుకు వచ్చి ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా స్థానిక వ్యాపారులు హైవే పక్కన ఉన్న పాన్‌షాప్‌లలో చిన్నచిన్నప్యాకెట్లుగా చేసి లారీ డ్రైవర్లుకు, ఇతరులకు విక్రయిస్తున్నట్లు తెలిసిందని సిఐ చెప్పారు. ముగ్గురిని అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

# అయ్యప్ప భక్తులతో పోటెత్తిన కాణిపాకం

## పార్కింగ్ స్థలాల్లో వాహనాల కిటకిట

**కాణిపాకం, నవంబర్ 19 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినా యక స్వామి అలయం శనివారం అయ్యప్ప భక్తుల రద్దీతో పోటెత్తింది. కాణిపాకంలో నూతన ఆలయం ప్రారంభమైనప్పటి నుండి భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. ఈనేపథ్యంలో గత నాలుగు రోజుల క్రితం కార్తీకమాసం శబరిమల అయ్యప్ప ఆలయంలో స్వామివారి దర్శనాలు ప్రారంభం కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివెళుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అయ్యప్ప దీక్షా భక్తులు పెద్దఎత్తున తరలివెళుతున్నారు. శబరిమల దర్శనంకు వెళ్ళే అయ్యప్పభక్తులు ముందుగా విఘ్ననాయకుడైన కాణిపాకం వినాయకునికి దరి ్శంచుకోవడం ఆనవాయితీ. ఈమేరకు శనివారం అయ్యప్ప భక్తులు వివిధ ప్రాంతాల నుండి స్వామిదర్శనం కోసం భారీగా తరలివచ్చారు. అలాగే శనివారం వారాంతపు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సాధారణ భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని అయ్యప్ప భక్తులతో పోటెత్తింది. అయ్యప్ప భక్తులు వేకువజామున నుండి స్వామి దర్శనంకోసం క్యూలైన్లలో బారులు తీరి నిలబడ్డారు. అయినప్పటికి భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. 100 రూపాయల శీఘ్రదర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లలో సుమారు మూడు నాలుగు గంటల వరకు వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే అయ్యప్పభక్తులు వచ్చిన వివిధ రకాల వాహనాలతో కాణిపాకం పరిసరాలు, వాహన పార్కింగ్‌లు



అయ్యప్ప భక్తులతో కిటకిటలాడుతున్న కాణిపాకం ఆలయం.

పూర్తిగా నిండిపోయాయి. సుమారు 20 వేల మంది వరకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా.

రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# రాయలసీమ ద్రోహి చంద్రబాబు

## శ్రీబాగ్ ఒడంబడికకు మీరు తూట్లు పొడవలేదా?

## రాయలసీమ హైకోర్టు ఎందుకు వద్దంటున్నారు!

## అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షుడు కె.వి.రమణ

**అనంతపురం, నవంబర్ 19, ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి జాతీయ అధ్యక్షుడు ఎన్.చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహి అని, శ్రీబాగ్ ఒడంబడికకు తూట్లు పొడిచాడని, అభివృద్ధి వికేంద్రీకరణసాధన సమితి అధ్యక్షులు కె.వి.రమణ ధ్వజమెత్తారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ, కర్నూలు పర్యటనలో హైకోర్టు బెంచ్‌కు ప్రతిపాదించింది నేనే అని సిగ్గు విడిచి చెప్పుకుంటున్నాడని, బెంచ్ తీసుకురావడానికి రాయలసమీ వాసులు సవతితల్లి బిడ్డలా? నీవు ఏ ప్రాంతం వాడివి, 1937 నవంబర్ 16న చేసిన శ్రీబాగ్ ఒడంబడిక నీకు తెలియదా? ఆ ఒప్పందం ప్రకారం కోస్తాలో రాజధాని అయితే రాయలసీమలో హైకోర్టు, రాయలసీమలో రాజధాని అయితే కోస్తాలో హైకోర్టు అని వ్రాసుకోలేదా?దానిని తూట్లు పొడిచే అధికారం నీకు ఎవరు ఇచ్చారంటూ దుయ్యబట్టారు. ఈ విషయంలో రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పి రాయలసీమలో అడుగుపెట్టాలన్నారు. అది నిజమైన రాయలసీమ పౌరుషమన్నారు. న్యాయబద్ధంగా రాయలసీమకు రావాల్సిన హైకోర్టును ఎందుకు వద్దంటున్నారో చెప్పాలని, అది అడిగిన వారిని రౌడీలు, గుండాలు, అంతుచూస్తా, తొక్కతీస్తా, చెప్పులతో కొట్టండి అని హూంకరించే నీరు రౌడీవా? ప్రజాస్వామ్య బద్ధంగా అడిగిన వారు రౌడీలా? ఇలాంటి పరుష భాషలో మాట్లాడిన నీపై కర్నూలు పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేసి కేసులు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. చంద్రబాబుపై కేసులు నమోదు చేయకపోతే వీధి రౌడీలు కూడా పోలీసులను వెక్కరిస్తారని, ఇది పోలీసు వ్యవస్థ పరువు, ప్రతినిష్టలను దిగజార్చడం కాదా? అంటూ ప్రశ్నించారు. 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాయలసీమకు ఏమి చేశావో చెప్పా లన్నారు. అభివృద్ధి వికేం ద్రీకరణపై జెఎసి బహిరంగ చర్చకు పిలుస్తున్నదని, ప్రపంచ మేధావులైన శ్రీకృష్ణకమిటీ, శివ రామకృష్ణన్ కమిటీ, బోత్సన్ కమిటీ సిఫారసులు ఉండగా, అమరావతి రాజధానిప్రతిపాదన ఎలా వచ్చిందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలను నెలకొల్పి, పెద్ద ఎత్తున విద్యను అమ్ముకొని పేద విద్యార్థుల రక్తమాంసాలని జలగలా పీల్చి ఎదిగిన నారాయణ కమిటీ సిఫార్సులకు ప్రాధాన్యత నిచ్చే అధికారం మీకు ఎవరిచ్చారన్నారు. రాష్ట్ర ఆదాయం అంతా అమరావతికే వెచ్చించే హక్కు మీకు ఎవరిచ్చారని, లక్షల కోట్లు ఒక్క అమరావతికే ఖర్చు పెడితే మిగిలిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల పరిస్థితి ఏమిటని? 85 సంవత్సరాల క్రితమే చేసుకున్న శ్రీబాగ్ ఒడంబడికలో పెద్ద మనుషుల ఒప్పందంలోనే అభివృద్ధి వికేంద్రీకరణ అంశం కనబడుతుంటే 85 సంవత్సరాల తరువాత దానిని ఉల్లంఘించి మిగిలిన ప్రాంతాలనునిర్లక్ష్యం చేసిన కారణంగానే నేడు ప్రాంతాల మధ్య చిచ్చు రగులుతున్నది నిజం కాదా? దీనికి నీవు నీ దిక్కుమాలిన రాజకీయాల కోసం ఆజ్యం పోస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.



ప్రజా స్వామ్యంలో సమిష్టి నిర్ణయాలకు కట్టుబడకుండా తనకు అధికారం ఇచ్చారన్న అహంకారంతో అధికారాన్ని, ప్రభుత్వ సంపదలను దుర్వినియోగం చేశారని, కేంద్రంతో కుమ్మక్కై విభజన చట్టంలోని అంశాలను తాకట్టు పెట్టి తమకు లాభదాయకమైన ప్యాకేజీలను తీసుకొని 10 సంవత్సరాల ఉమ్మడి ర్ధాంగా ఉండాల్సిన హైదరాబాద్‌ను వదులుకొని దొంగల్లా పారిపోయి వచ్చి రాష్ట్రం అధోగతి పాలుకావడానికి కారణం నువ్వు కాదా? అన్నారు.

ఇన్ని తప్పులు చేసిన నువ్వు సిగ్గుతో మూలన కూర్చోక తగుదనమ్మా అని సిగ్గు విడిచి రాయలసీమ, ఉత్తరాంధ్రలో తిరిగే నైతిక హక్కు నీకెక్కడిదన్నారు.

బుకాయించినంత మాత్రాన ఈ ప్రాంత ప్రజలకు నువ్వు చేసిన గాయాలు కనిపించకుండా పోతాయా అంటూ ప్రశ్నించారు.

# ఇది రైతు ప్రభుత్వం

## ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆది నుంచి రైతులకు మద్దతుగా నిలిచిన ప్రభుత్వమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ఐదేళ్ళ చంద్రబాబు పాలనలో వివిధ పంటల కొనుగోలు కోసం చేసిన ఖర్చు కంటే మూడున్నరేళ్ళలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఖర్చు రెట్టింపు కన్నా అధికంగా ధాన్యం కొనుగోలు కోసం గత చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించిన మొత్తం కంటే ఎక్కువగా జగన్ ప్రభుత్వం మూడేళ్ళలోనే వెచ్చించింది. చంద్రబాబు ప్రభుత్వంలో ఐదేళ్ళలో పంటల కొనుగోలు కోసం పెట్టిన ఖర్చు రూ.3,322, సేకరించి ధాన్యం రూ.43,134 కోట్లు కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కేవలం మూడున్నరేళ్ళలో పంటల కొనుగోలు కోసం చేసిన ఖర్చు రూ.7,157 కోట్లు, మూడు సీజన్లలోనే సేకరించిన ధాన్యం రూ.48,793 కోట్లు అని అన్నారు. నిజమైన రైతు ప్రభుత్వం ఎవరిదో ఈ గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ళ రూపురేటలు మార్చి, అత్యుత్తమ విద్యను అందించేలా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా రూ.3,364 కోట్లతో 3,013 సంక్షేమ హాస్టళ్ళ, గురకుల పాఠశాలల ఆధునికీకరణకు నాడు-నేడు కార్యక్రమాన్ని చేపడుతోంది. హాస్టళ్ళలో మౌలిక సదుపాయాలతో పాటు కిచెన్లు ఆధునికీకరించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని సీఎం జగన్ ఆదేశించారని తెలిపారు. ఫిర్యాదులకు ప్రత్యేకంగా ఒక నంబర్, ఖాళీగా ఉన్న పోస్టులు, యుద్ధప్రాతిపదికన భర్తీకి ఆదేశాలు, జారీ చేశారన్నారు. కరూ ్నలులో హైకోరుర్ట బెంచ్ పెట్టాలనుకున్నానని చెబుతున్న చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేశాడని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. బుకాయింపులు, అబద్దాలు చెప్పడంలో చంద్రబాబుకు వేరెవ్వరూ సాటిరాలేరని అన్నారు. చంద్రబాబుకు మొదట్లోనే చంద్రగిరి ఛీ పొమ్మంది. ఆ తరువాత హైదరాబాద్ తన్ని తరిమింది. ఇంతకు ముందే ఉత్తరాంధ్ర ఉమ్మేసింది. ఇప్పుడు రాయలసీమ కూడా గో బ్యాక్ అంటోందని అన్నారు.

# టాలీవుడ్, కోలీవుడ్ మధ్య వివాదం

- థియేటర్లలో తెలుగు మూవీలకే ప్రాధాన్యతపై గరంగరం
- వివాదాస్పదంగా నిర్మాతల మండలి నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** సంక్రాంతి, ఉగాది పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని థియేటర్లు తెలుగు సినిమాల విడుదలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. దీనిపై ఈ నెల 22వ తేదీన రెండు చిత్ర పరిశ్రమల ప్రముఖల మధ్య చర్చలు జరగనున్నట్లు సమాచారం. పండుగలకు డబ్బింగ్ చిత్రాలను పక్కన పెట్టాలనే నిర్ణయం పట్ల తెలుగు చలన చిత్ర పరిశ్రమ, తమిళ (కోడంబాకం) చిత్ర పరిశ్రమ (కోలీవుడ్) మధ్య మనస్పర్థలు తలెత్తాయి. తెలుగు సినిమాలకు థియోటర్లను కేటాయించాలని తెలుగు చిత్ర నిర్మాతల మండలి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనినఎగ్జిబిటర్లకు అధికారికంగా లేఖ రాయడంపై ముఖ్యంగా తమిళ దర్శకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మా సినిమాలకు థియేటర్లు ఇవ్వకపోతే తెలుగు సినిమాలకు మేము కూడా ఇవ్వమని కొందరు కోలీవుడ్ దర్శకులు బహిరంగంగా ప్రకటిస్తున్నారు. తెలుగు సినిమాలను కోలీవుడ్ ఆదరిస్తుండగా, తమిళ సినిమాలను (తెలుగు డబ్బింగ్) ఆపడం ఏమటని తమిళ చిత్ర పరిశ్రమ తప్పు పడుతోంది. తెలుగు సినిమాలను కోలివుడ్‌లో ఏ విధంగా ఆడిస్తారో మేమూ చూస్తామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి విడుదలకు ఏర్పాట్లు జరుగుతుండగా, మరోపక్క అనూహ్యంగా ప్రముఖ తెలుగు చిత్ర నిర్మాత దిల్ రాజు తమిళ హీరో విజయ్‌తో నిర్మించిన ద్విభాషా చిత్రం (తమిళం, తెలుగు) వారసుడు, అలాగే అజిత్ కుమార్ నటించిన తునీవ్ చిత్రాలను కూడా వచ్చే సంక్రాంతికే విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. వారసుడు, తునీవ్ లాంటి అనువాద చిత్రాలకు రెండో ప్రాధాన్యతగా ప్రదర్శించాలని, కేవలం తెలుగు చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎగ్జిబిటర్లకు రాసిన లేఖలో వెల్లడించింది. తెలుగు చలన చిత్రాల పెరిగిన నిర్మాణ వ్యయంతో పాటు, నిర్మాతల శ్రేయస్సు కోరి తెలుగు సినిమాను కాపాడుకోవాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపింది. వచ్చే ఏడాది సంక్రాంతి, దసరా పండగలకు స్ట్రయిట్ తెలుగు సినిమాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని సూచించింది. దీనికి సంబంధించి 2017 సంవత్సరంలో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి సైతం నిర్ణయం తీసుకుందని ఆ లేఖలో వెల్లడించింది. అంతే కాకుండా స్ట్రయిట్ సినిమాలు ఉండగా, డబ్బింగ్ చిత్రాలకు థియోటర్లు ఎలా ఇస్తామంటూ గతంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఘాటుగా వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా నిర్మాతల మండలి గుర్తు చేసింది. ఈ నేపథ్యంలో తమిళ చిత్ర పరిశ్రమ స్పందిస్తూ ఈ నిర్ణయాన్ని తప్పుపట్టింది. అంతే కాకుండా ఇలాగైతే కోలివుడ్‌లో తెలుగు సినిమాలను థియోటర్లలో ప్రదర్శించకుండా నిలుపుదల చేయాల్సి వస్తుందని హెచ్చరించింది. దీంతో నిర్మాతల మండలి నిర్ణయంపై తెలుగు చలన చిత్ర పరిశ్రమలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. డబ్బింగ్ సినిమాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల థియోటర్లలో ఆపడం సాధ్యమయ్యే పనికాదని వ్యాఖ్యానించారు. ఇదే దారిలో పలువురు నిర్మాతలు సైతం వ్యతిరేకిస్తున్నట్లు తెలియవచ్చింది.

# ఏపీఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక

-అధ్యక్షులుగా పైడా కృష్ణప్రసాద్



11లో


విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం 20 నవంబర్ 2022




### వేమనరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# రెడ్డి కమ్యూనిటీ జనరల్ బాడీ మీటింగ్

-అధ్యక్షత వహించిన నాగేశ్వరరెడ్డి

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త


విశాఖపట్నం వేమనరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి కమ్యూనిటీ జనరల్ బాడీ మీటింగ్ గౌరవ అధ్య క్షులు నాగేశ్వరరెడ్డి బాధ్యత వహించడం జరిగింది. శనివారం ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ మిగతా11లో



# ఇది రైతు ప్రభుత్వం

## ఎంపీ విజయసాయిరెడ్డి

ప్రభాతవార్త, విశాఖపట్నం



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆది నుంచి రైతులకు మద్దతుగా నిలిచిన ప్రభుత్వమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ఐదేళ్ళ చంద్రబాబు పాలనలో వివిధ పంటల కొనుగోలు కోసం చేసిన ఖర్చు కంటే మూడున్నరేళ్ళలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఖర్చు రెట్టింపు కన్నా అధికంగా ధాన్యం కొనుగోలు కోసం గత చంద్రబాబు ప్రభుత్వం వెచ్చించిన మొత్తం కంటే ఎక్కువగా జగన్ ప్రభుత్వం మూడేళ్ళలోనే వెచ్చించింది. చంద్రబాబు ప్రభుత్వంలో ఐదేళ్ళలో పంటల కొనుగోలు కోసం పెట్టిన ఖర్చు రూ.3,322, సేకరించి ధాన్యం రూ.43,134 కోట్లు కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కేవలం మూడున్నరేళ్ళలో పంటల కొనుగోలు కోసం చేసిన ఖర్చు రూ.7,157 కోట్లు, మూడు సీజన్లలోనే సేకరించిన ధాన్యం రూ.48,793 కోట్లు అని అన్నారు. నిజమైన రైతు ప్రభుత్వం ఎవరిదో ఈ గణాంకాలే చెబుతున్నాయని అన్నారు.

### సంక్షేమ హాస్టళ్ళలో సకల వసతులు..

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్ళ రూపురేటలు మార్చి, అత్యుత్తమ విద్యను అందించేలా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని విజయసాయిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా రూ.3,364 కోట్లతో 3,013 సంక్షేమ హాస్టళ్ళ, గురకుల పాఠశాలల ఆధునికీకరణకు నాడు-నేడు కార్యక్రమాన్ని చేపడుతోంది. హాస్టళ్ళలో మౌలిక సదుపాయాలతో పాటు కిచెన్లు ఆధునికీకరించేలా అధికారులు ప్రత్యేక మిగతా11లో

# జనవరి 20, 21వ తేదీల్లో విశాఖలో భారీ ఐటీ సదస్సు

-పాల్గొననున్న ఐటీ దిగ్గజాలు - ఇన్ఫినిటీ వైజాగ్ పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి అమర్‌నాథ్

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

వచ్చే ఏడాది జనవరి 20, 21వ తేదీల్లో విశాఖ నగరంలో ఇన్ఫినిటీ వైజాగ్ పేరుతో అతిపెద్ద ఐటీ సదస్సు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ను వెబ్సైట్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ శుక్రవారం ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు శ్రీధర్ కొసరాజు మాట్లాడుతూ ఐటీ రంగానికి సంబంధించిన ప్రత్యేక సదస్సు







విశాఖలో ఇప్పటివరకు జరగలేదని తెలియజేశారు. ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. స్థానిక మారియట్ హోటల్లో నిర్వహించనున్న ఈ సదస్సుకు పలు ఐటీ సంస్థలకు చెందిన అధినేతలు పాల్గొంటారని మిగతా11లో

# రేపటి తరానికి సీఎం జగన్ మార్గదర్శకం

-రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

దద్దమ్మలు సన్నాసులు టీడీపీలోనే ఉన్నారు. కాబట్టే ఆ పార్టీ అంతానికి వచ్చేసింది వచ్చే ఎన్నికల టిడిపికి ఆఖరివి అని చంద్రబాబు చెప్పకనే చెప్పున్నాడు పార్టీ క్యాడర్ కూడా ఇదే భావనలో ఉన్నారని రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అనగానే పైడ్ ఆర్టిస్టుల చేత నాటకాలు ఆడిస్తున్న ఘనత చంద్రబాబుదేనని అందుకే అడుగడుగునా గుడ్ బై బాబు, గో బ్యాక్ బాబు అంటున్నారని చంద్రబాబు మాటలు వింటుంటే మతిస్థిమితం లేని వ్యక్తి మాట్లాడేవిగా ఉన్నాయి. చంద్రబాబు మానసిక పరిస్థితికి లోకేష్ లాంటి పప్పు పుట్టటమే కారణం అందుకే కుటుంబ సభ్యులు త్వరగా మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని సూచన చేశారు. చంద్రబాబుకి తెదేపా పార్టీ మనుగడ ఉండదని భయం పట్టుకుందని దేవరాపల్లిలో ఏర్పాటు చేసిన ప్రతికా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు.



# పరుగు ఎప్పుడు అవసరమో అప్పుడే మొదలుపెట్టాలి

-మారథాన్‌తో పాటు విశాఖ అందాలను ఆస్వాదించండి- వైజాగ్ మారథాన్ టీషర్ట్ ఆవిష్కరణ : సభలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడి





అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

పరుగు ఎప్పుడు అవసరమో అప్పుడే మొదలు పెట్టాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 18వ తేదీన స్థానిక బీచ్‌రోడ్‌లో సంధ్య మెరైన్స్ వైజాగ్ మారథాన్ కార్యక్రమానికి సంబంధించిన టీషర్టు ఆవిష్కరణ చేశారు. నోవాటెల్ హోటల్‌లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖనగరం ప్రపంచ శ్రేణి నగరాలతో పోటీపడుతోందని ఇటువంటి ప్రాంతంలో మారథాన్ నిర్వహించడం ముదావహమని ఆయన అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ మారథాన్‌లో పాల్గొనే వారికి ఆరోగ్యంతో పాటు విశాఖ అందాలు చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత ఆరోగ్య పరిరక్షణకు అందరూ ప్రాధాన్యతరిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. ఇమ్యూనిటీని పెంచుకోవడంతో పాటు బాడీ ఫిట్నెస్‌కు వ్యాయామం ఎంతో అవసరమని ఇటువంటి మారథాన్‌లు ఇందుకు ఎంతగానో ఉపకరిస్తామని ఆయన చెప్పారు. మారథాన్‌లో గెలుపే లక్ష్యం కాకూడదని ఈ పరుగులో పాల్గొన్న వారందరూ పరిచయాలు పెంచుకొని ఒకే కుటుంబంలా మెలగాలని మంత్రి ఆకాంక్షించారు. మారథాన్‌లో స్థానికులను ఎక్కువగా ప్రోత్స హించాలని నిర్వాహకులకు ఆయన కోరారు. ఫార్ములా వన్ రేసులు కేవలం హైదరాబాద్‌కు పరిమితం కాకూడదని విశాఖనగరం కూడా ఇందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి అమర్‌నాథ్ సూచించారు. వైజాగ్ రన్నర్స్ సొసైటీప్రెసిడెంట్ బాలకృష్ణరాయ్ మాట్లాడుతూ విశాఖలో 21కె, 10కె, 5కే, 3కే రన్‌లను నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. డిసెంబర్ 18న పార్క్ హోటల్ జంక్షన్ దగ్గర నుంచి ప్రారంభమయ్యే ఈ మారథాన్ అక్వేరియం రోప్ వే మీదుగా రాడిసన్ హోటల్ వరకు వెళ్లి అక్కడనుంచి వీఎంఆర్‌డి ఏ పార్కు వద్ద ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. మారథాన్ జరిగే ప్రాంతంలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక వైద్య శిబిరాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి టీ షర్టులు మెడల్స్, అల్పాహారం అందించనున్నామని బాలకృష్ణ చెప్పారు. కార్యక్రమంలో సంధ్యా మెరైన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ వైజాగ్ రన్నర్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్, హాస్పిటాలిటీ పార్ట్నర్ లక్ష్మీ, శ్రీధర్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ సీఈఓ ఎస్కెబోస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న చంద్రబాబు

-వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధిపొందాలని చూస్తున్న చంద్రబాబు అని ఆయన వాఖ్యాలను తీవ్రంగా పశ్చిమ నియోజకవర్గ ం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఖండించారు. అనంతరం ఆయన రాజ్యాంగం పైన గాని, ప్రజల పైన గాని ఎటువంటి గౌరవం లేకుండా మతిభ్రమించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతున్నారని అన్నారు. జగనన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధి వికేంద్రీకరణను మూడు ప్రాంతాల సమాన అభివృద్ధిని చూసి ఓర్వలేక దిగజారుడు పనికిమాలిన వ్యాఖ్యలు చంద్రబాబునాయుడు చేస్తున్నారని మండిపడ్డారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం అని చెప్పుకునితిరిగే చంద్రబాబునాయుడు తన అధికారం ఉన్నప్పుడు మన జగనన్న ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు. ఎంతసేపు తమన చుట్టూ ఉన్న తన సొంత మనుషుల ప్రయోజనాలు తప్ప, ఏనాడైనా రాష్ట్ర అభివృద్ధి గాని వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమను గాని పట్టించుకున్న పాపాన పోలేదు అని అన్నారు. కుటిల గుంట నక్క చంద్రబాబునాయుడుకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని జోష్యం చెప్పారు. బాబు పన్నిన సానుభూతి వ్యూహం పోయినట్టే కనిపిస్తోంది. నిన్న కర్నూలు పర్యటనలో అధికార వికేంద్రీకరణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఆయన్ను ప్రజలు ప్రశ్నించారు. వాటిపై స్పందించడానికి బదులు ప్రజలపై ముఖ్యమంత్రి పై మాటల దాడి చేయడం అసభ్య పదజాలం ఉపయోగించడం ప్రారంబించాడు. అతను వారిని దద్దమ్మలు పనికిమాలిన సన్నాసులు అనడంతోపాటు తంతానని బెదిరించాడు. వైఎస్సార్ సీపీకి జగనన్నకు లభిస్తున్న ఆదరణ చూసి భయపడిన బాబు నిరుత్సాహానికి గురువతున్నట్లు కనిపిస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యం గౌరవం ఇస్తోందని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందిన ప్పుడే ఆంధ్రా అభివృద్ధి చెంది నప్పుడే ఆంధ్రా అభివృద్ధి చెందుతుందని బలంగా నము ్మతోంది అలాంటి ఆన్ని ఎందు కు



వ్యతిరేకిస్తున్నారని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందడం ఇష్టం లేదా అని ప్రజల బాబును ప్రశ్నింస్తుంటే ఆయన వారిపై విరుచు కుపడు తున్నాడు. అక్కడితో ఆగకుం డా జగనన్నను, ఆయన పదకాలను పనికిరానివని, మూర్ఖమైనవని తిట్టి శాపాలు పెడుతున్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అందిరికి సంక్షేమ పధకాలు అందేలా సీఎం ఇదంతా చేస్తున్నారు. అది తట్టుకోలేక ఇలా తిడతాడా అని అన్నారు. ఏపీ ప్రజలు, సీఎం పై ఇలాంటి భాష ఉపయోగించడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఆయన స్పందిస్తున్న తీరు చూస్తుంటే ప్రజల విశ్వాసాన్ని గౌరవాన్ని కోల్పోయాడని స్పష్టంగా అర్ధమవుతోంది. ప్రజలు అంతా గమనిస్తున్నారు. బాబూ మీకు సరైన సమయంలో సరైన సమాధానం వారే చెబుతారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల వార్డు కార్పొరేటర్లు వార్డు ఇన్‌చార్జిలు, అనుబంధ సంఘాల సభ్యులు మహిళా కార్యకర్తలు నాయకులు, యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు

పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్‌లోనూ సంస్కరణలు - రోడ్లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు - కాలినడకన మేయర్ గొలగాని పర్యటన



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ నగరంలో యుద్ధప్రాతిపదికన ముఖ్యమైన చోట్ల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆదేశించారు. రానున్న మార్గశి, ధనుర్మాసం నేపథ్యంలో పారిశుద్ధ్యం సహా అన్ని సౌకర్యాల విషయంలో ప్రజలకు వాహన దారులకు ఇటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. శుక్రవారం ఆమె మండుటెండలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం నుంచి జగదాంబ జంక్షన్ వరకూ నడుచుకుంటూ వెళ్ళి పలు ప్రాంతాల్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. పాత జైలురోడ్ నుంచి ఓల్డ్ పోస్టాఫీస్ వరకూ పాత్ హోల్స్‌ను పూడ్చాలన్నారు. నెల్లూరు మెస్ నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకూ రోగులకు ఇబ్బందులేకుండా కేజీహెచ్ డౌన్, ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద గురజాడ విగ్రహం నుంచి గురుద్వారా వెళ్ళే రోడ్డులో పాడైన చోట తక్షణమే రోడ్లను మరమ్మతు చేయించాలని ఆదేశించారు. రోడ్లను ఆక్రమిస్తే, ఊరుకునేది లేదని, అలా అని చిరువ్యాపారుల పొట్టగొట్టేలా సిబ్బంది ప్రతాపం చూపించొద్దన్నారు. వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, సీఎం జగన్ సారథ్యంలో విశాఖ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూడాలని ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుద్ధ్య, విభాగాల కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ రవికృష్ణంరాజు, సీసీపీ సురేష్, ఏడీసీ డాక్టర్ సన్యాసిరావు, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శాస్త్రి, ఏఎంవోహెచ్ డాక్టర్ కిషోర్, డీఈఈ, ఈఈ, జోనల్ కమిషనర్ చక్రవర్తి, తదతరులు పాల్గొన్నారు.

# 24 నుంచి శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిరమాస ఉత్సవాలను ఈనెల 24 నుంచి వచ్చే డిసెంబర్ 23 వరకు నెల రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం దేవస్థానం ఈవో కె.శిరీష తెలిపారు. శనివారం దేవస్థానం అన్నదాన మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్గశిర మాసోత్సవాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మొదటి గురువారం పూజలు ఈనెల 24న మహోత్సవాలకు ఉదయం 10 గంటల సంకల్ప కార్యక్రమాలతో ప్రారంభమవుతుందన్నారు. వచ్చేనెల డిసెంబర్ 1, 8, 15, 22 తేదీలలో మార్గశిర లక్ష్మీవారం పూజలు దేవస్థానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 24 గురువారం మొదటి తెల్లవారుజామున గంటన్నర పాటు అమ్మవారికి సహస్రనామార్చన స్వర్ణాభరణ అలంకరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ముందస్తుగా భక్తులు 7,500 రూపాయలు రుసుము చెల్లించాలన్నారు. లక్ష్మీవారం మినహా మిగతా రోజులో ఈ పూజలకు గాను 2,500 రూపాయలు చెలి ్లంచాలన్నారు. క్షీరాభిషేకంకు వెయ్యి నూటపదహార్లు ముందస్తుగా ఆన్లైన్లో లేదా మిగతా11లో



# శ్రీకనకమహాలక్ష్మి ఆలయంలో కల్లోలం!

-ట్రస్ట్‌బోర్డు వర్సెస్ ఈవో - మీడియా సాక్షిగా బయటపడ్డ విభేధాలు - పరస్పర ఆరోపణలు నడుమ ఉత్సవాల పోస్టర్ విడుదల-నిత్యాన్నదానంలో అవకతకవలు -కాంట్రాక్టర్‌కు చెందాల్సిన చీరలు పక్కదారి

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

జిల్లాలోనే ప్రతిష్టాత్మకమైన దేవస్థానం. ఉత్తరాంధ్ర జిల్లాలే కాదు... ఒడిస్సా రాష్ట్రం నుంచి భక్తుల తాకిడి అధికమే. అటువంటి ముఖ్యమైన దేవాల యంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు, ఈఓ మధ్య సమన్వ యం లోపించినట్లు కనిపిస్తోంది. ఒడిస్సా, ఉత్తరాం ధ్ర కల్పవల్లిగా వెలుగొందుతున్న శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఈవో శిరీషా ఒంటెద్దు పోకడలపై ఆలయ చైర్మన్ తోపాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు భగ్గుమన్నారు. మీడియా సాక్షిగా ఈఓ శిరీషా, ట్రస్టుబోర్డు మధ్య విభేదాలు మిగతా11లో



# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే



యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త

ఇటీవల కర్నూలులో జరిగిన సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబా బు) శనివారం తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మిగతా11లో

## తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**చోడవరం, నవంబరు 19, ప్రభాతవార్త**



చోడవరం గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా భారతదేశ తొలి మహిళ ప్రధాని మంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు ఇందిరా జయంతిని పుస్కరించుకుని చోడవరం ఉన్నత బాలిక పాఠశాలల హెచ్ఎం బి.రవికళ ఇందిర చిత్రపటానికి పూలమాల వేసి నివాళలు అర్పించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు జె.సంధ్యారాణి, ఎల్.సత్య, కె.రామలక్ష్మీ, సాగరిక, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం రవికళ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దిశ చట్టం మరియు మహిళ సాధికారత పై వివరించారు. ఆడపిల్లలు సమాజంలో ఏ విధంగా వుండాలి, దిశ యాప్ ఏ విధంగా ఉపయోగించాలన్న దాని వివరించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకులు జి.తిరుమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని వినతి



**చోడవరం, నవంబరు 19, ప్రభాతవార్త**

చోడవరం స్థానిక ఎస్సీ కాలేజీ హాస్టళ్లలో సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌వో ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అజయ్‌బాబు ని కలిసి విద్యార్థుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. తాగునీరు, మరుగుదొడ్లు, ఆహారం డ్రైనేజీ, తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌వో జిల్లా నాయకులు ఎస్.రుద్రి, విద్యార్థులు కార్తీక్, శ్యామ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం ఆర్‌బీకేలో పొలంబడి కార్యక్రమం

**చోడవరం, నవంబరు 19, ప్రభాతవార్త**



పొలం బడి కార్యక్రమంలో భాగంగా చోడవరం సబ్‌డివిజన్ నుంచి చోడవరం, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, చీడికాడ, దేవరాపల్లి మండలాల చోడవరం-2 ఆర్‌బీకే లో నిర్వహించారు. కార్యక్రమంలో పొలంబడి సంబంధిత యుఖ్య అంశాలు చర్చించారు. దీనిలో భాగంగా అనకాపల్లి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి.గౌరి వరి పంటలో ముఖ్య అంశాలపై సేద్య పద్ధతులు ద్వారా తగ్గించుకోవాలని సూచించారు. అలాగే డాక్టర్ రాజకుమార్ ప్రస్తుతం వున్నటువంటి సుడిదోమ ఆర్థిక నష్టపరిమితి స్థాయి దాటినప్పుడు ఇమిడాక్లోఫ్రిడ్ మరియు ఎథిప్రోల్ 25గ్రాములు లీటరు నీటిలో కలిపి దుబ్బు మొదటు వద్ద పిచికారి చేయాలని సూచించారు. శాస్త్రవేత్తల వివిధ పంటల మీద ముఖ్యం వరి, పెసలు, మినుములు తదితరు వాటిపై వివిధ యాజామన్య పద్ధతలు వివరించారు. కార్యక్రమంలో రవింద్రబాబు, శాస్త్రవేత్తలు డాక్టర్ వి.గౌరీ, డాక్టర్ ఎన్.రాకుమార్, డాక్టర్ ఎన్.సత్తిబాబు, హార్టికల్చర్ అధికారులు పి.విజేత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**పాయకరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త**



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని పాయకరావుపేట మంగవరం జంక్షన్ వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పిసిసి డెలిగేట్ తాళ్ళూరి విజయకుమార్ శనివారం పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరమ్మదేశానికి చేసిన సేవలపట్ల విగ్రహంనకు తాళ్ళూరి వందనం సమర్పించారు. అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తాళ్ళూరి విజయకుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివని చిరస్మరణీయంగా నిలిచిపోయా యన్నారు. పరిపాలనాదక్షతతో అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. ఇందిరాగాంధీ గరీబీహఠావో నినాదం విదానంతో దేశవ్యాప్తంగా ఇళ్ళస్థలాల పంపిణీ ఉచిత ఇళ్ళునిర్మాణం హరితవిప్లవం బ్యాంకు జాతీయకరణ రాజభరణాలరద్దు రైతుసంక్షేమం ఇలా ఎన్నో పథకాలతో దేశం అభివృద్ధికి ప్రజారంజకంగా దక్షతగల పరిపాలన సాగించారన్నారు. ఇందిరమ్మ పథకాలు నేటికీ అనుభవిస్తున్నామని అన్నారు. పట్టణకాంగ్రెస్ నాయకులు పెరుమాళ్ళు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్‌చైర్మన్ గారా అర్జున్, నియోజకవర్గ మహిళా నాయకురాలు జిపావని, మహిళా నాయకులు, రిక్షాకార్మికులు పాల్గొన్నారు.

## అక్షరమే మీ ఆయుధం- కట్టే కాలేవరకూ తోడుగా ఉండేది ఇదే



**పాయకరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త**

అక్షరం ద్వారానే ప్రతిఒక్కరూ విద్యావంతులు అవుతారని కట్టెకాలేవరకూ మీకు చివరివరకూ తోడుగా ఉండేది అక్షరం అని జిల్లాగ్రంధాలయసంస్థ మాజీచైర్మన్ తోటనగేష్ అన్నారు. 55వ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా దిశాపట్టం మహిళా సాధికారితపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జీవితం కాలంలో బాలికల హత్యాచారాలు జరుగుతున్న నేపధ్యంలో ప్రభుత్వం దిశచట్టం తీసుకువచ్చిందని ఈదిశయాప్‌ను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. మానవమృగాలు ఉన్న ఈరోజుల్లో బాలికలు ప్రతిఒక్కరినీ నమ్మకూడదని మనుషుల మనస్తత్వాన్ని బట్టి వారితో చనువుగా ఉండాలన్నారు. ముఖ్యంగా బాలికలు గుడ్ టచ్ బాడ్ టచ్ అనే విషయాలు గుర్తించి తేడాగా మగవాళ్లతో ఎలా ఉండాలో అనే విషయాలను గుర్తించాలని సూచించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతాశ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జాన్సీలక్ష్మీబాయి జన్మదినోత్సవం సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాక్సింగ్ పోటీలలో స్వర్ణపతకం సాధించిన గుత్తుల వీరదుర్గలక్ష్మీ, నృత్యకళాకారిణి గొంతిన జోషితలను మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాతో సన్మానించారు. వారోత్సవాలలో భాగంగా దిశా చట్టం బాలికల సంరక్షణపై డిబేట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయసంస్థ నిర్వాహకులు వామాలలక్ష్మణరావు, ఇసరపు తాతారావు, యోగాప్రసాద్, దాడిసన్యాసిరావు, అమృతరావు, వరలక్ష్మి, అరుణకుమారి పాల్గొన్నారు.

## పిలకవానిపాలెంలో మహిళ వనభోజనాలు



**పాయకరావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త**

పిలకవానిపాలెం గ్రామంలో జీవీఎంసీ స్కూల్ వద్ద మహిళలచే వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ చిక్కా వరలక్ష్మి, గొందేశి పత్యవతి, వెనుబాబు, వెంకటలక్ష్మి, కాకి వరలక్ష్మి, రావాడ సత్యవతి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పేటలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**పాయకరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త**



మాజీప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక మంగవరం జంక్షన్‌లో గల ఇందిరాగాంధీ విగ్రహానికి రాష్ట్రకాంగ్రెస్ పార్టీఅధికారప్రతినిధి జగతా శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ అమర్‌రహే అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా జగతాశ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి తొలిప్రధాని ఇందిరాగాంధీ అన్నారు. ఐరన్ లేడీగా పేరొంది ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహిళలు అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసారు. ఇందిరాగాంధీ మనుమడు రాహుల్‌గాంధీ భారత జోడోయాత్ర ద్వారా ప్రజాసమస్యలు తెలుసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతిరైతుకు 3 లక్షల రుపాయలు రుణమాఫీ చేస్తుందని గ్యాస్ సిలిండర్ ధర రూ.500 వరకూ తగ్గిస్తుందని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పోలవరపు అప్పలరాజు, కర్రిహేమంత్, బేకుసాయి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఓకి పంచాయితీ కార్యదర్శుల వినతి



**నక్కపల్లి, నవంబర్19, ప్రభాతవార్త:**

పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ 1 నుంచి 5 వరకు ఉన్న వారు బయోమెట్రిక్ విషయంలో సమయం వెసులుబాటు కల్పించాలని కోరుతూ ఎండిఓ దెందుకూరి సీతారామరాజుకు శనివారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ ఉదయం 7.30 నుంచి 8గంటల లోపల బయోమెట్రిక్ హాజరును నమోదు చేయాలని, లేనిపక్షంలో విధులకు హాజరుకానట్లు పరిగణిస్తామని ఉత్తర్వులు జారీచేశారని, దీనిని సవరించాలని కోరారు. ఉద్యోగులుగా మేము రోజుకు 8 గంటలు విధులు నిర్వహించి, మిగిలిన సమయం కుటుంబ సభ్యులకోసం, వ్యక్తిగత పనులకు వినియోగించుకుంటు ప్రస్తుతం మేముందరం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వహిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇతర పనులను కూడా సమయంతో పనిలేకుండా చేస్తున్నామని ఎండిఓకు మొర పెట్టుకున్నారు. ఈ సమయం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి గురై, అనారోగ్యానికి గురికావాలి వస్తుందని ఎండిఓకు ఇచ్చిన వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్యం, త్రాగునీరు, వీధి దీపాలు, అభివృద్ధి పనులు నిర్వాహణ వంటి విషయంలో పూర్తి చేయడం జరుగుతుందని, అందరు ఉద్యోగులు లాగే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేసే విధంగా బయోమెట్రిక్ అవకాశం కల్పించాలని జిల్లాకలెక్టర్ వారు ఆదేశాలను పరిశీలించాలని కోరారు. జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం ఆదేశాల మేరకు ఎండిఓ దెందుకూరి సీతారామరాజుకు శనివారం సంఘ నాయకులు పి.వి.వి.రాజశేఖర్, మజ్జి శ్రీను, వి.నర్సింహారావు, జి.నాగరాజు, ఎం.లోవరాజు, సి.హెచ్.జయప్రకాష్‌తో పాటు పలువురు కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్‌కు మీ విజ్ఞప్తిని పంపిస్తామని చెప్పారు.

## అమ్మవారికి వెండి బహుకరణ

**గాజువాక, నవంబర్ 19, ప్రభాతవార్త**



విశాఖ శ్రీశారదాపీఠంలో వేంచేసి ఉన్న శ్రీశారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు వెండి సింహాసనం (సంచారపీఠం) చేయ సంకల్పించారు. స్వామి వారి మంగళాశాసనములు అందుకున్న సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాసరావు దంపతులు శనివారం శ్రీస్వామి వారి చేతుల మీదుగా అమ్మవారికి 5కేజీల వెండి అందజేయడం జరిగింది. అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీరాజశ్యామలా



అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అమ్మవారు ఆయోరారోగ్యాలు ప్రసాదించి ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ఇవ్వాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తిరిగి రాష్ట్రంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వం రావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్టీలు వారణాసి దినేష్‌రాజ్, సువ్వాడ శ్రీదేవి, శ్రీదేవి వర్మ, పెనుమత్స అమ్మవారి ఆశీసస్సులు స్వామి ఆశీస్సులు పొందారు.

## టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిరసన

**గాజువాక, నవంబర్ 19, ప్రభాతవార్త**



ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులపై తొలగించే చర్యలు మెదలయ్యాయి. ఉక్కు సీఎస్‌డీ డిపార్టుమెంటు టౌన్ అడ్మినిస్ట్రేషన్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తగ్గించే యోచనలో ఉన్నట్లు ఇటీవల కాలంలో 50మంది నిర్వాశితులుకు ఉపాధి నుండి తొలగించే చర్యలు మొదలయ్యాయి. దీనిని మొట్టమెదటగా సారిగా శ్రామిక సంఘం టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్థానిక యాజమాన్యం ప్రైవేటు యాజమాన్యాలకు వంత పాడారు, వారితో కుమ్మక్కయ్యారని తెలుస్తోందని దీనిని శ్రామిక సంఘం ప్రతిఘటనలో ఉక్కు యాజమాన్యం కొందరు అధికారుల మెప్పు కోసం శ్రామిక సంఘం నాయకులను అణగదొక్కాలని వేదింపులకు గురిచేస్తూనే ఉన్నారని ఇది ప్రవేటు వారికి సహకరించడమే ఉక్కు కర్మాగారం ఏర్పాటు నిర్మాణం కోసం భూమిని ఇచ్చిన రైతు కుటుంబంలో మిగిలిన చిన్న ఉపాధి నుండి తొలగించే చర్యలువెంటనే ఆపాలని శ్రామిక సంఘం టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు, అధ్యక్షులు కరణం సత్యారావు, పాండురంగ జయరాజ్, ఎం.ప్రకాశ్‌యాదవ్, ఎంకె రెడ్డి, దొక్కా రమేష్, కె.వేణురెడ్డి, గొందేశి వేణురెడ్డి, బైరెడ్డి చిన్నరెడ్డి, నరసింగరావురెడ్డి, ఎం.అప్పలరెడ్డి, జి.నూక రాజు, కె.సోమేష్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించిన పందుల పెంకందారులు



### కార్పొరేటర్‌తో వాగ్వాదం

**గాజువాక, నవంబర్19, ప్రభాతవార్త**

పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డులో రోజు రోజుకూ పందుల బెడద తీవ్రమవుతుండడంతో స్థానిక ప్రజలు వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పీవీ సురేష్ దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో ఆయన శనివారం జీవీఎంసీ షూటర్‌ను పిలిపించి పందులను నివారించే పనులను చేపట్టారు. ఇంతలో పందుల పెంపకం దారులు అక్కడకు చేరుకొని సురేష్‌తో పందులను కాల్చొద్దంటూ తమకు పందుల పెంపకానికి స్థలాలు కేటాయించేంత వరుకూ వార్డుల్లోనే పందులను పెంచుతామని వాగ్వాదానికి దిగారు. దీంతో సురేష్ కూడా వెనక్కి తగ్గకుండా తమ వార్డు వార్డు ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పందుల బెడద ఉండరాదని వార్డులో ఒక్క పంది కూడా తిరగరాదని వారితో వాగ్వాదానికి దిగారు. పందుల మాఫియా సభ్యులు సుమారు 100మంది వరుకూ రావడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురై కార్పొరేటర్ సురేష్‌కు అండగా నిలిచారు.

## గాజువాక శిష్టకర్ణాల వనసమారాధన నేడు

**గాజువాక, నవంబర్19, ప్రభాతవార్త**



గాజువాక శిష్టకర్ణం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్టీల్‌ప్లాంట్ ఏరియా పాత కనితి శివాలయం ఆవరణలో కార్తీక సమారాధన వనభోజన మహోత్సవం జరుగుతుందని సంఘం అధ్యక్షులు బలివాడ సత్యారావు, కార్యదర్శి బాసంగి తిరుపతిరావు చెప్పారు. శిష్టకర్ణ బంధువులందరూ ఈ వనసమారాధనకు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కరకవలస గౌరీప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, కూర్మారావు, హరికుమార్, ఫణింద్ర, విజయలక్ష్మీ, వెంకటరమణమూర్తి, పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 7702146007, 9030030269 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## 22న జాబ్‌మేళా

**చోడవరం, నవంబరు 19, ప్రభాతవార్త**

ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయ ఆధ్వర్యంలో ఈనెల 22న అయిదు ప్రముఖ కంపెనీలతో 200 ఖాళీల భర్తీకి జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ఎంప్లాయ్‌మెంట్ జిల్లా అధికారి సుబ్బిరెడ్డి తెలిపారు. పదో తరగతి, ఇంటర్ లేక ఎనీ డిగ్రీ, ఎంబీఏ. బీటెక్, ఐటీఐ, డిప్లమా చదివి ఉద్యోగం కోసం చూస్తున్న యువతి, యువకులు ఈ జాబ్‌మేళాకు హాజరు కావచ్చన్నారు. ఎన్‌సీఎస్.జీవోవీటి.ఇన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని కంపెనీల వివరాలు లింక్ ఓపెన్ చేసుకోవచ్చన్నారు. సెలెక్ట్ అయిన యువతీ యువకులు గాజువాక పరిధిలో జాబ్ చేయాల్సి వుంటుందన్నారు. ఆసక్తి గల 18-40 సంవత్సరాల మధ్యగల యువతీ యువకులు 22న మంగళవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయానికి హాజరు కావాలని తెలియజేశారు.

## గ్రంథాలయం వద్ద ముగ్గుల పోటీలు

**గాజువాక, నవంబర్19, ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్య పాలెం గ్రంధాలయం 55వ వారోత్సవాలు సందర్భంగా వివిద పాఠశాలల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 100 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు. 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను వీక్షించారు. కార్యక్రమంలో గవర వెంకటరమణారావు, బి.కనక రాజు, గ్రామ పెద్దలు గోపిశెట్టి గోపి, అక్కిరెడ్డి శ్రీను, వరహాలరాజు, సనత్, ఈగల అప్పారావు పాల్గొన్నారు.

## గాజువాక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన నేడు

**గాజువాక, నవంబర్19, ప్రభాతవార్త**

గాజువాక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనసమారాధన నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. అగనంపూడి నుంచి స్టీల్‌ప్లాంట్ జనరల్ హాస్పటిల్‌కి వెళ్లే మార్గంలో రామాలయం ప్రాంగణంలో పిక్నిక్ జరగనుంది. పిక్నిక్‌లో కన్యకాపరమేశ్వరి అమ్మవారి పూజ, మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. లక్కీ డిప్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పరిసర ప్రాంతాలలో ఆర్యవైశ్యలు పాల్గొనాలని కోరారు.

## పల్లెల్లో హౌసింగ్ డే - సచివాలయాలు సందర్శన



**నక్కపల్లి, నవంబర్19, ప్రభాతవార్త**

గృహ నిర్మాణ దినోత్సవం సందర్భంగా మండలంలోని జానకయ్యపేట గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న గృహ నిర్మాణాలను, లేఅవుట్‌లను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ, హౌసింగ్ ఏ.ఈ రామకృష్ణ, పంచాయితీ కార్యదర్శి, ఇంజినీరింగ్ సిబ్బంది, గృహ నిర్మాణానికి సంబంధించిన వివరాలపై చర్చించారు. త్వరితగతంగా గృహ నిర్మాణాలతో పాటు రైతుభరోసా కేంద్రాన్ని పూర్తి చేయాలని ఎండిఓ ఆదేశించారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయంలో జరుగుతున్న సేవలను క్షుణ్ణంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివ్యాంగుల ఫించన్‌లకు సంబంధించి ధరఖాస్తులను పరిశీలించారు.



## డిఎల్‌పురంలో విద్యార్థులకు అవగాహనా ర్యాలీ

**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**



జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా మండలంలోని డిఎల్ పురంలో విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం వేమగిరినూకరాజు ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ఇంటింటికీ వెళ్ళి అవగాహన కల్పించి బైక్‌ర్యాలీ నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు చేసారు. ఎంఈఓ డివిడిప్రసాద్ ఏపిఎం ఉష, సర్పంచ్ కిల్లాడకృష్ణ, ఎంపిటిసి కనకారావు, చైర్మన్ ప్రసాదుల శ్రీను, కార్యదర్శి నర్సింగరావు, ఉపాధ్యాయులు ఏడిద వెంకటరమణ ఉన్నారు.

## బిఆర్‌కు ఘననివాళులు



**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**

రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు పువ్వులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని సిహెచ్‌ఎల్‌పురం గ్రామానికి వచ్చిన ఆయనకు సర్పంచ్ గీతా రాజబాబు, కర్రిరాజబాబు, చుక్కహరి, కృష్ణంరాజు, శ్రీరాములు, శ్రీనురాజు, బండేరావు, జగదీష్, చుక్కాఅప్పలరాజు, రమేష్ స్వాగతం పలికి నివాళులు అనంతరం ఎమ్మెల్యేని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు శీరంనర్సింహమూర్తి, గొర్లబాబూరావు, అల్లు రమణ, ఎరిపల్లి ముసలయ్య, మామిడి బాబ్జిలతో పాటు వెలగాబాబ్జి, ఎరిపల్లి నగేష్‌లు ఉన్నారు.

## చికిత్స పొందుతున్న చిన్నారి రాఘవని కలిసిన మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత

**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**



కిడ్నా వ్యాధితో విశాఖ కెజీహెచ్‌లో చికిత్సపొందుతున్న చిన్నారి రాఘవని టిడిపి రాష్ట్రమహిళా అధ్యక్షురాలు పోలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత ఆసుపత్రికి వెళ్ళి శుక్రవారం పరామర్శించారు. రాఘువకు అనిత ధైర్యం చెప్పిత్వరగా కోలుకోవాలని మళ్ళీ పాఠశాలకు వచ్చి చదువుకోవాలని నీకు



మేమందరం ఉన్నామని ధైర్యం చెప్పారు. అనంతరం కెజిహెచ్ సూఫర్నిడెంట్ మైధిలిని అనిత కలిసి రాఘువకు మెరుగైన వైద్యం అందించాలని మత్సకార గ్రామాల నుంచి ఇటువంటి సమస్యలు ఉన్నాయని మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేయాలని కోరారు. స్పందించిన సూఫర్నిడెంట్ జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారని అనిత చెప్పారు. ఆమెతో పాటు టిడిపి నాయకులు పిక్కికోదండరావు, గంగరాజు, దేవుడు, శివాజీ, మడతా రాంబాబు, పేర్లశ్రీనివాసరావు, బాబూరావు, వీర్రాజులు పరామర్శించారు.

## సిద్దివినాయక ఆలయ గర్భగుడి ద్వారానికి జాగుగణేష్ దంపతులు రూ. 45వేలు విరాళం



**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**

జాతీయరహదారి ప్రక్కనే అత్యంత ప్రతిష్టాత్మికంగా వీవర్సుకాలనీవద్ద నిర్మిస్తున్న సిద్దివినాయక ఆలయ నిర్మాణానికి విరాళం అందించే భక్తులు రోజురోజుకూ ముందుకు వస్తున్నారు. ఈమేరకు నక్కపల్లికి చెందిన ప్రైవేటు వైద్యుడు జాగుగణేష్ దంపతులు గర్భగుడి ద్వారానికి 45వేలు విరాళంగా ఆలయకమిటీకి అందచేసారు. గణేష్ దంపతులను ఆలయ కమిటీసభ్యులు మామిడి వరహాలబాబు, బద్రి, మహేష్, రాజబాబు, వెంకటరమణ, త్రిమూర్తులు ఉన్నారు.

## కల్వర్టు పనులకు శంకుస్థాపన

**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామసచివాలయ పరిదిలో మండలపరిషత్ నిధుల ద్వారా చేపట్టే కల్వర్టు పనులను గ్రామ ఎంపీటీసి కుంచేమధు ఆధ్వర్యంలో శంకుస్థాపనచేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు సర్పంచ్ నూకరత్నం, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పంచాయితీ కార్యదర్శి శ్రీను, ఇంజనీరింగ్ అధికారిణి బంగారుప్రశాంతి, వార్డుసభ్యులు పల్లా రాంబాబు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో చెకుముఖి మండలస్థాయి పోటీలు



**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**

జనవిజ్ఞానవేదిక ప్రతిసంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే చికుముఖి సైన్సు సంభరాలలో భాగంగా శనివారం నక్కపల్లి ఎస్సీ హాస్టల్‌నందు చెకుముఖి మండల స్థాయిపోటీలు జెవివి సమతా నాయకురాలు గంధందేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షకు నక్కపల్లి మండల పరిదిలోగల పదిస్కూళ్ళనుంచి పాఠశాల స్థాయిలో సెలక్టుఅయిన వారు రావడం జరిగింది. మండల స్థాయి నుంచి జిల్లాస్థాయికి గురుస్కూల్ నక్కపల్లి ఉద్దండపురం హైస్కూల్ అలాగే గొడ్డిచెర్లహైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థాయినుంచి వచ్చిన పిల్లలు అందరికీ సర్టిపెకెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గందందేవి మాట్లాడుతూ భవిష్యత్‌లో నక్కపల్లిలో గల అన్ని స్కూళ్ళలో అలాగే గ్రామాల్లో జనవిజ్ఞాన వేదికను తీసుకుపోవడానికి ఈ చెకుముఖి పోటీల్ని ఉపయోగించుకుంటామని అలాగే నక్కపల్లిలో గల ప్రతిగ్రామంలో మూడనమ్మకాలపై అవగాహనా సదస్సులు భవిష్యత్‌లో నిర్వహిస్థామని దానికి విద్యార్థులు అలాగే టీచర్లు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నక్కపల్లి జెవివి మండల కార్యదర్శి గందం అరవింద్, జిల్లానాయకులు పేకేటిఅరుణ్, మండల నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీకి ఘననివాళులు

**నక్కపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త**



స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105 జయంతి సందర్భంగా పాయకరావుపేట నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. నియోజకవర్గ నాయకులు జోడో యాత్ర కోఆర్డినేటర బూర్తి ఏసు ఆధ్వర్యంలో ఎస్.రాయవరం మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పేదలను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను దేశంకోసం ఇందిరా గాంధీ చేసిన సేవలను వివరించారు. ఆయా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసాదుల సత్యనారాయణ, ఉమ్ముడి గోవిందు, దళిత నాయకులు ముక్కా చంద్రరావు, రాపాక సత్యనారాయణలు పాల్గొనగా, పీసీసీ అధ్యక్షులు శైలజానాథ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.

## సమస్యలు పట్టించుకోవడం లేదు

### మండల సమావేశంలో మహిళా ప్రతినిధులు

**పాయకరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త**

పాయకరావుపేట మండలపరిషత్ సర్వసభ్యసమావేశం శనివారం ఎంపిపి ఇసరపు పార్వతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సమస్యలపై ప్రజాప్రతినిదులు అధికారులను నిలదీసారు. నాడునేడు కార్యక్రమం క్రింద కేంద్రప్రభుత్వపాఠశాలలలో జరుగుతున్న పనులపై అసంతృప్తి వ్యక్తంచేసారు. అదేవిధంగా అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీటీసి రమాకుమారి, కశింకోటసత్తిబాబు అధికారులపై అసహనం వ్యక్తంచేసారు. ప్రభుత్వం ద్వారా నిర్మించుకుంటున్న ఇళ్ళకు సైతం గ్రావెల్ త్రోలుకునేందుకు అనుమతులు ఇవ్వడం లేదని కొంతమంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేసారు. కనీసం జగనన్న కోలనీలకైనా గ్రావెల్ త్రోలుకునేందుకు అనుమతులు ఇవ్వాలని హౌసింగ్ ఎఇని కోరారు. సెక్రటరీలు అందుబాటులో ఉండటం లేదని ఒక్కొక్క సెక్రటరీ నాలుగైదు గ్రామాలకు ఇన్‌చార్జులుగా నియమిస్తున్నారని దీనివల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిదులు అన్నారు. సమావేశంలో జెడ్పీటిసి లంకసూరిబాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అధికారులు చొరవచూపాలని సమస్యలు పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతుందని ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెడుతుందని అవన్నీ ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇసరపుపార్వతి, ఎంపీడీఓ సాంబశివరావు, వైస్ ఎంపిపి ధనిశెట్టి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల సమస్యలను సృష్టించేందుకే చంద్రబాబు పర్యటనలు

### - ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు వెల్లడి

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాయలసీమకు వెళ్లి అక్కడ యువకులను, ప్రజలను బెదిరించడం చంద్రబాబు అహంకార ధోరణికి నిదర్శనమని, సొంతపుత్రుడు, దత్త పుత్రుడు, తోకపార్టీల వల్ల ఉపయోగంలేదని ఇప్పుడు రెచ్చ గొట్టే చర్యలకు ప్రయత్నిస్తున్నాడని బహిరంగ సభలు ద్వారా కులాలను ప్రస్తావించడం సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయ్యాలని కోరడం చంద్రబాబు దిగజారుడు విధానాలకు నిదర్శనమని అన్నారు. విశాఖ గర్జన ద్వారా లక్షల మంది ఉత్తరాంధ్ర ప్రజలు తమ ఆకాంక్షను చెప్పారని ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ను ముక్త కంఠంతో స్వాగతించారని అన్నారు. 14 సంవత్సరాలు నువ్వు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఎప్పుడైనా సామాజిక న్యాయం పాటించావ, మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలని భావించకుండా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం పరిచి ఒక కుల అహంకారంతో నీబంధువులు నీతొత్తులు, నిన్ను వెనుకనుంచి నడిపించే కొంతమంది వ్యక్తులు ఆస్తులు సంరక్షపనే ధ్యేయంగా పనిచేసి అమరావతిని రాజధాని చేశావని అన్నారు. చంద్రబాబు నాయుడు ఇదే విధంగా వ్యవహరిస్తే ఇదే విధంగా ప్రజలను కించపరిస్తే ప్రాంతాల మధ్య కులాలు మధ్య చిచ్చులు పెట్టాలని ప్రయత్నిస్తే రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అభ్యర్థులు దొరకడం కష్టమని అన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, వి ప్రసాద్, డైరెక్టర్ నూకరాజు, సీనియర్ నాయకులు కెవి బాబా,బలిరెడ్డి గోవింద్, వసంత అప్పారావు, బొడ్డేటి కిరణ్, జక్కంపూడి సత్యానారాయణ, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరాపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

### యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు



యలమంచిలి, నవంబర్ 19,ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ 22వ వార్డు కొక్కిరాపల్లి సచివాలయంలో అగ్రహారం కొక్కిరాపల్లి గ్రామాలలో యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ళ పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ది గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించిన మంత్రి నాగార్జున

ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త



స్థానిక 13 వార్డు పరిధిలోగల శ్రీకృష్ణా పురంలోగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు మేరుగ నాగార్జున శనివారం సందర్శించారు. పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి, పాఠశాల ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాఠశాల లోటుపాటుల గురించి అడిగితెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులు గీసిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించి, విద్యార్థుల గీసిన బొమ్మలనను చూసి ఆనందించారు. అదే విధంగా గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన ఎగ్జిబిషన్ కూడా తిలకించి, సంతృప్తిని వ్యక్తపరిచారు. తొమ్మిదోవ తరగతి చదువుతున్న వి. వేణుగోపాల్ విద్యార్థి గీసిన మంత్రివర్యుల ఫోటో ఆయనకు బహూకరించుటలో ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాటు సహపంక్తి భోజనం చేసి భోజనము రుచి, నాణ్యత, పరిసరాలు పరిశీలించారు. కెఎల్‌వైఈఎస్ డిస్కవరీ డే ప్రోగ్రామ్‌కు ఎంపికైనా నటువంటి నలుగురి విద్యార్థులకు అభినందించారు. కోకో అండర్ 17 విభాగములో రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికైన అఖిల్ 10వ తరగతి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ విశాఖ, అనకాపల్లి జిల్లాల సమన్వయకర్త, సంభాన రూపవతి సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ బి.వి. రమణమూర్తి, వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, సాంఘిక సంక్షేమ అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి. మేరీ ఫ్లోరెన్స్, పేరెంట్స్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్లు నిర్మాణాల వేగంగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి -సమస్యలు ఏమైనా ఉంటే తక్షణం పరిష్కరించాలి

అనకాపల్లి, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల కాలనీలు కార్యక్రమంలో ఇళ్ళు నిర్మాణం వేగంగా పూర్తి కావలని కార్యక్రమంలో ఇళ్ళ నిర్మాణం వేగంగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారాలను ఆదేశించారు. ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల అనుసరించి ఆయన శనివారం బుచ్చయ్యపేట మండలం గుండెరెంపూడి పెదమదిన గ్రామలలో ఇళ్ళు నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణాలలో తలెత్తిన సమస్యలను మండల ప్రత్యేక అధికారులు తక్షణం పరిస్కరించాలన్నారు. అవసరమైతే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. ఇళ్ల నిర్మాణాలు కంటుపడితే సహించేది లేదన్నారు. ఇళ్ళు నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి శనివారం మండల ప్రత్యేక అధికారి తహశీల్దార్ ఎంపీడీవో గృహ నిర్మాణ అర్డబ్ల్యూ ఎస్ ఇంజనీర్లు మండలంలో 4 లేదా 5 కాలనీలను సందర్శించి సమస్యలు గుర్తించి పరిష్కారించాలన్నారు. అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి శిరీష, రాణి, తాసిల్దార్ అంబేద్కర్ ఎంపీడీవో సువర్ణ రాజు, హౌసింగ్ ఏఈ గోపీనాథ్ అర్డబ్యూల ఎస్ జే ఈ హరీష్, స్థానిక నాయకులు నాగేశ్వరరావు, అచ్చియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో ఆస్పత్రిలో విక్టోరియస్ వనితలు

### కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్



ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త

క్యాన్సర్‌ను జయించిన వనితల వీరగాధల్ని వివరించేందుకు అపోలో ఆస్పత్రి నిర్వాహాకులు ఓ గొప్ప కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హారివెంకటకుమారి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వీరగాధల ద్వారా మరింత మందికి ఆత్మవిశ్వాసం, ధైర్యం, నమ్మకం కలుగుతుందన్నారు. ప్రపంచంలో మూడో ప్రాణాంతక వ్యాధిగా పేరొందిన కేన్సర్ పై ఇప్పటికే అనేక దేశాలు పోరాటం ప్రారంభించాయని, భారత్‌లో సుమారు 20లక్షల మంది అందు లోనూ అధికంగా యువత ఈ క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. అందుకే విక్టోరియస్ వనితల పేరిట ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం మహిళలకు మరింత హామీ లభించిందన్నారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు క్యాన్సర్ స్రీ క్రనింగ్ పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని, ప్రతి ఇంట్లో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అపోలో సీఓఓ డా॥ జె. రామచంద్ర మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ఒక మరుపురాని కావ్యంలా ఎప్పటికీ పేషంట్లకు గుర్తుండే విధంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, తొలి దశలో క్యాన్సర్ గుర్తిస్తే దాన్ని పూర్తిగా నివారించవచ్చని, ప్రజలందరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ప్రొఫెసర్ శాంతమ్మ, క్యాన్సర్ వైద్యనిపుణులు డా॥ సుమన్ దాస్, డా॥ ప్రవీణ్ అడుసుమిల్లి, డా॥ రమేష్ అలమూరి, డా॥ జయశ్రీ కూన, డా॥ హేమంత్ వర్మ తదితరులు సందేశాన్ని వివరించారు.

## 2024లో చంద్రబాబుకే కాదు టిడిపికి చివరి ఎన్నికలే

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ



అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికలు చంద్రబాబుకే కాదు.. తెలుగుదేశం పార్టీకి చివరి ఎన్నికలు అవుతాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. శనివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ 2024 ఎన్నికలు తనకు చివరి ఎన్నికల చంద్రబాబునాయుడు ప్రకటించడం వల్ల ఎవరికి నష్టమని ప్రశ్నించారు. 2019లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉండకపోతే అవే ఆ పార్టీకి చంద్రబాబుకి ఆఖరి ఎన్నికలు అయిఉండేవని అమర్నాధ్ అన్నారు. 2024 ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాల్లోను, 25 లోక్ సభ సీట్లలోనూ తెలుగుదేశం పార్టీ పోటీ చేయగలిగే సత్తా ఉందా అని అమర్నాధ్ ప్రశ్నించారు. తనకు 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని పదేపదే డబ్బా కొట్టుకుంటున్న చంద్రబాబు నాయుడు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రానికి ఏం మేలు చేసారని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కనీసం గుంటూరు విజయవాడ నగరాలను కూడా అభివృద్ధి చేసేయలేకపోయారని, కేవలం ఆయన ఆయన, అనుయాయుల భూములు ఉన్న అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసుకోవాన్న దిశగా తన పాలన కొనసాగించారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో ఉత్తరాంధ్ర రాయలసీమ కూడా అభివీద్ది చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారని దానిని అడ్డుకునేందుకు చంద్రబాబు నాయుడు రకరకాల కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబునాయుడు రాయలసీమ పర్యటనలో చేసిన వాఖ్యలను ప్రభుత్వము రాష్ట్ర ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. రాయలసీమకు హైకోర్టు ఇస్తామంటే వద్దంటూ అడ్డుపడుతున్న చంద్రబాబు నాయుడుని ఏమనుకోవాలని ఆయన ప్రశ్నించారు. రాయలసీమలో పుట్టి, పెరిగిన చంద్రబాబు ఆ ప్రాంత అభివృద్ధికి ఏమి చేయకపోగా అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన తమ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన వాఖ్యానించారు. రాయలసీమ పర్యటనలో చంద్రబాబు నాయుడు మాటలు చూస్తువుంటే ఆలోచనలతో మాట్లాడుతన్నారో అక్కసుతో మాట్లాడుతున్నారో అర్ధం కావటం లేదని అమర్నాధ్ అన్నారు. నిరసన తెలపడానికి వచ్చిన వారిని బట్టలు ఊడదీసి కొట్టమని చంద్రబాబు తన కార్యకర్తలకు చెప్పటం ఆయన ఆహంకారానికి అర్ధంపడుతుందని వాఖ్యానించారు. మీకు చెప్పు చూపించాలని ఉంది అంటూ ఆయన అధికార పార్టీ నాయులకు ఉద్దేశించి మాట్లాడటం చూస్తే ఆయన ఫ్రస్టేషన్లో ఉన్నట్టు అర్థం అవుతుందని అన్నారు చంద్రబాబు ఆయన పార్ట్నర్‌తో కలిసి చేస్తున్న అసందర్భ వాఖ్యలను రాయలసీమ ప్రజలే తప్పు పడుతున్నారని ఆయన తన పద్ధతి మార్చుకోకపోతే భారీ మూల్యం చెల్లించకోవలసి వస్తుందని అమర్నాధ్ హెచ్చరించారు.

## రాంబిల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి భవనం ప్రారంభం

### - యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం రాంబిల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చే సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని యలమంచిలి శాసన సభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతమ్మ, మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాంబిల్లి మండలం, పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఆసుపత్రిలో వైద్య సేవలను ఉపయోగించాలని 24 గంటలు డాక్టర్లు మీకు అందుబాటులో ఉంటారని ఈ ఆసుపత్రిలో ఎటువంటి చిన్న సమస్య వచ్చినా తక్షణమే తనకు ఫోన్ ద్వారా తెలియజేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రేడియాలజిస్ట్‌లకు శిక్షణలో ప్రపంచ రికార్డు

### ఐఆర్ఐఎ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాద్

రుషికొండ నవంబర్ 19, ప్రభాతవార్త



వైద్య రంగంలో రేడియాలజీకి సంబంధించి నూతన సాంకేతిక పరిజ్ఞానం రేడియాలజీ పరీక్షా విధానాలపై దేశంలోని రేడియాలజిస్ట్‌లకు గత రెండు సంవత్సరాలుగా నిర్విరామంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఇండియన్ రేడియోలాజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్ఐఎ) ప్రపంచ రికార్డు నెలకొల్పిందని అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డా.వి ఎన్ వరప్రసాద్ తొలిసారిగా విశాఖలో రాయల కాలేజ్ ఆఫ్ రేడియోలజిస్ట్‌కు చెందిన యుకవ నిపుణులతో గీతం జీమ్స్‌ర్‌లో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల పర్యవేక్షణకు విశాఖ వచ్చిన ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో పలు ఆసక్తి కర అంశాలను వెల్లడించారు. వైద్యకళాశాలలు భౌగోళికంగా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఉండటంతో వైద్య విజ్ఞానం పొందడంలో విద్యార్థులు మధ్య తారతమ్యాలు ఉంటున్నాయని తెలిపారు. ఈలోటును పూడ్చడానికి ప్రపంచ దేశాలలోని రేడియోలజీ నిపుణులతో దేశంలో వైద్య విశ్వవిద్యాలయాలలో రేడియాలజీ కోర్సు అభ్యసించేవారికి ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇవ్వడంతో పాటు పరీక్షలను సహితం నిర్వహించామని ఆయన వెల్లడించారు. ఈ ప్రయత్నంప్రపంచ వైద్య విజ్ఞాన రంగంలోని ఏ మెడికల్ అసోసియేషన్ చేయలేదని ఇదే ప్రధమని రికార్డు నెలకొల్పిందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలకు తాము పూర్తిగా వ్యతిరేకమని దీనికి సంబందించిన చట్టాలపై రేడియాలజిస్ట్ లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రేడియో డయాగ్నసిస్‌లో న్యూరోరేడియాలజి, కార్డియో రేడియాలజి వంటి అంశాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి ఆయా నిపుణులు సహకారంతో పండుగుల సెలవు దినాలలో సహితం వరుస శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. రేడియో డయాగ్నసిస్ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కారణంగా కేన్సర్ వంటి మహమ్మారి బారిన పడుతున్న వారికి టార్గెటెడ్ థెరఫీ అందుబాటులోకివస్తోందని ఆయన తెలిపారు. శరీరంలో కేన్సర్ కణాలను మాత్రమే టార్గెట్ చేస్తూ యేడియేషన్ చికిత్స ఇవ్వడం వల్ల రోగుల ఆయుప్రమాణం పెరుగుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిమ్స్‌ర్ రేడియోలజి విభాగం అధిపతి డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎంఆడ్‌హెచ్‌ఓ కార్యాలయంలో నియామకాలు జరుపుటలేదు

### -నకిలీ ప్రకటనలు నమ్మవద్దు : డిఎంఅండ్‌హెచ్‌ఓ ఎ.హేమంత్

అనకాపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

తమ కార్యాలయం ద్వారా అనకాపల్లి జిల్లాలో ఎటువంటి నియామకాలు జరుపుట లేదని వెబ్ సైట్ లలో వచ్చే నకిలీ ప్రకటనలు నమ్మి మోసపోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ హేమంత్ తెలిపారు. దీనికి సంబందించి వివరాలు తెలియజేస్తూ హెచ్‌టిటిపిఎస్://రాజ్‌ఓబ్‌ప్రాటల్.ఇన్/ అనే వెబ్ సైట్‌లో డిఎంహెచ్‌ఓ–అనకాపల్లి–రిక్రూట్‌మెంట్–జిఎన్‌ఎం–ఏఎన్‌ఎం–నర్సింగ్–జాబ్స్ అనే ప్రకటనలకు మోసపోరాదని చూసినవారు వెంటనే తమకు తెలియజేయాలని ఆయన కోరారు.

## పండగ వాతావరణంలో గడప గడపకు మన ప్రభుత్వం

### ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అరకులోయ, నవంబర్ 19, ప్రభాతవార్త:



అరకులోయ నియోజక వర్గం పరిదిలో జరుగుతున్న గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం పండగ వాతావరణంలో జరగు తుందని అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు గ్రామాల్లో విశేష స్పందన లభిస్తుందన్నారు. పండగ వాతావరణంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యాక్రమం జరుగుతుందని స్పష్టం చేసారు. ఎక్కడికి వెళ్ళినా గిరిజనులు సాధర స్వాగతాలు పలుకుతూ కార్యక్రమంకు బ్రహ్మరధం పడుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాలకు వెళ్తున్న తమకు గ్రామస్థులు స్వాగతం పలుకుతూ ప్రభుత్వ పధకాలు తమకందరికి అందుతున్నాయని ఆనందంగా చెబుతున్నారన్నారు. ప్రతి ఆదివాసీ పల్లెల్లో గిరిజనులు ఎంతో సంతోషంగా ఉన్నారని, సిఎం జగన్మోహన్ రెడ్డి కి జైజై లు పలుకుతున్నారని తెలిపారు. నక్సల్స్ ప్రభావిత గ్రామాల్లో కూడా గడప గడప కు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నారని తెలియజేసారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విధ్యకు పెద్దపీట వేసారని, అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, అలాగే వైద్యం అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలియజేసారు. ఆదివాసీల పక్షపాతి సిఎం జగన్మోహన్ రెడ్డి అని, వైసీపీ పాలనలో గిరిజన గ్రామాలు ప్రగతి బాట పడతున్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని ఎమ్మెల్యే చెప్పారు. చంద్రబాబు నాయుడిది కుటిల బుద్దని, గిరిజనుల ద్రోహి అని ఆయన విమర్శించారు. చంద్రబాబు హయంలో అన్నీ సమస్యలే దర్శనమిచ్చాయని చెప్పారు. శనివారం నియోజకవర్గం పరిదిలోని డుంబ్రిగుడ మండలం లోగిలి గ్రామంలో గడప గడప కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో వైకాపా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ రంజిత్ కుమార్, అరకు నియోజకవర్గం కన్వీనర్ నర్సింగరావు, కో కన్వీనర్ కిరణ్, పాల్ కుమార్, మార్కెటింగ్ యార్డ్ సభ్యులు గురు, నర్సింగ్, నగేష్ పాల్గొన్నారు.

## గడప గడపకు వెళ్లడం ద్వారా పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం

### -రాష్ట్ర డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

అనకాపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



మామిడిపల్లి సచివాలయం పరిధిలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు 3.50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేయడం జరిగిందని, ఇంకా కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతూ పూర్తి దశలో ఉన్నాయని తెలియజేస్తూ ఇంకా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అత్యవసరంగా గ్రామపంచాయితీ అభివృద్ధి పనులు కొరకు మరో ఇరవై లక్షల రూపాయలు, జల జీవన మిసన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించుటకు సుమారు 95 లక్షలు రూపాయలు నిధులు మంజూరుచేసి తక్షణం పనులు జరిపించడానికి సంబంధిత అధికార్లుకు అదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం చూపుతామని ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు పరిపాలన సౌలభ్యం అందించడమే ధ్యేయంగా ప్రణాళికా పెట్టుకొని తగిన భరోసా కల్పిస్తూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పింఛను పెంపుతో వృద్ధ దంపతుల సమస్య పరిష్కారం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



వృద్దాప్యంలో ఉన్న దంపతుల మధ్య కలహాలను మంత్రి ముత్యాలనాయుడు పరిష్కరించారు. ఎంతోకాలం నుంచి పింఛను విషయమై ఇరువురి దంపతుల మధ్య ఆర్థిక సర్దుబాటు సరిగా లేనందున ఒకరిని ఒకరు దూషించుకుంటున్నారు. గడప గడపకు వెళ్ళిన సమయంలో మంత్రి వీరి సమస్యను తెలుసుకుని ఇప్పుడు ఇస్తున్న 2,500 రూపాయలకు మరో 250 రూపాయలు పింఛను పెంచుతున్నామని వారికి తెలపగా వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ వయస్సులో ఇరువురు ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని తెలియజేసి వారి మధ్య సఖ్యతను కుదిర్చారు. గ్రామస్తుల సమక్షంలో సమస్యను సద్దుమణిగించినా మంత్రిని గ్రామస్తులు అభినందించారు.



## ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం చిత్ర యూనిట్ ప్రమోషన్ సందడి

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం చిత్రం ద్వారా అడవుల్లో నివసించే గిరిజన ప్రజలు సరైన వసతులు లేక పడుతున్న ఇబ్బందులను కళ్ళకు కట్టినట్టు చూపామని చిత్ర హీరో అల్లరి నరేష్ చెప్పారు. ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం చిత్ర యూనిట్ ప్రమోషన్‌లో భాగంగా నగరంలో హోటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ నేపధ్యంలో హీరో మాట్లాడుతూ ఇదే నాంది చిత్రం తర్వాత అంతటి గొప్ప క్యారెక్టర్ ఈ సినిమాలో చేశామన్నారు. ఈ చిత్రం 56 రోజుల్లో షూటింగ్ పూర్తి చేశామని ఈ చిత్రానికి ఏఆర్ మోహన్ దర్శకత్వం వహించగా రాజేష్ దండ నిర్మాతగా వ్యవహరించారు అన్నారు. ఈ చిత్రం నవంబర్ 25న చిత్రం విడుదలవుతుందని తప్పనిసరిగా విజయవంతం చేయాలని కోరారు. తన తండ్రి ఈవీవీ సత్యనారాయణ అత్యద్భుతమైన హాస్యభరితమైన చిత్రాలు తీశారని ఆ ఒక్కటి అడక్కు చిత్రం కొత్త కాన్సెప్ట్‌తో భవిష్యత్తులో తీయాలని ఆలోచన ఉన్నదన్నారు. తదుపరి ఉగ్రం చిత్రంలో నటించనున్నట్లు చెప్పారు. హాస్యనటుడు ప్రవీణ్ మాట్లాడుతూ ఈ చిత్రం సందేశాత్మకంగా అందర్ని ఆలోచింపచేసే విధంగా ఉంటుందన్నారు. నటుడు కుమ్మన (రమణ) మాట్లాడుతూ ఇందులో పెద్ద అనే క్యారెక్టర్ చేశామని సరిలేరు నీకెవ్వరు తర్వాత అంతటి గొప్ప క్యారెక్టర్ ఇందులో తనకు దక్కింది అన్నారు. ఈ సమావేశంలో నటుడు శ్రీతేజ పాల్గొని మాట్లాడారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలి

### కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ ఉప్పు కృష్ణమోహన్

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలని కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్, పూర్వవిద్యార్థి ముఖ్యఅతిధిగా హాజరైన ఉప్పు కృష్ణమోహన్ పేర్కొన్నారు. శనివారం కోటక్ స్కూల్ 60 సంవత్సరాల డైమండ్ జూబ్లీ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇదే స్కూల్లో తాను విద్యాభ్యసం చేసి ఉన్నత స్థాయికి ఎదిగానన్నారు. గౌరవ అతిధి, ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో జనరల్ మేనేజర్ రెవరెండ్ బి సురేష్‌బాబు మాట్లాడుతూ క్రమశిక్షణ గల విద్యతో ఉన్నత శిఖరాలు ఆధిరోహించవచ్చునన్నారు. ప్రత్యేక అతిధి జాకబ్ కర్మాజిత్ రెవరెండ్ మల్లెల జాజిలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాడెంట్ జెఎల్ రవికుమార్, విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ సబిన్ సెబిస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెసిడెన్షియల్ స్కూల్ వార్షికోత్సవ సంబరాలు



విశాఖపట్నం, నవంబర్ 19 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో సంభవించిన కోవిడ్ మహమ్మారి సవాళ్లను ఎదుర్కొని ఇప్పుడిప్పుడే సాధారణ జీవన సరళి ఆరంభమై సంతోషకరమైన రోజులు మళ్లీ తిరిగి వచ్చినందుకు విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రెసిడెన్షియల్ స్కూల్ వారికోత్సవ వేడుకలు పనాస్ 2022 శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మన సమాజంలో ఎదురవుతున్న ప్రస్తుత సమస్యలను ప్రతిబింబించు మనోభావాలు, కలలు సందేశాలను ఈ వార్సికోత్సవ వేదికపై విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన విశ్వాసం, శాంతి, అహింస ఇతివృత్తంతో సందేశాత్మక స్కిట్స్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఈ వార్సికోత్సవ సంబరాలకు ముఖ్య అతిదిగా వైస్ కమాండర్ హేమంత ఖత్రి (రిటైర్డ్), చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ హిందుస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్, ఎల్.చంద్రకళ జిల్లా విద్యాశాఖాదికారి, పాఠశాల అధ్యక్షులు, వ్యవస్థాపకులు డి.ఎస్. ఆనంద్, కార్యదర్శి ఐ.ఆనంద్, జయశ్రీ హతంగడి, డిఆర్‌యం అనూప్‌కుమార్ సత్పత్తి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎంవిపికాలనీ, సింధియా, పెందుర్తి, ములగాడ, స్టీల్‌ప్లాంట్, ఎన్ఏడి, కె.కోటపాడు, రావికమతం, దేవరాపల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-11-2022 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9848306312

## మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత : సర్పంచ్ దురియా

చింతపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త



తమ ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని అంతర్ల గ్రామంలో సుమారు రూ.4 లక్షలతో సిమెంట్ రహదారిని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన గడపగడప కార్యక్రమంలో భాగంగా పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడప కార్యక్రమంలో తమ గ్రామానికి రహదారి మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారన్నారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లాలన్నారు. ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న పెద్ద అంతర్ల గ్రామంలో సిమ్మెంట్ రహదారి మంజూరు చేయించారన్నారు. ఎంపీటీసీ చింతపల్లి-1 దాసరి పద్మ, ఎంపీటీసీ చింతపల్లి-2 చిందాడ జయలక్ష్మి, కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి (బిబిసి), మండల మైనార్టీ అధ్యక్షుడు పెదనాగురు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యమే లక్ష్యం : జెడ్పీటీసీ


చింతపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త



మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని జెడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. శనివారం కొత్తపాలెం పంచాయతీ కప్పల గ్రామంలో రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం, డోలీ మోతలు లేకుండా అంబులెన్సులు వెళ్లడానికి వీలుగా ప్రతి గ్రామానికి రహదారులు నిర్మిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. రహ దారుల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా రహదారులు తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనగల స్వామి రత్నం, వైస్ ఎంపీపీ శారద, వైస్ వైఎస్ఆర్పి నాయకులు బెన్ని బాబు ఎర్ర బొమ్మల సర్పంచ్ లోతా పండయ్యతదితరులు పాల్గొన్నారు.

## జలపాతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

అనంతగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త



ప్రముఖ జలపాత పర్యాటక ప్రాంతాలైన కటికి తడిగూడ మర్దగూడ కాశీపట్నం సరియా జలపాతలలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాలతో అరకులోయ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జిడి బాబు అనంతగిరి సబ్ ఇన్స్‌పెక్టర్ కరక రాము హెచ్చరిక బోర్డులు ఏర్పాట్లు చేసి పోలీస్ స్టేషన్ సిబ్బందిని పంచాయితీల పరిధిలో ఉన్న మహిళ పోలీస్ వాలంటరీ విఆర్‌వోలను విధులలో పెట్టి ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టారు. సరియా జలపాతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానికుల సహాయంతో బండ రాళ్లు బ్లాస్టింగ్ చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టారు. ఎస్ఐ రాము మాట్లాడుతూ సరియా జలపాతంలో తరచూ జరిగే ప్రమాదాల వలన ఐదు సంవత్సరాల వ్యవధిలో 24 మంది జలపాతంలో మునిగి మృతి చెందారని తెలిపారు. జలపాతంలో పర్యాటకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ మాధవి, ఆర్ఐ లక్ష్మీకాంత్ సర్వేయర్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సత్యసాయి జన్మదిన వేడుకలు



మాడుగుల నవంబర్ 19 ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా 97వ జన్మదిన వేడుకలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 23 తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహి స్తారు. మాడుగుల మాదమాంబ కాలనీలో గల సత్య సాయి మందిరంలో సాయి సేవసమితి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. శనివారం తెల్లవారు జామున నగర సంకీర్తనతో ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వాసవి వనిత క్లబ్ వారిచే వాసవి పారాయణం ఇతర పారాయణ కార్యక్రమాలు నిర్వహించి, రాత్రి సాయి నామ సంకీర్తన చేపట్టడం జరుగుతుందని సాయి సేవ సమితి తెలిపింది.

## ఎస్సీ హాస్టల్లో సమస్యలు పరిష్కరించండి

చోడవరం నవంబర్ 19 ప్రభాతవార్త



చోడవరంలో గల ఎస్సీ కాలేజీ హాస్టల్లో నెలకున్న సమస్యల పరిష్కారం కోసం పిడిఎస్ఓ ఆధ్వర్యంలో శనివారం అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అజయ్‌బాబుని కలిసి విద్యార్థుల సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు త్వరలోనే హాస్టల్నీ పర్యవేక్షించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. వసతి గృహంలో సరేనా త్రాగునీటి సదుపాయం లేదనీ, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేదని, రుచికరమైన ఆహారం సక్రమంగా అందించడం లేదని, కాలువ సమస్య మూలంగా హాస్టల్ పరిసరాలలో దోమల బాధ ఎక్కువగా ఉందని, కనీసం దోమ తెరలు కూడా లేవని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే ఫ్యాన్లు, లైట్లు కొరత ఉందనీ, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ హాస్టల్ల బిల్లులను విడుదల చేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ జిల్లా నాయకులు ఎస్.రుద్రి, హాస్టల్ విద్యార్థులు కార్తీక్ శ్యామ్, కుమార్, లక్ష్మణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ.60 లక్షలు మంజూరు : ఓఎస్‌డిఎం పోలీనాయుడు



మాడుగుల నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున ప్రభుత్వం కేటాయిస్తుంది. దానిలో భాగంగానే ఇటీవలే మాడుగుల పంచాయతీలో గల మూడు సచివాలయం పరిధిలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా మూడు సచివాలయం పరిధిలో అవసరమైన కాలువలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.60 లక్షలు మంజూరు చేశారు. అయితే తాజాగా ఇందుకు సంబంధించిన పనులు ఆయా సచివాలయాలు గుర్తించడంతో ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శనివారం ఓఎస్డిఎం పోలినాయుడు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించి గుర్తించిన పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గుర్తించిన పనులను పరిశీలించడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామ పంచాయితీ మాత్రం ముందుగా అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ శ్రీనివాస రావు కార్యదర్శి సిహెచ్ నాయుడు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రేపటి తరానికి మార్గదర్శనం చూపిస్తూ సీఎం జగన్

మాడుగుల నవంబర్ 19 ప్రభాతవార్త



దద్దమ్మలు సన్నాసులు టీడీపీలోనే ఉన్నారు కాబట్టే ఆ పార్టీ అంతానికి వచ్చేసిందనీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం దేవరపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు టిడిపికి ఆఖరివి అని చంద్రబాబు చెప్పకనే చెప్తున్నాడనీ, పార్టీ క్యాడర్ కూడా ఇదే భావనలో ఉన్నారని మంత్రి ముత్యాలనాయుడు అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అనగానే పెయిడ్ ఆర్టిస్టుల చేత నాటకాలు ఆడిస్తున్న ఘనత చంద్రబాబుదేనని మండిపడ్డారు. అందుకే అడుగడుగునా గుడ్ బై బాబు, గో బ్యాక్ బాబు అంటున్నారని చంద్రబాబు మాటలు వింటుంటే మతిస్థిమితం లేని వ్యక్తి మాట్లాడేవిగా ఉన్నాయన్నారు. చంద్రబాబు మానసిక పతిస్థితికి లోకేష్ లాంటి వ్యక్తి పుట్టటమే కారణమని అందుకే కుటుంబ సభ్యులు త్వరగా మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన సూచన చేశారు. చంద్రబాబుకి తెదేపా పార్టీ మనుగడ ఉండదని భయం పట్టుకుందని చమత్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జెడ్పిటిసి క్రిసత్యం, మండల పార్టీ అధ్యక్షుడు బూరే బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భారత -చైనా ప్రజల మైత్రి వర్ధిల్లాలి



మాధవధార, నవంబర్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల భారత-చైనా మిత్ర మండలి సంయుక్త రాష్ట్ర మహాసభలు 20 నవంబర్ ఆదివారం ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 5గం. వరకు విశాఖపట్నం మాధవధారలోని జీవీఎంసీ మాధవస్వామి కళ్యాణ మండపంలోని డా.ద్వారకానాథ్ కోట్నీస్ మైత్రీ ఉద్యమ వేదికపై జరుగుతాయని ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్‌శాఖ అధ్యక్షులు జి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. భారత-చైనా ప్రజల మధ్య మైత్రి ఆవశ్యకత గురించి రెండు దేశాల ప్రజలను మధ్య మైత్రికి గల అవరోధాల గురించి వాటిని అధిగమించాల్సిన అవసరం గురించి వక్తలు ఉపన్యాసిస్తారు. ఈ మహాసభల్లో భారత చైనా మిత్రమండలి జాతీయ ప్రధాన కార్యదర్శి డా.ఎం.మోహన్‌రెడ్డి, తెలంగాణాలో సహాయ కార్యదర్శి డా.ఎస్.జతిన్‌కుమార్, ప్రముఖ ఆర్థిక శాస్త్ర నిపుణులు, డి.పాపారావు, సీనియర్ జర్నలిస్ట్ నడింపల్లి సీతారామరాజు తదితరులు ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుంచి హాజరైన మిత్రమండలి ప్రతినిధులు నివేదికలు, తీర్మానాలపై చర్చించి సంస్థ భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందిస్తారు. మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.ఎస్.నాయుడు విజ్ఞప్తి చేశారు.

## సొలభం ఎంపీటీసీతో సహా వందమంది టిడిపి నుంచి వైసీపీలో చేరిక

### వైసిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

జి.మాడుగుల, నవంబర్ 19 ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌కి రోజురోజుకు ఆదరణ పెరుగుతోంది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పనుల పట్ల ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. తాజాగా జి.మాడుగుల మండలం సొలభం ఎంపిటీసీ కూడా చిన్నారావుతో సహా మరో వంద మంది ఆయన అనుచరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధురమామిడి, ఎగువ రచ్చపల్లి తదితర గ్రామాల నుంచి టీడీపీకి చెందినటువంటి నాయకులు కార్యకర్తలు, చిన్నరావు అనుచరులు వైఎస్ఆర్సిపిలో చేరారు. అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సంయుక్తంగా వీరికి వైఎస్సార్ కాంగ్రెస్ కండువాలు వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలన పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## మధ్యవర్తిత్వం లేని పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్ : ఎమ్మెల్యే కొట్టగుళ్లి



జి.మాడుగుల, నవంబర్ 19 ప్రభాతవార్త

పాలనలోని నిబద్ధత, జవాబుదారీతనం తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పాడేరు శాసనసభ్యులు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే మధ్యవర్తిత్వం లేని పాలనను తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి జగన్ అని ఆమె పేర్కొన్నారు. సొలభం గ్రామ సచివాలయం-2 పరిధిలో మధురమామిడి, రీమల, ఎగువ రచ్చపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి పాడేరు శాసనసభ్యులు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 117 గడపలను ఇరువురు సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ ఇతర పథకాలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకమైన పాలన ఈ ప్రభుత్వంలోనే సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు తలుపు తట్టి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ దేనిని ఆమె పునరుద్ఘాటించారు. 2024లో కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలంతా సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారని మరో ముప్పై ఏళ్ల పాటు ఆయనే సీఎంగా కొనసాగితే రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానాన్ని చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నరసింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.గాయత్రి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ ఎన్ మత్స్యకొండం నాయుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, లువ్వాసింగి ఎంపిటీసి జి సన్యాసి దొర, జి.మాడుగుల ఎంపీటీసీ ఎం.విజయ కుమారి, యువజన అధ్యక్షులు కళ్యాణం, సోషల్ మీడియా ఎస్ లక్ష్మణ్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో రహదారి భద్రతా వారోత్సవాలు

నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త



రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశాలు మేరకు పాఠశాలల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వై.ఎస్.ఆర్. క్రాంతి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కె.ఉషాదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. ఈ సందర్భంగా 18 సం.లు నిండని పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వకూడదని, అలా డ్రైవింగ్ చేస్తూ పిల్లలు పోలీస్ వారికి పట్టుబడితే తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారని రోడ్లను దాటావలసి వచ్చినప్పుడు జీబ్రాక్రాస్సింగ్ లైన్ల ద్వారా దాటాలని మీరంతా తల్లిదండ్రులకు ఈ విషయాలు తెలియపర్చాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వీధులగుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పీ.డీ.కుందూరు రాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం చేయించి, స్లోగన్స్ చెప్పించారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్.ఎం, ఎన్.అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ రాజు, సచివాలయం సిబ్బంది శ్రీనివాస్, మహిళా పోలీసులు పద్మ, సునీత, వై.ఎస్.ఆర్. క్రాంతి సిబ్బంది, ఉపాధ్యాయులు, అప్పారావు, కుందూరు రాజు, సుందరరావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు

ఎస్.రాయవరం. నవంబర్ 19, ప్రభాతవార్త





వైసీపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పేట సూదిపురం గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను పలుకరించి వారికి గల ఆరోగ్య సమస్యలను కోసం ఆరా తీశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి పనులు చేపడుతూ, రాజకీయ విబేధాలు తారతమ్యాలు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి పలు సంక్షేమ పథకాలు అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. అభివృద్ధి పనుల్లో కానీ సంక్షేమ పథకాల అమలులో కానీ మీకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే నేరుగా నన్ను సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. వైసీపీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, నూకి నాయుడు, అల్లాడ నాగరాజు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోజన ఖర్చులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించిన బొడ్డేడ

యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త



20 రోజులుగా వాడనర్సాపురం నేవీ మెయిన్ గేటు వద్ద తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నేవీ నిర్వాసిత 8 గ్రామాల ప్రజలు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనా శిబిరాన్ని శనివారం ఎపి గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ సందర్శించి ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సం.గా నేవి నిర్వాసితులు చేస్తున్న ఆందోళనలకు పరిష్కారం లభించకపోవడం తనకు బాధగా ఉందని 8 గ్రామాల పెద్దలు చర్చించుకుని నియోజకవర్గ ఎమ్మెల్యేతో కలెక్టర్‌తో తమ సమస్యలకి పరిష్కారం చూపించమని అడగమని చెప్పారు. తాను కూడా మంత్రితో ఈ విషయంపై చర్చించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. అనంతరం ఆందోళనలో పాల్గొన్న నిర్వాసితుల భోజన ఖర్చులకి తన వంతుగా రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఫిషరీస్ జెడి లక్ష్మణరావు, ఎమ్మార్వో పి.భాగ్యవతి ఆందోళనల వద్దకు చేరుకుని పలు విషయాలుపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు, నిర్వాసితుల పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సత్యసాయి జయంతోత్సవాలు

### పేదలకు వస్త్రాలు పంపిణీ





నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త

సత్యసాయి బాబా 97వ జయంతోత్సవాలు మండలంలోని వేంపాడు, నెల్లిపూడి ఉద్దండపురం, నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో శనివారం బాబా భక్తులు ఘనంగా ప్రారంభించారు. నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్త భగవాన్ ఇంటి వద్ద ఉన్న బాబా మందిరం వద్ద పలువురు మహిళలచే లలితా సహస్ర నామ పారాయణ, అనంతరం మహిళలచే పేదనారాయణలకు చీరలు, వస్త్రాలు పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరూ ప్రక్క వారి కోసం ఆలోంచించినప్పుడే నిజమైన విశ్వాసమని అటువంటి విశ్వాసాన్ని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని బాబా చెప్పిన మాటలు విస్తృతంగా ప్రచారం చేయాలని కన్వీనర్ కక్కిరాల సురేష్ అన్నారు. ఉపమాక ప్రధానాచార్యులు గొట్టు ముక్కల ప్రసాదాచార్యులు, విశ్రాంతి ఉపాధ్యాయురాలు గొట్టుముక్కల గాయత్రీదేవి, సమితి సభ్యులు కొత్తా భగవాన్, రాము, నవర నూకరాజు శర్మ, దొండపాటి కిరణ్‌కుమార్, నున్నాకాశీలు, సత్తిపండు సందీప్ ఉన్నారు.

## పాడేరులో అడుగడుగునా సిసి కెమెరాలతో నిఘా

### 53 అత్యాధునిక నిఘా నేత్రాలు





పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో పోలీసుల నేతృత్వంలో పాడేరు మండలం పరిధిలో అత్యాధునిక నిఘా నేత్రాలు సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శనివారం సాయంత్రం రిబ్బన్ కట్ చేసి రిమోట్‌తో సిసి కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. పాడేరు టౌన్, మండల పరిధిలో మొత్తం 53 అత్యాధునిక సిసి కెమెరాలను అమర్చామని వీటి పర్యవేక్షణ నిరంతరం జరుగుతుందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సిసి కెమెరాలు ఏర్పాటుతో పోలీసులు నేర నియంత్రణ, నేర పరిశోధనలో భాగంగా ప్రజలను అవేర్నెస్ చేస్తూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మొత్తం 53 కెమెరాలు ముఖ్యమైన కూడళ్లలో అమర్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా ముఖ్యమైన కూడళ్లలో మైక్ సిస్టమ్ కూడా అమర్చామన్నారు. సిసి కెమెరాలు కంట్రోల్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉంచామని ఎస్పీ తెలిపారు. స్టేషన్ నుండి అనౌన్స్‌మెంట్లు చేసేందుకు, మోటార్ వెహికల్ చలనాలు వేసేందుకు వెసులుబాటు కూడా ఏర్పడిందన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు తమవంతు సహకారం అందించారన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన వివిధ వర్గాల ప్రజలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సిఐ సుధాకర్ చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ ఓపెన్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. సిసి కెమెరాల ఏర్పాటుకు నేతృత్వం వహించిన పాడేరు సిఐ సుధాకర్, పాడేరు ఎస్సైలు లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్, ఎస్పీ అభినందించారు.

## గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ

యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి, అగ్రహారం గ్రామాలలో శనివారం యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్తూ అవ్వాతాతలను, మహిళలను, రైతన్నలను పలకరిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. గ్రామంలో ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే తక్షణమే వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చి సంక్షేమ ఫలాలు అందజేయ్యాలని వాలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ప్రజల నుండి విశేష స్పందన వస్తున్నందున ఆయన ఉత్సాహంగా పాల్గొన గలుగు తున్నానని అన్నారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకు మార్ వర్మ, మున్సిపల్ చైర్మన్ పిల్లా రమ కుమారి, ఎంపిపి గోవింద్, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, ఎమ్మార్వో రాణి అమ్మాజీ, ఎంపీ డీఓ ప్రసాద్ రావు, మున్సిపల్ డిఈ వీరయ్య, మెప్మా సిఎమ్ఎమ్ పద్మావతి, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, కౌన్సిలర్లు గొర్లె వెంకట్, సత్తిబాబు, మరినీశ్వరరావు, కో-అప్షన్ నర్శింహమూర్తి, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షులు ఎర్రయ్య దొర, త్రినాధ్, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, డాక్టర్ త్రినాధ్, కుమార్, విఆర్వో, మున్సిపల్ సిబ్బంది, సచివా లయ సిబ్బంది, అటవీ శాఖా సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనిల్ నీరుకొండలో కాన్వొకేషన్



భీమునిపట్నం, నవంబర్ 19 ప్రభాతవార్త

అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల 2016 బ్యాచ్ (బిడిఎస్) 2019 బ్యాచ్‌పి.జీ. (ఎండిఎస్) విద్యార్థులు పట్టభద్రులు అయిన సందర్భంగా 19 నవంబర్, శనివారం కాన్వొకేషన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డా.వై.ఎస్.ఆర్. హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.శ్మామా ప్రసాద్, అన్సిల్ నీరుకొండ ఎడ్యుకేషనల్ సొసైటీ జనరల్ సెక్రటరీ డీ.జె. భారత్ రెడ్డి, సీ.ఈఓ. నిరంజన్ కుమార్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.వంశీ కృష్ణా రెడ్డి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధ మధాబ్ త్రిపాఠి, అనిల్ నీరుకోండ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్స్ డా.ఏ.కృష్ణమూర్తి అనిల్ నీరుకొండ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.శ్రీరామ కృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సీబా ఫ్రాన్సిస్, దంత వైద్య విభాగ అధిపతులతో పాటు మిగతా సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. 2016 బ్యాచ్‌కు చెందిన 79 మంది యు.జీ విద్యార్థులు, 2019 బ్యాచ్‌కు చెందిన 12 మంది పి.జీ విద్యార్థులు పట్టాలు తీసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.వై.ఎస్.ఆర్. హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.శ్యామా ప్రసాద్ గ్రాడ్యుయట్ ఆయన విద్యార్థులను అభినందించారు.

## రైల్వేలో సూపర్‌వైజర్ కేడర్ ముఖ్యమైనది : సుంకర్

విశాఖపట్నం, నవంబర్ 19 ప్రభాతవార్త



ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్.ఎన్. సుంకర్ శనివారం సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ భారతీయ రైల్వే సూపర్‌వైజర్ కేడర్‌ల వేతన నిర్మాణాల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి భారతీయ రైల్వే విధాన నిర్ణయం గురించి వివరించారు. భారతీయ రైల్వే నిర్ణయం వల్ల ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో పనిచేస్తున్న 3521 మంది సూపర్‌వైజర్లు అప్‌గ్రేడేషన్ ప్రయోజనం పొందుతారని జనరల్ మేనేజర్ తెలిపారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ భారతీయ రైల్వే సూపర్‌వైజర్ కేడర్‌ల వేతన నిర్మాణాలను అప్‌గ్రేడ్ చేయడం గురించి ప్రకటించారు. భారతీయ రైల్వేలో సూపర్‌వైజర్ల డిమాండ్ ఇది చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని భారతీయ రైల్వేలపై సూపర్‌వైజర్ల నైతిక స్థైర్యాన్ని పెంచడానికి ఇది ఒక ముఖ్యమైన దశఅని ఇది భారతీయ రైల్వేలో దాదాపు 80000 మంది సూపర్‌వైజర్లకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. భారతీయ రైల్వేలు బహుళ-విభాగాలు మరియు బహుళ విభాగాల సంస్థ. దేశంలోని పొడవు, వెడల్పులో విస్తరించి ఉన్న మొత్తం రైల్వే నెట్‌వర్క్‌కు సరైన అవుట్ పుట్ కోసం ఈ అన్ని విభాగాల సహకారం చాలా ముఖ్యమైనదని ఈ విభాగాలలో వివిధ విభాగాల సూపర్‌వైజర్ కేడర్‌లు అత్యంత ముఖ్యమైనవని వెన్ను ఎముకగా పరిగణించబడుతున్నాయన్నారు. భారతీయ రైల్వేలు సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తద్వారా మొత్తం రైల్వే వ్యవస్థ యొక్క భద్రతను నిర్ధారిస్తుందన్నారు.

## ఘనంగా సత్యసాయి జన్మదిన వేడుకలు



పద్మనాభం, నవంబర్ 19 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో పద్మనాభం గ్రామంలో సత్యసాయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. 19న పుట్టపర్తిలో మహిళా దినోత్సవం ఏవిధంగా జరుగుతుందో అదే విధంగా పద్మనాభంలో సత్యసాయిబాబా జన్మదిన వేడులు ఘనంగా జరిగాయి. స్వామి భజన కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి సత్యసాయి భక్తులు ప్రజలు పాల్గొని నామ సంకీర్తనను చేశారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. పద్మనాభం సత్యసాయి సేవా సమితి సభ్యులైన రామసింగ సన్యాసిరావు అవనాపు త్రినాధ్ కే ఎర్రి నాయుడు చిట్టిబాబు ఏ దేవుడు డాక్టర్ రమణ పాల్గొన్నారు.

# ఏసీఎంఏ నూతన కార్యవర్గం ఎన్నిక

అల్లిపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ఏసీఎంఏ) నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. శనివారం డాబాగార్డెన్స్‌లో జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఏ సి ఎం ఎ అధ్యక్షుడిగా పైడా కృష్ణ ప్రసాద్, సెక్రటరీ జె రమణ, జీ కోశాధికారిగా శేఖర్, ముగ్గురు ఉపాధ్యక్షులుగాముగ్గురు ముగ్గురు జాయింట్ సెక్రటరీగా ఆరుగురు కార్యవర్గం సభ్యులుగా గౌరవ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ సెక్రటరీ ముగ్గురు ఉపాధ్యక్షులుగా ముగ్గురు జాయింట్ సెక్రటరీగా ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా గౌరవ అధ్యక్షుడిగా టి.బలరామకృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం రెండేళ్లపాటు కొనసాగుతుందని తెలిపారు. రపతిష్ఠాత్మకమైన ఆంధ్రా యూనివర్సిటీ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ద్వారా రాబోయే రోజుల్లో మరిన్ని స్ఫూర్తి చైతన్యం కలిగించే కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ ఎన్నికల అనకాపల్లి జోన్ విశాఖపట్నం అర్బన్ జోన్ విజయనగరం జోన్ చెందిన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు.

### వేమనరెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# రెడ్డి కమ్యూనిటీ జనరల్ బాడీ మీటింగ్

7వపేజీ తరువాయి

కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధ్యధిక మేజారిటీతో 175 స్థానాలకు 175 విజయం సాధించాలని అందుకు మనందరం మరింత కష్టపడి విజయం సాధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా అందించాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు కాయల వెంకటరెడ్డిని శాలువ పూలమాలలతో సత్కరించారు. రెడ్డి వివాహ పరిచయం వేడుకకు కన్వీనరుగా నీలాపు రమణారెడ్డి, కోకన్వీనర్‌గా పులగం సూర్యానారాయణరెడ్డి, గొరుసు బాలాజీకి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నీలాపు వివేకనందరెడ్డి, జనరల సెక్రటరీ సత్తి రామకృష్ణరెడ్డి, బాలిరెడ్డి, బోర కుమార్‌రెడ్డి, జాతియ రెడ్డి ఓసి సంఘ ప్రెసిడెంట్ కరునాకరరెడ్డి పలువురు పాల్గొన్నారు.

# ఇది రైతు ప్రభుత్వం

7వపేజీ తరువాయి

శ్రద్ధతో పని చేయాలని సీఎం జగన్ ఆదేశించారని తెలిపారు. ఫిర్యాదులకు ప్రత్యేకంగా ఒక నంబర్, ఖాళీగా ఉన్న పోస్టులు, యుద్ధప్రాతిపదికన భర్తీకి ఆదేశాలు, జారీ చేశారన్నారు.

### అబద్ధాలు, బుకాయింపుల్లో చంద్రబాబు సాటి లేరెవ్వరు..

కరూ ్నలులో హైకోరుర్ట బెంచ్ పెట్టాలనుకున్నానని చెబుతున్న చంద్రబాబు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేశాడని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. బుకాయింపులు, అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబుకు వేరెవ్వరూ సాటిరాలేరని అన్నారు. చంద్రబాబుకు మొదట్లోనే చంద్రగిరి ఛీ పొమ్మంది. ఆ తరువాత హైదరాబాద్ తన్ని తరిమింది. ఇంతకు ముందే ఉత్తరాంధ్ర ఉమ్మేసింది. ఇప్పుడు రాయలసీమ కూడా గో బ్యాక్ అంటోందని అన్నారు. అందరూ ఛీ కొట్టినా ఎల్లో కుల మీడియాలో బాబుకు కావాల్సినంత ప్లేస్ ఉందని అన్నారు.

# జనవరి 20, 21వ తేదీల్లో విశాఖలో భారీ ఐటీ సదస్సు

7వపేజీ తరువాయి

తెలియజేశారు. వీరు ఐటి రంగంలో తమ తమ అనుభవాలను సదస్సులో వివరించనున్నారని ఆయన చెప్పారు. తొలిరోజు కార్యక్రమంలో ప్రముఖ ఐటీ సంస్థలకు అవార్డులు ప్రధానం చేయనున్నారని శ్రీధర్ తెలియజేశారు. ఈ సదస్సులో పెద్దఎత్తున స్టార్ట్ ఆప్ కంపెనీలు కూడా పాల్గొంటున్నాయని వీటి మధ్య పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అవార్డులు కూడా అందజేయను ఉన్నామని ఆయన తెలియజేశారు. రెండో రోజు సదస్సులో బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీపై చర్చించనున్నామని ఆయన తెలియజేశారు.

### మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే

7వపేజీ తరువాయి

రాష్ట్రం మొత్తాన్ని అభివృద్ధి చేసే దిశగా అతి పిన్న వయసులోనే అత్యున్నతంగా ఆలోచించి రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణ చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా ప్రకటిస్తే చంద్రబాబు నాయుడు మట్టుకు కేవలం అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలంటూ విశాఖను అభివృద్ధి చెందనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఇలాగే ఆయన వైఖరి ఉన్నట్లయితే విశాఖపట్నంలో చంద్రబాబు నాయుడుని అడుగు పెట్టనివ్వనన్నారు. పరిపాలనా రాజధాని విశాఖ ప్రజలంతా ఏకతాటిపై నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లా రమకుమారి, మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొరతో పాటుగా పలువురు ఉన్నారు.

### శ్రీకనకమహాలక్ష్మి ఆలయంలో కల్లోలం !

7వపేజీ తరువాయి

బహిర్గతమయ్యాయి. ఒకరిపై ఒకరు అరోపణలు గుప్పించుకున్నారు. ఈవో శిరీష తీరును చైర్మన్‌తోపాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రత్యక్షంగానే తప్పు పట్టారు. తమకు కనీస సమాచారం ఇవ్వకుండా మార్గశిర మాసోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను అప్పటికప్పుడు జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో విడుదల చేయించారని, మీడియా సమావేశం ఏర్పాటు అంశం కూడా తమకు ఒక్కమాట కూడా చెప్పలేదని, శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత గంటలకు వాట్సాప్ గ్రూప్‌లో పెట్టారని ట్రస్టుబోర్డు సభ్యులు వివరించారు. కాగా, కనీసం ఉత్సవాల వివరాలు వెల్లడించే మీడియా సమావేశం కోసం కూడా తమకు చివరి నిముషంలో తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్గశిరమాసోత్సవాల వివరాలు, ఏర్పాట్లు గురించి తెలుత ఈవో శిరీష వివరించి.... ఉత్సవాల పోస్టర్ విడుదల చేయించే ప్రయత్నం చేశారు.

### ఏకపక్ష నిర్ణయాలతో...

ఆలయ ట్రస్టుబోర్డు ఉన్నప్పటికీ ఏకపక్ష నిర్ణయాలతో ఈఓ ముందుకు సాగుతున్నట్టు తెలుస్తోంది. కనీసం ఆలయ చైర్మన్‌కు ఉత్సవాల కోసం మాట్లాడేదేమీలేదా అని మీడియా ప్రతినిధులు అడుగుతుండగానే... అప్పటి వరకు మౌనంగా ఉన్న ఆలయ చైర్మన్ కొల్లి సింహాచలం ఒక్కసారిగా ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. అన్ని నిర్ణయాలను ఈవో తీసుకుంటున్నారని, ప్రతి విషయంలోనూ ఈవో ఇలానే వ్యవహరిస్తున్నారని ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు కూడా విలువ ఇవ్వడం లేదని ఆలయ చైర్మన్ కొల్లి సింహాచలం ఆరోపించారు. ఆలయ ట్రస్టుబోర్డు అనేది ఒకటి వుందనే విషయాన్ని ఈఓ పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ఆమె ఆరోపణలకు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కూడా మద్దతుపలికారు. ఈవో శిరీష తరహా పరిస్థితి ఎప్పుడూ చూడలేదని, పరిపాలనా వ్యవహారాలన్నింటిలో తామెవ్వరమూ జోక్యం చేసుకోవడంలేదని.. కానీ ఉత్సవాలు, ఆలయంలో జరిగే కార్యక్రమాలపైనా సమాచారం ఇవ్వకపోతే ఎలా అని ట్రస్టుబోర్డు సభ్యులు ప్రశ్నించారు. ఈ విషయంపై ఆలయ ఈఓ శిరీష మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి విషయంలో అందర్నీ కలుపుకు వెళ్తూనే జరుగుతుందని ట్రస్ట్ బోర్డు సభ్యులు తమ కుటుంబ సభ్యులకు మార్గశిర మాసోత్సవాల్లో ప్రత్యేక దర్శనాలు కల్పించాలని అడగ్గా, అందుకు తాను ఒప్పుకోలేదని... అందుకే తనపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు చేయడంతో అక్కడున్న ట్రస్టుబోర్డు చైర్మన్‌తో పాటు సభ్యులు కూడా తాము ఎప్పుడు అడిగామని, లేనిపోని అబద్ధాలు ఆడొద్దని ఆగ్రహం వ్యక్తంచేయడంతో.. ఆలయ అధికారులు ఇరువర్గాలను సముదాయించారు. అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులతో కలిసి కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు.

### సమాధానాలు దాటవేసిన ఈఓ !

మార్గశిర మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు ఈవో శిరీష నీళ్లు నమిలారు. ఉత్సవాల వివరాలు చైర్మన్ చెబుతారని ఏర్పాట్లు, పాలనాపరమైన విషయాలు ఈవో చెబుతారని ఇదే సంప్రదాయం అని దేవాలయాల్లో కొనసాగుతుందా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానం దాటవేశారు. ఆలయంలో అవకతవకలు జరుగుతున్నాయని అన్నదానంలో రోజుకి రెండొందల మందికి అన్నదానం చేసి ఐదారు వందలమందికి అన్నదానం చేసినట్టు రికార్డుల్లో చూపిస్తున్నారని ప్రశ్నించగా తమకేమీ తెలియదని.. పరిశీలిస్తామని చెప్పడం విశేషం.

### అన్నదానం, ప్రసాదం తయారీలో అవకతవకలు

గత ఏడాదిన్నర కాలంగా అన్నదానంతో పాటు ప్రసాదం తయారీలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. నిత్యాన్నదానం ఓ అధికారికే కాసులు పంట పండిస్తోంది. ఆ అధికారిపై పర్యవేక్షణ లేకపోవడంతో... నిత్యాన్నదానానికి ఎంతమంది వస్తున్నా సరేనేది... ఆయనే నమోదు చేయడం పరిపాటిగా మారింది. 300 మంది అన్నదానం చేస్తే... అదనంగా మరో 300 మంది భక్తులు అన్నదానంచేసినట్టు రికార్డుల్లో రాయడంతో పాటు... అన్నదానానికి అవసరమైన సరుకుల దిగుమతిలో కూడా చేతివాటం చూపిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. అన్నదానం చేస్తున్న ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయాలని... ట్రస్టుబోర్డు సభ్యులు గతంలోనే తీర్మానం చేసినప్పటికీ.. అవినీతి కాసులు అందవనే ఉద్దేశంతో.. ఆ కెమెరాలు ఏర్పాటు చేయకుండా తాత్సారం చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఈ అవినీతికి అన్నదానం కలిగిందని ... ప్రసాదం తయారీలో ఆలయానికి చెందిన ముఖ్య ఉన్నతాధికారి ప్రమేయమున్నట్టు ఆరోపణలు లేకపోలేదు.

### చీరలు పక్కదారి...

అన్నదానాన్ని పర్యవేక్షించే అధికారితో పాటు ఉన్నతాధికారి ప్రమేయంతో.. కాంట్రాక్టర్‌కు చెందాల్సిన చీరలను సైతం పక్కదారి పట్టించినట్టు తెలుస్తోంది. దాదాపు రూ.28 లక్షలకు బహిరంగ వేలంలో దక్కించుకున్న ఓ కాంట్రాక్టర్‌కు సైతం ఉన్నతాధికారులు చుక్కలు చూపించడం విశేషం. ఆ కాంట్రాక్టర్ స్వయంగా ప్రశ్నిస్తే.. ఈవో ఛాంబర్‌లో వున్న చీరలు ఇవ్వడం పట్ల ట్రస్టుబోర్డ్ ముఖ్యుల ప్రమేయముందన్నారు. మరోపక్క చైర్మన్ బంధువులు చేస్తున్నారని చెందిన కళ్యాణమండపం ఫుండంలో అధికారులు సైతం భ్రాకెటింగ్ దిగుతూ.. ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు సాగుతున్నారనే ఆరోపణలున్నాయి. ట్రస్టుబోర్డ్ సభ్యులు చెబుతున్నట్టు ప్రభుత్వం జీఓ జారీచేసే సమయానికి ముందే... వారి అండతోనే స్వయం ధృవీకరణ పత్రాన్ని పరిగణలోకి తీసుకుంటారని అందరికీ తెలిసిందే. ఆ స్వయం ధృవీకరణ పత్రంలో ఆరోపణలు ఉన్నాయా? లేదా? అనేది నిర్దారణ చేసుకున్నాక ట్రస్టుబోర్డు నియామకానికి సంబంధించిన ప్రభుత్వ జీఓ జారీచేస్తారు. ఆ జీఓ జారీచేశాక... ఏమైనా లోపాలున్నా... అనర్హులని ప్రకటించాలని ప్రయత్నించినా.. ఆ వివాదం కోర్టుకు వెళ్లడంతోనే తెలియకపోవడం విడ్డూరంగా ఉందంటూ విశేషం.

# 24 నుంచి శ్రీకనకమహాలక్ష్మీఅమ్మవారి మార్గశిర మాసోత్సవాలు

7వపేజీ తరువాయి

మాన్యువల్‌గా వెళ్లించవలసి ఉంటుందన్నారు. అమ్మవారి దర్శనం కోసం రూ. 500, 200, 100ల ప్రత్యేక క్యూలైన్ల ద్వారా టికెట్లు విక్రయిస్తున్నారు. దీంతోపాటు అమ్మవారిని దర్శించేందుకు ఉచిత దర్శనాల లైన్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

పరవాడ, నవంబర్ 19, ప్రభాతవార్త



అన్నిదానాల్లో కన్న అన్నదానం మిన్న అని అభయాంజనేయ మణికంఠ ఫీఠం ప్రతినిధి సోమేష్ అన్నారు. శనివారం మండలంలోగల సమ్మెంగ పాలెంలో అభయాంజనేయ శబరి మణికంఠ పీఠం స్వాముల ఆద్వర్యంలో అన్నధాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వాములతో పాటు మిగిలిన వారు సుమారు 1500 మందిపాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో సమీప గ్రామాల నుండి అయ్యప్పస్వాములు, శివ స్వాములు, భవాని లు,అంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు.

# ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు



పాయకరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త

పాయకరావుపేట జాతీయ రహదారి కనోసాస్కూలు ఎదుట ద్విచక్రవాహనంపై రోడ్డుక్రాస్ చేస్తున్న ఒకవ్యక్తిని మరో ద్విచక్రవాహనంపై వస్తున్న యువకులు ఢీకొన్న సంఘటనలో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనలో తుని సీతారామపురంనకు చెందిన శ్రీనివాసరావు అనేవ్యక్తికి కాలుకు తీవ్రగాయాలు కాగా ముగ్గురిలో ఒకయువకుడి కంటిపై గాయమైంది. క్షతగాత్రులను అందిన సమాచారం మేరకు 108 ఫైలట్‌రాము, ఇఎంటిశ్రీనువాస్ హుటాహుటిన తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం 108 వాహనంపై తరలించారు.

# పెదమాకారం 'ఆశ్రమ'లో వనభోజన మహోత్సవం



కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త

శనివారం మండలంలోని పెదమాకారం జిటిడబ్ల్యు బాలికల ఆశ్రమ పాఠశాలలో వనభోజన కార్యక్రమాన్ని ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దేవేశ్వర్రావు, ఉపాధ్యాయులు నేతృత్వంలో నిర్వహించిన ఈ వనభోజనమహోత్సవంలో విద్యార్థినులు వివిధ సాంస్కృతికకార్యక్రమాలతోనూ, డ్యాన్సలతోనూ చూపరులకు సందడిచేసారు.

# ఇంతటి దిగజారుడు రాజకీయాలా..

## జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు



గొలుగొండ నవంబర్ 19, ప్రభాతవార్త

రాజకీయ మనుగడకోసం తెలుగుదేశం పార్టీ నాయుకులు ఇంతటి దిగజారుడు రాకీయాలకు చేయడం చోచనీయమని జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు అన్నారు. కొత్తఎల్లవరంలో చోటు చేసుకున్న దొరచెరువు అక్రమణ తోగింపుపై అ పంచాయితీ,మండల నాయుకులతో కలసి తాహాశీల్ధార్ జి అనందరావు వినతిపత్రం అందించారు. అనతం మాట్లాడుతూ అక్రమణ తోలగింపుపై టిడిపి దిగజారుడు రాజకీయాలకు చేయడం,అక్రమణలు తోలగింపు చేయాలని వినతిపత్రం ఇచ్చిన తరుణంలో తాముకూడా చెరువు అక్రమణలో ఉన్న మెత్త ం తోగించాలని ఫిర్యాదు చేసారు. చెరువు సర్వేనెంబర్ 147లో 6 ఎకరాల 84సెంట్లు భూమి ఉందన్నారు. అలాగే ఓంటి మహిళకు ఎమ్మెల్యే న్యాయం చేస్తామని, ఇంటి స్ధలం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే టిడిపి నాయకులు మాత్రం తప్పుడు అరోపనలు చేస్తు రాజీయంగా తమ ఉనికిని చాటుకోనేందకు ఇంతటి నీజంగా వ్యవహరించడం వారి విజ్ఞప్తికే వదిలేస్తున్నామని అన్నారు. ఉందాగా వ్యవహరిచి రాజకీయాల్లో ప్రతిపక్షంగా వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వ స్ధలాలు,ప్రభుత్వ భూములు అక్రమణకు గురికాకుండా అధికారి,ప్రతి పక్షపార్టీలు నిలవాలన్నారు. తప్పుడు ఫిర్యాదులతో తప్పుడు ప్రచారం చేయడం దేశం నాయుకులకు పంచాయితీలో దిగజారడు అరోనలకు దిగుతున్నారని అన్నారు. తమ నాయులకు ప్రమేయం లేకపోయినా స్ధానిక టిడిపి నాయుకులు తప్పుగా ప్రచారం చేసి తమ ఉనికిని కాపాడుకోనే ప్రయత్నం చేయడం వితపోకడగా బావిస్తున్నామన్నారు. బురదలో దోరిలే పందుల వలే ఇంతటి నీచంగా వ్యవహిరించడం తగదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు లోచుల సుజాత,యూత్ అధ్యక్షుడు రామకృష్ణనాయుడు,కోత్తఎల్లవరం ఎంపిటీసి పెద్ద దేముడు,సర్పంచ్‌లు భీమిరెడ్డి పేరయ్యమ్మ,తోకల సంతోష్‌తో పాలుటు పలువులు నాయుకులు పాల్గోన్నారు.

# ఎన్‌జిఏ ఎన్నికలు జరపాలంటూ ఆందోళన

పరవాడ, నవంబర్19, ప్రభాతవార్త

సబ్బవరం తాలూకా ఎన్జీఓ సంఘం ఎన్నికలు జరపాలంటూ కొందరు స్ధానిక పిహెచ్‌సి వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్బవరం పిహెచ్‌సిలో పనిచేసే పి రామారావు ఆధ్వర్యంలో కొందరు ఉద్యోగులు తమ సంఘం ఎన్నికలు నిర్వహించాలంటు తమ జిల్లా యూనియన్ నాయకులను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. జిల్లా యూనియన్ నాయకులు వెంటనే తమ యూనిట్ ఎన్నికలు జరిగే తేదీని ప్రకటించాలని, నూతన సభ్యుల నమోదు చేపట్టాలని కోరుతున్నామని అన్నారు. వెంటనే ఎన్నిక జరిగే తేదీని ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ పిహెచ్‌సికి చెందిన కొందరు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా సబ్బవరం తాలూకా ఎన్‌జిఓ ఎన్నిక

పరవాడ,నవంబర్19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎన్‌జిఓ సంఘం సబ్బవరం యూనిట్‌లో జిల్లా ఎన్‌జిఓ అధ్యక్షులు నారాయణరావు ఆద్వర్యంలో ఎన్నికలు నిర్వహించినట్టు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఏటిబాబు నూతన కార్యవర్గ సభ్యుల పేర్లను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపి ఎన్‌జిఏ సంఘం సబ్బవరం యూనిట్ ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా సంఘం నుండి జిల్లా జాయెంట్ సెక్రటరీ పి అప్పలరాజును ఎన్నికల అధికారిగా నియమించగా అయన ఆద్వర్యంలో ఎన్నిక జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశంకు హాజరైన సబ్బవరం తాలూకా పరిధి సబ్బవరం, పరవాడ మండలాలు, అగనంపూడి ప్రాంతం( పాత సబ్బవరం సమితిలో ఉన్న పరిధి)నుండి పలువురు నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు హాజరు అయ్యారని అన్నారు. ఎన్నిక కొరకు ప్రకటన చేయగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్ధుల నుండి ధరఖాస్తులు కోరగా సభ్యులు అందరు కలసి ఏకగ్రీవంగా కార్యవర్గంను ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఎపి ఎన్‌జిఏ సబ్బవరం తాలూకా యూనిట్ అద్యక్షులుగా పరవాడ పిహెచ్‌సిలో ల్యాబ్‌టెక్నిషియన్ ఏ.టి. బాబు, కార్యదర్శిగా సబ్బవరం పిహెచ్‌సిలో పనిచేసే కెజే సుదాసు,కోశాధికారిగా వాడచీపురుపల్లి పిహెచ్‌సికి చెందిన కె అజయ్ చంద్ర,సహాధ్యక్షులుగా దేశపాత్రునివానిపాలెం జెడ్‌పిహెచ్ స్కూల్ నుండి బి.వి.యస్ ఫణికుమార్, ఉపాధ్యక్షులుగా అగనంపూడి సిహెచ్‌సి నుండి యస్ రాజశేఖర్,గుల్లిపల్లి పిహెచ్‌సికి చెందిన చిన్న మ్మలు, వాడచీపురుపల్లి పిహెచ్‌సికి చెందిన ఆర్. రమణమ్మ,సంయుక్త కార్యదర్శులుగా పశువైద్యశాఖకు చెందిన కె వెంకటరమణారావు సబ్బవరం, పరవాడ పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, వాడచీపురు పల్లి జెడ్‌పి హెచ్ స్కూల్‌కు చెందిన ఇ పైడిరాజు, మహిళా సంయుక్త కార్యదర్శిగాపరవాడ పిహెచ్‌సికి చెందిన పద్మావతి ఎన్నిక అయ్యారని తెలిపారు. నూతన పాలకవర్గ సభ్యులు సబ్బవరం తాలూకాలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని పలువురు కోరారు.

# విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు

కశింకోట, నవంబరు 19, ప్రభాతవార్త



తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతోత్సవం ఘనంగా జరిగింది. తాళ్లపాలెం య .పి.టీ.సి లగిశెట్టి భవాని గణేష్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 38 మంది విద్యార్థులు పాల్గొనాగా వ్యాయామ ఉపాధ్యాయులు వి.రామ ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు ఎ.విజయ పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి కె.జగన పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజయవంతంగా రక్తదాన శిబిరం

అరకులోయ, నవంబర్ 19, ప్రభాతవార్త:



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పిఓ గోపాలకృష్ణ రోణంకి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్, మరియు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. ఈ శిబిరంలో కళాశాలకు చెందిన విధ్యార్థులు తో పాటు మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పి చలపతిరావు, కొర్రా సునీల్ కుమార్ పలువురు పట్టాసి ఫౌండేషన్ ప్రతినిదులు, ఉపాధ్యాయులు పాల్గొని రక్తదానం చేసారు. కాగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిలుగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ జి డి బాబు, ఎస్ఐ సంతోష్ పాల్గొని రక్తదానం పై అవగాహన పరిచారు. ఇదిలా ఉండగా రక్తదాన శిబిరంలో 20 మంది వరకు రక్తదానాన్ని చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, సెక్రటరీ ఈశ్వరావు, మెడికల్ అదికారి డాక్టర్ విజయ్, డిగ్రీ కళాశాల నోడల్ అధికారులు విజయలక్ష్మి, నాగబాబు, సుందర్, రాణి, మేనేజింగ్ కమిటీ సభ్యులు గౌరీ శంకర్, లోహితాస్, జయమ్మ, సింహాచలం, బ్లడ్ బ్యాంక్ టెక్నిషియన్స్ రాజబాబు, అప్పారావు, వెంకట్ , కో ఆర్డినేటర్ కోటేశ్వరావు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బేతా రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పద్మాపురం గార్డెన్‌లో బిసి, మైనారిటీల వన భోజనాలు



## ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు ప్రత్యేక ఆహ్వానం

అరకులోయ, నవంబర్ 19, ప్రభాతవార్త:

అరకులోయ మండలంలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మాపురం ఉద్యానవన కేంద్రంలో బిసి, మైనారిటీ సంఘాల ఆద్వర్యంలో నేడు జరగనున్న వన భోజన కార్యక్రమానికి ఆ సంఘాల నాయకులు గెద్దం నర్సింగరావు, మురళీ, దివ్య, రాంబాబు, ఎస్ కె యాసీను లు స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శనివారం సంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడుతూ వన భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ముఖ్య అతిదిగా పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేయాలన్నది తమ అభిలాషన్నారు. కాగా అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన బిసి, మైనారిటీ లుతో పిక్నిక్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం నాయకులు తెలియజేసారు.

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పియంపాలెం నవంబర్ 19 ప్రభాతవార్త

శిల్పారామనందు నిర్వహించు వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నేడు సాయంత్రం 6గంటలకు శ్రీసిద్ధేంద్రయోగి నాట్యాలయం వారిచే కూచిపూడి శాస్త్రీయ జానపద నృత్యములు ప్రర్శింపబడునని శిల్పారామం పరిపాలనాధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎంపిపి ఉధారస్వభావం..అగ్నిబాధితులకు సాయం

## 'కించవానిపాలెం' అగ్నిప్రమాదంపై ఎంపిపి, తహశీల్దార్ స్పందన

కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త



ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, కష్టాల్లో ఉన్నవారిపై కాసింత కనికరంచూపడంలోనే నిజమైన సంతృప్తిఉందని ఎంపిపి బడుగురమేష్ చెప్పకనే చెప్పారు. మండలంలోని మంప పంచాయితీ, కించవానిపాలెంలో రెండు రోజులక్రితం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన ఎలుసూరిఅచ్చిరాజు కుటుంబానికి చెందిన పూరిల్లు దగ్ధమై, ఇంట్లోని గృహోపకరణసామాగ్రి, బట్టలు, పప్పుదినుసులు, బియ్యం, పట్టాదారుపాసుపుస్తకాలు తదిరాలన్ని కాలిబూడిదవడంతో ఆ కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. ఇది తెలుసుకున్న ఎంపిపి బడుగురమేష్ శనివారం తహశీల్దార్ తిరుమలరావు, సచివాలయసిబ్బందితో కలిసివెళ్లి బాధితకుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రమాదానికిగల కారణాలను అడిగితెలుసుకున్నారు.ఈ సంధర్భంగా తనవంతుసాయంగా రూ. 2వేలరూపాయలు, 50కిలోలబియ్యం, బట్టలు, నిత్యావసరసరుకులు అందించి ఆదుకున్న ఎంపిపి రమేష్, ప్రభుత్వంద్వారా తగునష్టపరిహారం అందేలా కృషిచేస్తానన్నారు. కాలిపోయిన పట్టాదారుపాసుపుస్తకాలు, ఆధార్,రేషన్‌కార్డుల స్థానే కొత్తగా మంజూరుచేయాలని తహశీల్దార్ తిరుమలరావుకి సూచించారు. త్వరితగతిన వాటిని అందించేందుకు చర్యలు తీసుకుంటానని తహశీల్దార్ తిరుమలరావు బాధితకుటుంబానికి హామీఇచ్చారు. కార్యక్రమంలో వైసిపినేతలు బల్లాప్రసాద్, ఆగూరురాంబాబు, గ్రామపెద్దలు నత్తూరుబొజ్జన్నదొర, దేవరాజు సుబ్బారావు, ఎలుసూరి బాలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు అన్నదానం.. విద్యపై అవగాహనే లక్ష్యం

## వినూత్న కార్యక్రమానికి దుమంతి సత్యనారాయణ శ్రీకారం



కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త

మనకు వచ్చిన సంపాదనలో సమాజహితానికి కొంత తిరిగిఇచ్చేయాలన్న అంబేద్కర్ సూచనను అనుసరించి ఎంతోకొంత సమాజసేవాకార్యక్రమాలు చేపట్టాలన్న సదుద్దేశ్యంతో కొయ్యూరు గ్రామానికి చెందిన దుమంతిసత్యనారాయణ 'అడవిబిడ్డలకు అన్నదానం-ఆపై విద్యపై అవగాహనేలక్ష్యం'అనే వినూత్నకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, దూరపాలం గ్రామంలో సుమారు 100 మంది గిరిజనులకు అన్నసంతర్పణ నిర్వహించారు. అటుపై విద్యయొక్క ప్రాముఖ్యతగూర్చి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే ప్రయత్నంచేసారు. ఈ సంధర్భంగా సంఘసేవకుడు దుమంతి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీనెలా రెండు,మూడు గ్రామాల్లో గిరిజనులకు ఈ అన్నదానకార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. అటుపై గ్రామస్థులతో మమేకమై వారికి నేటి ఆధునిక సమాజపరిస్థితులు, అందులో విద్యయొక్క ప్రాముఖ్యతగూర్చి అవగాహన కల్పించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమం తనకెంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మొట్టడంచిన్ని, సద్దావెంకటేశ్వర్లు, దుమంతి భరత్, దుమంతికిరణ్, మొయిరినరేష్, సాతాపండు పాల్గొన్నారు

# విద్యార్థి నవీన్ హత్య కారకులను శిక్షించాలి

## మండల బిజెపి నేతల డిమాండ్

కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త



విద్యార్థి నవీన్ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ బిజెపి మండలాధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, గిరిజన మోర్చాజిల్లా ఉపాధ్యక్షులు రీమెలచంద్రరావు, బిజెపిజిల్లాప్రధాన కార్యదర్శి అరిమెలరాజు, కూడా కర్రయ్య శనివారం ఒకప్రకటనలో డిమాండ్ చేసారు. విద్యార్శినవీన్‌ను కొట్టిచంపడమేకాకుండా ఉరేసుకుని చనిపోయినట్టు చిత్రీకరించిన కిరాతకులను కఠినంగా శిక్షించాలన్నారు. జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఈ విషయమై స్పందించి కారకులకు శిక్షిస్తామని హామీఇచ్చారని, లేదంటే తాము ఆందోళనకు దిగుతామన్నారు. ఈ విషయంపై నిర్లక్ష్యంవహించిన పాడేరు ప్రభుత్వ ఆశ్రమపాఠశాల-1 యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకోవాలని, వారిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. గిరిజనసమస్యల పరిష్కారంలో ఐటిడిఎపిఓ విఫలమయ్యారని, అతను ఎంపి,ఎమ్మెల్యేలకు మోకరిల్లారన్నారని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఈ విషయం స్పందించకపోవడం విడ్డూరమన్నారు. కులసంఘాలు, రాజకీయ పార్టీలకు విద్యార్థి హత్య కనబడలేదా? అని బిజెపి నేతలు ప్రశ్నించారు.

# జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు చోడిపల్లికి ఘనసన్మానం



పాయకరావుపేట, నవంబర్ 19 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం వెంకట నగరం గ్రామానికి చెందిన మత్సకార కార్పోరేషన్‌డైరెక్టర్ చోడివల్లిశ్రీనివాస్‌ను అనకాపల్లి జిల్లా బిసిసంఘం అధ్యక్షులుగా నియమించబడిన సంగతి తెలిసిందే. దీంతో ఉన్నతపదవి నదిరోహించిన చోడిపల్లిశ్రీనివాస్‌ను శనివారం పాయకరావుపేట శ్రీశక్తిసంక్షేమశాఖా భవనం వద్ద మండలపరిషత్ సర్వసభ్యసమావేశం అనంతరం ఎంపిపి ఇసరపుపార్వతి, జెడ్పీటీసీ లంకసూరిబాబు, వైస్‌ఎంపిపి ధనిశెట్టిమాధవి, ధనిశెట్టితిరుమలేశ్వరరావు, సర్పంచ్ గోసలకృష్ణ పలువురు ఎంపీటీసీలు, బీసీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. చోడిపల్లిశ్రీనివాస్‌కు వీరంతా తమ అభినందనలు తెలియజేశారు.

## చిన్నారులు, మహిళల రక్షణే దీక్షా సారాంశం

### దీక్షా యాత్రను ప్రారంభించబోతున్న రహీమ్

**చింతపల్లి నవంబరు 19 ప్రభాతవార్త**

అక్కాచెల్లెమ్మ రక్షణకై చేతులు కలిపి ముందుకు సాగాలని చీడి గుమ్మల గ్రామానికి చెందిన వ్యాపారి షేక్ రహీం అన్నారు. శనివారం చింతపల్లిలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులకు ఆయన ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు, మహిళల రక్షణకు ప్రతి ఒక్కరూ సోదర భావంతో రక్షణ కవచంగా ఉండాలని, చిన్నారుల అపహరణ, మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా చేపట్టబోతున్న రాష్ట్రవ్యాప్త దీక్షా యాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అదే క్రమంలో ప్రతి మహిళ దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య ఎంపీటీసీ సభ్యురాలు, స్వచ్ఛభారత్ డైరెక్టర్ షేక్ మీరా, చిందాడ జయలక్ష్మి మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి, దేశెట్టి సతీష్, బండారు చిట్టిబాబు పాల్గొన్నారు.

## 23న అఖండ దీప సాగర హారతి

### అఘోరాల సమక్షంలో పూజాధికార్యక్రమాలు -బీచ్ రోడ్డులో భారీ ఏర్పాట్లు -విచ్చేయనున్న ప్రముఖులు

**విశాఖపట్నం, నవంబర్ 19 ప్రభాతవార్త**

నగరంలోని ఆర్కే బీచ్‌లో 23న అఖండ సాగర హారతి నిర్వహించనున్నట్లు విశ్వభారత్ సంస్థ ఛైర్మన్ బలివాడ రమేష్, మేనేజింగ్ డైరెక్టర్ భీమరశెట్టి వాసుదేవ్ (కిషోర్) తెలిపారు. కార్తీక మాసం చివరి రోజైన పోలి స్వర్గం సందర్భంగా వినూత్న రీతిలో కోటి వత్తుల దీప కాంతులతో విశ్వభారత్ ఆధ్వర్యంలో కార్తీక సాగర హారతి నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అఘోరాలు పాల్గొని పూజా కార్యక్రమాల నిర్వహణ, హారతి సమర్పణ చేస్తారని తెలిపారు. బీచ్‌లో ఏర్పాటు చేసే సైకత లింగానికి అర్చన, రుద్రాభిషేకం, హెూమం నిర్వహిస్తామని తెలిపారు. ఆర్కే బీచ్‌లోని కాళీమాత ఆలయం ఎదురుగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఆ రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10.30 వరకూ అర్చన, హారతి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్తీక మాసం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని లోకకల్యాణార్థం పరమశివుడి ఆశీస్సుల కోసం చేస్తున్న ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయుత

### ప్రారంభానికి సిద్ధమవుతున్న మహిళా మార్ట్



**మాడుగుల నవంబర్ 19 ప్రభాతవార్త**

నాణ్యమైన సరుకులు నమ్మకమైన ధరలు అందిస్తూ మహిళల ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు మహిళ మార్ట్‌లతో పాటు అందించగలవని ప్రభుత్వం భావించి పలుచోట్ల వెలుగు చేయూత ద్వారా మహిళ మార్ట్‌లు ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. దానిలో భాగంగానే ఉమ్మడి విశాఖ జిల్లాలో మాడుగులలో ఈ నెలాఖరున చేయూత మహిళా మార్ట్ ఏర్పాటుకు రంగం సిద్దం చేసింది. మాడుగుల పంచాయితీ ఆడిటోరియంలో ఈ మహిళ మార్ట్ ఏర్పాటుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మండలంలో గల డ్వాక్రా మహిళల నుంచి మనిషికి రూ.200 చొప్పున వాటాదనం వసూలు చేసి ఆ మొత్తంతో ఈ మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వానికి ఇటువంటి అజమాయిషి ఉండదని చెబుతున్నారు. కేవలం స్వయం సహాయక సం ఘాలు మాత్రమే ఈ మార్ట్‌ను నిర్వహించుకుంటారు. దానిపై వచ్చే పెద్ద ఫలం కూడా మహిళలే స్వీకరిస్తారు. ఈ ప్రకారం మాడుగుల మండలంలో గల 29 పంచాయితీల్లో తొమ్మిది సీసీలు పరిధిలో 56 వివోల పర్యవేక్షణలో 1865 సంఘాలు పనిచేస్తున్నాయి. వీటిలో 20615 మంది మహిళా సభ్యులు ఉన్నారు. వీరి ఒక్కొక్క మహిళల నుంచి రూ.200 చొప్పున వాటాదనం వసూ లు చేశారు. ఈ విధంగా 41, 23 వేల రూపాయలు వాటాదనంగా సమకూర్చి మార్చు నిర్వ హించేందుకు ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటివరకు 15,695 మంది మహిళల నుంచి 31, 38 వేల వసూల్ కాగా ఇంకా 364 సంఘాల నుంచి 4920 సభ్యుల ద్వారా 9,84 వేల రూపాయలు వసూలు కావలసి ఉంది. ఈ మొత్తాన్ని కూడా త్వరలో వసూలు చేసేందుకు వెలుగు అధికారు లు చర్యలు చేపడుతున్నారు. ఒక సదుద్దేశంతో ఏర్పాటు అవుతున్న ఈ మహిళా మార్ట్ అను కున్న ఫలితాలు సాధించాలంటే నాణ్యమైన సరుకులు, బయట మార్కెట్ కన్నా తక్కువ ధరలు అందుబాటులోకి వస్తే సత్ఫలితాలు సాధించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వాసవి సరస్వతి పథకంలో చెక్కుల పంపిణీ

**మాడుగుల నవంబర్ 19 ప్రభాతవార్త**



అంతర్జాతీయ వాసవికుల ఆధ్వర్యంలో సరస్వతి పథకంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు వంటివి అందించేందుకు ఒక్కొక్క క్లబ్‌కి ఐదు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్టు వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మాడుగుల వచ్చిన ఆయన స్థానిక వాసవి క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మాడుగుల వాసవి క్లబ్, వనిత క్లబ్‌లో చింతలి గాదిరాయి రూరల్ క్లబ్, చీడికాడ వాసవి క్లబ్బులకు ఒక్కొక్క క్లబ్బుకి రూ.5000 చొప్పున చెక్కుల రూపంలో అందజేశారు. ఈ మొత్తాన్ని సద్వినియోగపరుచుకోవాలని గవర్నర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు మాడుగుల వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షులు పి బలరాం జె లక్ష్మి పి పద్మ కింతలి గాదిరాయి క్లబ్ అధ్యక్షుడు శ్రీనాథ్ కన్నయ్య శెట్టి, చీడికాడ క్లబ్ అధ్యక్షుడు బి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



## మాడుగులలో సీఎం కప్ గేమ్స్

**మాడుగుల నవంబర్ 19 ప్రభాతవార్త**

మాడుగుల నియోజకవర్గ స్థాయిలో శనివారం సీఎం కప్ గేమ్స్ పోటీలు నిర్వహించారు. మాడుగుల ఎండిఓ పిఎస్ఎల్వీ మీనాకుమారి ఈ పోటీలను ప్రారంభించారు. మొత్తం నాలుగు మండలాల నుంచి 17 సంవత్సరాల పైబడ్డ యువకులు 70 మంది హాజరవగా వారికి కబడ్డీ వాలీబాల్ క్రికెట్ పోటీలు నిర్వహించి మూడు జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన కబాడ్డి, వాలీబాల్ క్రికెట్ జట్లు త్వరలో అనకాపల్లిలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సీఎం కప్పు గేమ్స్‌లో పాల్గొంటారని ఎండిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బివి జగన్నాథరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మౌళి (మాడుగుల) దొర (కింతలి) సింహాద్రి (వీరనారాయణ) రాజు (జి అగ్రహారం) ప్రసాద్ (కేజే పురం) పాల్గొన్నారు.

## వలలో చిక్కిన కొండ చిలువ

**నక్కపల్లి, నవంబరు 19 (ప్రభాతవార్త)**



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో ఒక రైతు పొలం లో పందుల కోసం అమర్చిన వలలో పెద్ద కొండ చిలువ పడింది. ఈ గ్రామంలో రాత్రి వేళల్లో పంట పొలాలను పందులు నాశనం చేస్తుండడంతో పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు రైతులు పందులు తమ పంటలను నాశనం చేయకుండా ఫుండేందుకు రక్షగా వలలు అమర్చుకున్నారు. ఇలా పి.రాంబాబు అనే రైతు పొలంలో శుక్రవారం రాత్రి పందుల నివారణ కోసం వల అమర్చాడు. శనివారం ఉదయం పొలంలోకి వెళ్లి చూసేసరికి భారీ కొండ చిలువ వలకు చిక్కుకుని కదల్లేని పరిస్థితిలో కనిపించింది. దీంతో భయభ్రాంతులకు గురైన స్థానిక రైతులు ఈ కొండచిలువను హతమార్చారు. ఈ వీడియో, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**



కార్తీక మాసం సందర్భంగా మండలంలోని ప్రధాన ఆలయమైన శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తెల్లవారు జామునుంచే బారులు తీరారు. శనివారం ఉదయం నుంచే భక్తులు బంధురు సరస్సులో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం దీపాలు వెలిగించిన అనంతరం శివాలయాన్ని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గోవిందనామ స్మరణతో ఆలయం మారు మ్రోగింది. స్వామివారిని పురోహితులు పువ్వులతో విశేష అలంకరణ చేశారు. శివాలయంలో భక్తులు దీపారాధన చేసినంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా స్త్రీ శక్తి దివస్

**పాడేరు, నవంబర్19,(ప్రభాతవార్త**



శనివారం పాడేరుగిరిజన గురుకుల కళాశాలలో వీరనారి ఝన్సీ లక్ష్మీబాయి జయంతి (స్త్రీ శక్తి దివస్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగెన్ని ఆనంద్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముందుగా ఝన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూల మాల వేసి స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ పూర్వ కార్యకర్త మినుముల గోపాలకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో పోరాటం చేసిన వీరనారి ఝన్సీ లక్ష్మి బాయి స్త్రీలు అంటే అబలా కాదు సబలా అని నిరూపించిందన్నారు. ఏబీవీపీ గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగెన్ని ఆనంద్, జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అల్లంగి మహేష్ బాబు, హుకుంపేట మండల కన్వీనర్ సేపా సత్తిబాబు, మోహన్, మల్లేష్, బంగారు బాబు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్డీవోను కలిసిన రెవెన్యూ ఉద్యోగులు

**నక్కపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త**

నర్సీపట్నం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన హెచ్‌బి జయరాంను శనివారం తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో నక్కపల్లి డిటి నీరజ ఆర్ఐ నర్సింగరావు, శ్రీపాద ప్రసాదాచార్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో మండలానికి సంబంధించిన పలు రెవెన్యూ పరమైన విషయాలను డిప్యూటీ తహశీల్దార్ నీరజ తెలిపారు.

## జగనన్న క్రీడా సంబరాలు-2022 బ్రోచర్ ఆవిష్కరణ

**పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త**



శనివారం జగనన్న క్రీడా సంబరాలు-2022 బ్రోచర్‌ను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రంపచోడవరం, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పోస్టర్, బ్రోచర్‌ను విడుదల చేశారని, జిల్లా క్రీడా ప్రధాన శిక్షకులు జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కళాశాల సెమినార్ హాల్ నందు ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించడమైనది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వనుము చిట్టబ్బాయి మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క విశిష్టతను వివరిస్తూ విద్యార్థులు అందరూ కూడా పుస్తక పఠనం అలవరచుకోవాలని, పుస్తక పఠనంతో జ్ఞానం చేకూరుతుందని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.టి. ఎన్. రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సమయాన్ని వృధా చేయకుండా లైబ్రరీలో ఉన్నటువంటి పుస్తకాలను చదువాలని తెలిపారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు డా.రమేష్ బాబు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ గురించి తెలియజేస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని తెలియజేశారు. వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులుకు కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి అబ్బాయి చేతులు మీదుగా బహుమతి ప్రధానం చేయడమైనది. సీనియర్ అధ్యాపకులు మురళీధర్, గ్రంథాలయ ఇన్‌ఛార్జి కుమారి అనిత, బి.మణికుమార్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

### గిరిజన విద్యార్థుల్లో మనోధైర్యం నింపిన పిఓ, ఐటిడిఎ పిఓ ఆర్.గోపాల కృష్ణ



**పాడేరు, నవంబర్ 19,ప్రభాతవార్త**

గిరిజన విద్యార్థుల సంరక్షణపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల(నెంబర్-1)ను సందర్శించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థి పాంగి నవీన్ మృతిపై ఆరా తీశారు. సంఘటన జరిగిన తీరును, సిబ్బంది తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని నింపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టి, విద్యార్థుల హాజరు పట్టి, పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులు అత్యవసరమైతే గాని సెలవులు పెట్టకూడదని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్. రజిని, పాఠశాల ఉపాధ్యాయులు జీవివి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశంలో పాడేరు నియోజకవర్గ నేతలు

**పాడేరు, నవంబర్19,ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం, మంగళగిరిలో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశానికి అల్లూరి జిలా పాడేరు నియోజకవర్గం నుంచి టిడిపి బొర్రా నాగరాజు, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ యం వివి ప్రసాద్, మాజీ మంత్రి ఎమ్.మణి కుమారి, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ హాజరయ్యారు.

## ఇరడాపల్లి పంచాయితీలో పర్యటించిన ఎంపీడీఓ

**పాడేరు, నవంబర్ 19 ప్రభాతవార్త**



పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయితీలో పాడేరు ఎంపీడీఓ సాయి నవీన్ డి.సొలములు, వై.సొలములు, సరియపల్లి, ఎస్.బొడ్డపుట్టు గ్రామాలలో శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా స్కూల్స్, అంగన్వాడీ పరిశీలించారు. ప్రజలు ఇచ్చిన వినతులు స్వీకరించారు. సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజలు విసమామిడి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పిల్లలు స్కూల్‌కి వెళ్ళటానికి గెడ్డ దాటడానికి, వర్షకాలం సమయంలో అత్యవసర సేవలు పొందాలన్న చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించి వినతిపత్రం అందజేశారు. ఎంపీడీఓ తప్పకుండా బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ గల్లేలి అశ్విజా, ఎంపీటీసీ ముదిలి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ యూత్ ఉపాధ్యక్షుడు గల్లేలి లింగమూర్తి, వార్డు నెంబర్ కొర్రు నడిపన్న, సెక్రెటరీ మురళి మనోహర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జలపాతంలో జారిపడి గిరిజన విద్యార్థిని మృతి

**అనంతగిరి, నవంబర్ 19 ప్రభాతవార్త**



మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాటిగూడ జలపాతం వద్ద ప్రమాదవశాత్తు జారిపడి గిరిజన విద్యార్థి మృతి చెందింది. అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితియ సంవత్సరం హెచ్ఈసి గ్రూపు చదువుతున్న జనం జయంతి (17) అనే గిరిజన విద్యార్థిని జలపాతం తిలకించేందుకు తోటి స్నేహితులతో కలసి తాటిగూడ వెళ్లారు. జలపాతం వద్ద ప్రమాదవశాత్తు జారిపడి ఘటన స్థలంలోనే మృతి చెందింది. దీనిపై అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏపీ సీఎం కప్ ప్రైజ్ మనీ టోర్నమెంట్ బుక్ విడుదల



**యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ సీఎం కప్ ప్రైజ్ మనీ టోర్నమెంట్ బుక్‌ని శనివారం ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చాలా ప్రతిభగల క్రీడాకారులున్నారని అలాంటి వారిని గుర్తించి, మంచి శిక్షణ అందిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదుగుతారు. ఏపీలోని గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేలా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ టోర్నీ నిర్వహిస్తురన్నారని ఎమ్మెల్యే అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లా రమకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపిపి గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తా, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, డాక్టర్ త్రినాధ్ తదితరులు ఉన్నారు.

## మరుగుదొడ్లను వాడదాం.. బహిరంగ మలవిసర్జన నిర్మూలిద్దాం

**ఆనందపురం, నవంబర్ 19, ప్రభాతవార్త**



మరుగుదొడ్లను వాడదాం.. బహిరంగ మలవిసర్జన నిర్మూలిద్దామని శనివారం ఆనందపురం హైస్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ మరుగుదొడ్ల రోజు సందర్భంగా ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఆర్డబ్ల్యూ ఎస్ఈఈ శివ ప్రసాద్ పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలించడం, బహిరంగ ప్రదేశాలు చెత్త వెయ్యరాదన్నారు. ఇంటిలోని తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాల్లో ఉన్న హరిత రాయబారు లకు అందించాలన్నారు. ఇంటి చుట్టూ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికినీటికాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ కార్తీక్ పంచాయితీ గ్రామ కార్యదర్శి శ్రీ రామ్ మూర్తి(బాబీ), సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ సమస్య వచ్చినా నాకు తెలియజేయండి : ఎమ్మెల్యే

### కళాశాల విద్యార్థులకు తన ఫోన్ నెంబర్ చెప్పిన ఎమ్మెల్యే

**యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త**

పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు)కి తెలియడంతో ఈ విషయంపై పలువురుతో సంప్రదింపులు జరిపిన అనంతరం శనివారం కళాశాలకి వచ్చారు. మొదటిగా కళాశాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఇన్ని విషయాలు కళాశాలలో జరుగుతున్నప్పటికి ఎందుకు తెలియపరచలేదని సిబ్బందిని ప్రశ్నించారు. దీనిపై సిబ్బంది పలు సమాధానాలు ఇచ్చారు. తాను ఇక్కడే విద్య అభ్యసించానని, ఇక్కడ జరుగుతున్న పరిణామాలు తనను చాలా ఇబ్బందులకు గురిచేశాయని తన దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధ్యాపకులను ప్రశ్నించారు. విద్యార్థులు దగ్గర్నుంచి డబ్బులను ఎందుకు వసూలు చేశారని ప్రశ్నించగా ఇక్కడ పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగిందని తమకు ఎటువంటి సమాచారం లేదని, దేని గురించైనా అడిగితే బెదిరిస్తున్నారని అధ్యాపకులు ఎమ్మెల్యే రమణమూర్తి రాజుకి విన్నవించారు. ఇకనైనా కళాశాలలో ఏ విధమైన సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాల మనందరిది అని విద్యార్థులకు ఎటువంటి సమస్యలున్నా తనకి వెంటనే తెలియజేయాలంటూ ఆయన కాంటాక్ట్ నెంబర్ ఇచ్చారు. అనంతరం కళాశాల విద్యార్థినులు బదిలీ అయిన ఇద్దరు అధ్యాపకులను కళాశాలకి తిరిగి తీసుకురావాలంటూ ఎమ్మెల్యేని అడగగా ఆయన ఆ విషయంపై సానుకూలంగా స్పందించారు. శుక్రవారం వరకు కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన వినోద్ బాబు వేరే కళాశాలకు బదిలీ అయినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, ఎంపీపీ గోవింద్, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నాగేశ్వరరావు, గుప్త, వైఎస్ ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దొర, కొండబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు పాటుగా పలువురు ఉన్నారు.

## బొకారో ఎక్స్‌ప్రెస్ ముందు నిరసన తెలిపిన ప్రయాణీకులు

**యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త**



మండలంలో రేగుపాలెం రైల్వే స్టేషన్ వద్ద శనివారం 300 మంది ప్రయాణీకులు రైలు ముందు నించుని తమ నిరసన వ్యక్తం చేశారు. బొకోరో ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో జనరల్ టికెట్ తీసుకుని రిజర్వేషన్ బోగీలో ప్రయాణిస్తున్న అదే బోగీలో రిజర్వేషన్ చేయించుకున్న వారిచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు రేగుపాలెం రైల్వే స్టేషన్ వద్ద దించేశారు. దీనితో వారు ట్రైన్ ముందు నిరసన తెలియజేశారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తక్షణమే యలమంచిలి పట్టణ ఎడిషినల్ ఎస్సై కె.వెంకట్రావ్ తన సిబ్బందితో రేగుపాలెం రైల్వేస్టేషన్‌కి చేరుకుని ప్రయాణికులు ఇటు రైల్వే సిబ్బందితో మాట్లాడి సమస్యను సద్దుమణిగేలా చేసిన అనంతరం ట్రైన్ బయల్దేరింది. ఈ సందర్భంగా ఆ ట్రైన్ రెండు గంటలపాటు రేగుపాలెం స్టేషన్లో ఆగిపోవడంతో ప్రయాణికులు కొంత మేరకు ఇబ్బంది పడ్డారు.

## ట్రాఫిక్ హెచ్.సి.స్వామి నాయుడు మానవతా దృక్పథం

**భీమునిపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త**

ఎమ్.వి.పి. ట్రాఫిక్ హెచ్.సి.స్వామినాయుడు మానవతా దృక్పథం చూపారు. నవంబర్ 7న కార్తీక పౌర్ణ మి సందర్భంగా స్వామి నాయుడు తన భార్య ఇం దిరతో కలిసి తన అత్తవారి ఇంటికి భీమిలి వెళ్ళాడు. ఆరోజు రాత్రి భీమిలి నుండి విశాఖపట్నం వెళ్లుచుండగా ఏ.ఎమ్.జి. స్కూల్ స్పీడ్ బ్రేకర్ వద్ద జీబ్రా లైన్స్ లేకపోవడం చేత చీకటిలో తన భార్య ఇందిర పడిపోయంది. విశాఖ నుండి వస్తున్న ఒక కారును ఆపి అతను వెంటనే నాయుడు డాక్టర్ వద్దకు తీసుకువెళ్లాడు. తలకి బలమైన గాయం తగలడంతో రక్తం విపరీతంగా పోవడంతో కుట్లు పడ్డాయి. కుడి జబ్బకు ఫ్రాకచర్ అవ్వడం వలన బంధువులు సహాయంతో వైజాగ్ సెవెన్ హిల్స్ హాస్పిటల్లో జాయిన్ చేశారు. జబ్బకు ఆప రేషన్ కూడా జరిగింది. ఇటీవల భార్య కోలుకుంది. తన భార్య లాగా ఇంకొకరికి జరగకూడదని స్వామి నాయుడు మానవతా దృక్పథంతో శనివారం భీమిలి డైరెక్ట్ రోడ్డులోని యోగ సెంటర్ వద్ద, ఏ.ఎమ్.జి. వద్ద, భీమిలి క్రాస్ రోడ్డు వద్ద గల స్పీడ్ బ్రేకర్స్‌కు జీబ్రా లైన్స్ అతని సొంత నిధులతో వైట్ పెయింట్స్ జీబ్రా లైన్స్ వేసి శ్రమదానం చేశారు. గతంలో ఇతను చేసిన సేవలకు సి.పి. నుండి రివార్డు కూడా పొందారు.

## అనారోగ్యంతో ముగ్గురు మృత్యువాత... ఒకే కుటుంబంలో ఇద్దరు

**ముంచంగిపుట్టు, నవంబర్ 19 ప్రభాతవార్త**

మండలంలో గల పెదగూడ పంచాయితీ అనారోగ్యంతో బాధపడుతూ ముగ్గురు గిరిజనులు మృత్యువాత పడ్డారు. అందులోఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాధ ఛాయలు అలముకున్నాయి. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెదగూడ పంచాయితీలోని సారధి గ్రామానికి చెందిన వెచ్చంగి చిన్నమి (45) గతంలో ఇంటి గోడ కాలుపై పడడంతో గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందింది. అదే కుటుంబానికి చెందిన వెచ్చంగి మోహన్‌రావు (63) అనే గిరిజనులు గత కొన్ని రోజులుగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో సారధి గ్రామంలో విషాధచాయలు అలముకున్నాయి. ఇదే పంచాయితీ గలగండ గ్రామంలో పాంగి సోంబరి (62) సైతం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందింది. ఒకే రోజు పంచాయితీలో ముగ్గురు మృతి చెందడంతో ఆ పంచాయితీ సర్పంచ్ బాబూరావు, ఎంపీటీసీ సభ్యులు, గణపతిలు మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన వారికి నివాళులర్పించారు.

## త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**ముంచంగిపుట్టు, నవంబర్ 19 ప్రభాతవార్త**



త్వరితగతిన మంజూరైన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో గల జర్రెల పంచాయితీ మండిభ గ్రామంలో శనివారం మండల గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు పీఎం జెవై ద్వారా మంజూరైన గృహాలకు గ్రౌండింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం పీపీ సీతమ్మ మాట్లాడుతూ పీఎంజెవై ద్వారా ప్రతి నూతన గృహానికి రూ.2లక్షల 15వేలు మంజూ రైందని లబ్ధిదారులు సొంతింటి కలను వేగంగా పూర్తి చేసుకుని కలన సాకారం చేసుకోవాలని హౌసింగ్ అధికారులు సైతం లబ్ధిదారులకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జర్రెల సర్పంచ్ భాగ్యవతి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సాయికుమార్, శంకరరావు, వైసీపీ నేత సురేష్ పాల్గొన్నారు.



## లెండిలో ఉత్సాహంగా స్వాగత సభ

**భీమునిపట్నం, నవంబర్ 19,ప్రభాతవార్త**

జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌ను ఆహ్వానించే సంప్రదాయంలో భాగంగా, శనివారం కళాశాల ఆవరణలో స్వాగత కార్యక్రమం జరిగింది. వెంకట చలపతి హెచ్ఆర్ డైరెక్టర్, వర్చుసా, సీఎస్సీఈ డిపార్ట్‌మెంట్‌కు అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐటి ఎల్లప్పుడూ అవకాశాల సమూహానికి పెద్ద పీట అన్నారు. సీఎస్ఎస్ఈ, సీఎస్ఐటి విభాగాల్లో అతిథిగా వచ్చిన అమెజాన్ హెచ్ఆర్ మేనేజర్ శ్రీకాంత్ సింహాద్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో స్పష్టత, సృజనాత్మకత జీవితంలో మరింత పైస్థాయికి తీసుకువెళుతుందని అభిప్రాయం పడ్డారు. పెన్నాంట్ టెక్నాలజీస్ హెచ్ఆర్ డైరెక్టర్ రవివర్మ దాట్ల మెకానికల్ విభాగంలో అతిథిగా పాల్గొని మెకానికల్ ఇంజనీర్లకు అన్ని రంగాల్లో అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని చెప్పారు. ఎంకోర్ టెక్నాలజీస్ డైరెక్టర్ సాయి శ్రీనివాస్ అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన ఇ-వెహికల్స్, సోలార్, విండ్ పవర్ మొదలైన వాటిలో చాలా పెద్ద అవకాశాలను తెరవబోతోందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, కళాశాల ఛైర్మన్ పి.మధుసూదనరావు, వైస్ ఛైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కె.శివరామకృష్ణ వారి అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ హరిబాబు తమ్మినేని, డాక్టర్ ఏ.వి. పరాంకుశం, ప్లేస్‌మెంట్ డీన్ జి. ప్రకాష్‌బాబు, అన్ని విభాగాల అధిపతులు డాక్టర్ రామారావు డాక్టర్ సుబ్బరామయ్య, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ ఎం రాజన్‌బాబు, డాక్టర్ పీడీ శైలజ, జి. సతీష్ కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాలు వేర్వేరుగా కార్యక్రమాన్ని నిర్వహించగా, కళాశాల పూర్వ విద్యార్థులు బాల మణికంఠ సాంకేతిక విశ్లేషకులు ఇన్ఫోసిస్, క్వాలిటెస్ట్‌లో ఇంజినీర్లుగా పనిచేస్తున్న బి. నీహారిక, ఎం.గీత కె.భరద్వాజ్, సీనియర్ డేటా ఇంజనీర్, ఐటిఐ ఇన్ఫోటెక్, సందీప్, కె.శంకరరావు, గణేష్‌లు తమ అనుభవాలను విద్యార్థులకు వివరించారు.

## ఓక్రిడ్జ్‌లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

**భీమునిపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త**



ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం వార్షిక క్రీడా దినోత్సవాన్ని శనివారం జరుపుకుంది. మొత్తం నాలుగు హౌస్‌లోని విద్యార్థులు అనగా రవీంద్రనాథ్ ఠాగూర్, మదర్ థెరిసా, అమర్త్యసేన్, సి.వి. రమన్ హౌస్ వాళ్లు ట్రోఫీని కైవసం చేసుకోవడానికి తమలో తాము గట్టిగా పోటీ పడ్డారు. స్కూల్ ప్రిన్సిపాల్ శైల భమిడిపాటి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. స్పోర్ట్స్ కెప్టెన్ ఏంజెలా, ఇతర పాఠశాల ఛాంపియన్‌లు జ్యోతిని మరింత ముందుకు నడిపిం చారు. మా ప్రాథమిక, సీనియర్ విద్యార్థులచే ఫ్లాగ్ డ్రిల్, వింగ్ డ్రిల్, లెజిమ్ డ్రిల్, అంబ్రెల్లా డ్రిల్ వంటి అనేక ఇతర విన్యాసాలతో మైదానం కనువిందు చేసింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు సభికులను ఆకట్టుకున్నాయి. బీసీసీఐ మాజీ సెలక్టర్ ఎం.ఎస్.కె. ప్రసాద్, క్రికెట్ పిచ్‌ను ప్రారంభించి క్రీడాపోటీలను ప్రారంభించారు.

# గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



ఇచ్ఛాపురం, నవంబర్ 19 (ప్రభాతవార్త) : పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి పురుషోత్తపురం స్వాగతవాటిక సమీపంలో గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్‌చేసినట్లు సిఐ డివివి సతీష్‌కుమార్ చెప్పారు. సర్కిల్ కార్యాలయ ఆవరణలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టణ ఎస్సై కె.గోవిందరావుకు వచ్చిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారుల సమక్షంలో సోదాలు నిర్వహించగా ఒడిశా కె.సువాని గ్రామానికి చెందిన ఘనశ్యామ్‌బెహెరా గజపతి జిల్లా నుంచి 33 కిలోల గంజాయిని ద్విచక్ర వాహనంపై తీసుకు వచ్చినట్లు చెప్పారు. వీటిని పురుషోత్తపురం గ్రామానికి చెందిన రెయ్యి త్రినాథ్ మరియు పైల వాసులకు అమ్మకం నిమిత్తం అందిస్తుండగా ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్‌లు, ద్విచక్ర వాహనం స్వాధీన పర్చుకున్నట్లు చెప్పారు. గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని చెప్పారు. గజపతి జిల్లా ఉదయ్‌పూర్ తదితర ప్రాంతాల నుంచి గంజాయిని మూటల్లో తీసుకు వచ్చి ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా స్థానిక వ్యాపారులు పైవే పక్కన ఉన్న పాన్‌షాప్‌లలో చిన్నచిన్నప్యాకెట్లుగా చేసి లారీ డ్రైవర్లుకు, ఇతరులకు విక్రయిస్తున్నట్లు తెలిసిందని సిఐ చెప్పారు. ముగ్గురిని అరెస్ట్‌చేసి కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

# గ్రంథాలయాల్లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, నవంబర్ 19 (ప్రభాతవార్త) : మండల కేంద్రం సంతబొమ్మాళి, నౌపడ శాఖ గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతబొమ్మాళి గ్రంథాలయంలో ఎంపిడిఓ ఉమాసుందరి జ్యోతి ప్రజ్వలన చేసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిశ పోలీసులు శ్రావణి, సుజాత దిశా యాప్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు రంగోళి పోటీలు నిర్వహించారు. నౌపడ శాఖ గ్రంథాలయంలో మాజీ సర్పంచ్ పీరుపల్లి రాజశేఖర్ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్ వంటి అత్యున్నత పదవులు అలంకరించి రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి బి.రూపావతి, ఆదర్శ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పి.ప్రేమకుమారి, సంధ్య పాఠకులు పాల్గొన్నారు.

# రౌడీలా వ్యవహరిస్తున్న చంద్రబాబు



కంచిలి, నవంబర్ 19 (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రౌడీలా వ్యవహరిస్తున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు చంద్రబాబు పర్యటనలో సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని వైఎస్సార్ పార్టీ నాయకులకు బట్టలు ఊడదీసి కొడతామని చెప్పడం ఎంత వరకు సమంజసమని చెప్పారు. 40 సంవత్సరాలు అనుభవం ఉన్న నాయకుడు మాట్లాడే మాటలు ఇవేనా అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో ప్రజలు చూపిస్తున్న ఆదరణను చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని అన్నారు. వైఎస్సార్ పార్టీ నాయకులను రౌడీలు, గుండాలు అని చెప్పి వారి మాటలు రౌడీ మాటల్లా ఉన్నాయని చెప్పిన చంద్రబాబునాయుడు తాను మాట్లాడిన భాష ఏ భాషో చెప్పాలని అన్నారు. చంద్రబాబు పాలనలో అంతా గుండాయిజం జరిగిందని చెప్పారు. ఒకే రాజధానితో అభివృద్ధి శూన్యమని, వికేంద్రీకరణతో ఆంధ్రరాష్ట్రం అగ్రపథంలో ఉంటుందని చెప్పారు. కర్నూలులో న్యాయ రాజధాని, ఉత్తరాంధ్రలో పరిపాలన రాజధాని, విజయవాడలో లెజిస్లేటివ్ పరిపాలన ఏర్పాటు చేస్తే అన్ని ప్రాంతాలుఅభివృద్ధి చెందుతాయని చెప్పారు. చంద్రబాబు మాటలకు ప్రజలు భయపడుతున్నారని అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తారని చెప్పారు.కార్యక్రమంలో బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు, ఎంపిపి పైల దేవదాసురెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మిడి రాందాసు, మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ఆర్‌బికె అధ్యక్షులు లద్దుకేశరపాత్రో, ఎస్‌ఆర్‌సిపురం సర్పంచ్ దొక్కరి బలరాం, సర్పంచ్ సంఘం అధ్యక్షులు యారాడ ఆనంద్, దుర్గాశి ధర్మారావు, లోకేష్‌రెడ్డి, బీన ఢిల్లీరావు, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



టెక్కలి, నవంబర్ 19 (ప్రభాతవార్త) : భారతరత్న, దివంగతనేత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 105వ జయంతి ఉత్సవాలు టెక్కలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం చేశారు. కోట చిన్నబాబు, బమ్మిడి ముఖలింగం, పొట్నూరు రామ్మూర్తినాయుడు, రిక్క సూర్యకుమారి, తంగుడు అప్పారావు, మురళీలను సాలువతో సత్కరించారు. అనంతరం 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదనరావు అధ్యక్షతన స్వాగతోపన్యాసం చేయగా జిల్లా అధికార ప్రతినిధి పేడాడ పరమేశ్వరరావు, సేవాదళ్ జాతీయ కార్యదర్శి బమ్మిడి గంగాధర్, రాష్ట్ర బీసీసెల్ అధ్యక్షులు సనపల అన్నాజీరావు, ఇన్‌చార్జ్ చింతాడ దిలీప్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు లలితా ఈశ్వరి, రాష్ట్ర ఐటిసెల్ కన్వీనర్ భాస్కరబాబు, జిల్లా నాయకులు పైడి నాగభూషణరావు, టి.మధుసూదనరావు, పొట్నూరు ఆనందరావు, మంత్రి నరసింగరావు, సాసుమను ధర్మారావు, చింతాడ పార్వతీశం, ద్రోణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



సంతబొమ్మాళి, నవంబర్ 19 (ప్రభాతవార్త) : మండలంలోని పలు పంచాయతీలలో ఖాళీగా ఉన్న 14 వాలంటీర్ల పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ ఉమాసుందరి ఒక ప్రకటనలో తెలిపారు. కాకరాపల్లిలో 3, గోవిందపురంలో 2, సంతబొమ్మాళిలో 2, దండుగోపాలపురం, నౌపడ, మరువాడ, మూలపేట, ఉమిలాడ, వడ్డితాండ్ర, వడ్డివాడ పంచాయతీలలో ఒక్కో వాలంటీర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పోస్టుల కోసం దరఖాస్తులను ఈ నెల 22లోగా చేసుకోవాలని, అర్హులను ఈ నెల 25వ తేదీన నియమిస్తామని ఎంపీడీఓ తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు

పాతపట్నం, నవంబర్ 19 (ప్రభాతవార్త) : స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అదే విధంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. శాఖ గ్రంథాలయాధికారి కళ్ల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కె.మణికుమార్, హెచ్ఎం కోసూరి ఈశ్వరి ఆచారి, ఇంగ్లీష్ అసిస్టెంట్ తేజేశ్వరరావు, పిఇటి రజనీకాంత్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమ అభివృద్ధికి కార్మికులంతా కృషి చేయాలి

– అరబిందో ఫార్మా కార్పొరేట్ హెచ్ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు



రణస్థలం, నవంబరు 19 (ప్రభాతవార్త) : కార్మికులంతా చిత్తశుద్ధితో కర్తవ్యాన్ని నిర్వర్తించి అరబిందో ఫార్మా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని ఆపరిశ్రమ కార్పోరేట్ హెచ్ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ యుఎన్‌బి రాజు కోరారు. పారిశ్రామికవాడ పైడిభీమవరంలో అరబిందో ఫార్మాలో శనివారం పరిశ్రమ కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులు మరియు కార్మికుల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉత్పన్నమైన విపరీత పరిణామాలతో అనేక రంగాలతో పాటు ఫార్మా పరిశ్రమ కూడా ఎటువంటి ఒడిదుడుకులను ఎదుర్కొవాల్సి వచ్చిందని అటువంటి తరుణంలో కూడా కార్మికుల సంక్షేమాన్ని విస్మరించకుండా వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిందన్నారు. కార్మిక చట్టాలు నిర్ణయించి కార్మిక వేతనాల కంటే అదనంగా కార్మికులకు జీతభత్యాలను పరిశ్రమ అందిస్తుందని అటువంటి ఈ పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడేలా కార్మికులంతా క్రమశిక్షణతో పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పరిశ్రమ హెడ్ హెచ్ఆర్ అండ్ అడ్మిన్ కె కమలాకర్‌రెడ్డి, పి.తిరుమలరావు, పి.గౌరీశంకర్‌కుమార్, డి.సుందరరావు, పలువురు కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాలకొండ పట్టణం క్లీన్ సిటీగా తయారు కావాలి

పారిశుధ్యంపై భారీ అవగాన ర్యాలీ – పాల్గొన్న ఎంఎల్‌సి, సబ్‌కలెక్టర్లు



పాలకొండ, నవంబర్ 19 (ప్రభాతవార్త) పాలకొండ నగరపంచాయతీ రానున్న రోజుల్లో క్లీన్ సిటీగా తయారు కావాలన్నదే తన అభిమతమని, వాటి కోసం ప్రతి ఒక్కరు సహాయ సహకారం అందించాలని పాలకొండ రెవెన్యూ డివిజన్ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. శనివారం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాలకొండ పట్టణం సుందరంగా మారా లంటే ప్రతి ఒక్కరు సహకరిస్తేనే సాధ్యమన్నారు. మొక్కలు నాటడం, చెత్తాచెదారం బయటకు పారబోయకుండా కార్మికుల ద్వారా డంపింగ్‌యార్డులకు తరలిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్త చేశారు. సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ తాను ఎన్నో ప్రదేశాలు చూశానని కానీ పాలకొండ పట్టణంలో మాత్రం భిన్నంగా కనిపిస్తోందన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పారబోయడం, డ్రైనేజీలు పరిశుభ్రం లేకపోవడం బాధాకరమన్నారు. వ్యాపారస్తులు, నివాసం పొందిన ప్రజలు ముందుగా పారిశుధ్యంపై అవగాహన పొంది మున్సిపల్ కార్మికుల ద్వారా చెత్తను పార ద్రోలడం సేకర్తుకోవాలని సూచించారు. ఇకపై షాపుల వద్ద, గృహాల వద్ద చెత్త చెదారం కనిపిస్తే సంబంధిత యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ నుండి రెవెన్యూ డివిజనల కార్యాలయం వరకు చిన్నారులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రోడ్లపై చెత్తవేయరాదని, మొక్కలు నాటాలని, తదితర నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి, సబ్‌కలెక్టర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారి, కౌన్సిలర్లు కొరికాన గంగు నాయుడు, కొంచాడ అరుణ్, పల్లా భాను, తూముల లక్ష్మణరావు, కల్లూరి మోహనరావు, భాసూరు కాంతారావు సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

# మెగా ఉచిత మహిళ ఆరోగ్య శిబిరం



మందస, నవంబర్ 19 (ప్రభాతవార్త) : మందస మండలంలో క్యాన్సర్ అవగాహన సదస్సును గాయత్రి చారిటబుల్ ట్రస్టు అధినేత కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో వికాస తరంగిణి సౌజన్యంతో ఈ కార్యక్రమం శ్రీవాసు దేవాలయం ఆవరణలో గల కళ్యాణ మండపంలో జరిగింది.పరీక్షలు నిర్వహించారు. కవిత కన్నారావు సేవలు మరువలేనివని శిబిరంలో పాల్గొన్న మహిళలు ప్రశంసించారు. శకుంతల (మహిళ ఆరోగ్య వికాస్ కన్వీనర్) చంద్రిక, ఉషశ్రీ (వికాస తరంగిణి జిల్లా కన్వీనర్), గాయత్రి చారిటబుల్ ట్రస్టు సభ్యులు మార్పు వెంకటేశం, ప్రధాన మన్మధరావు, సీపాన కరుణాకర్, కొంచాడ సురేష్‌కుమార్, జగదీష్ పండా, బమ్మిడి ఖగేష్, బి.ప్రమీల, సుధారాణి, అనిల్ పాల్గొన్నారు.

# స్కూలు పిల్లలంతా యూనిఫాం ధరించాలి : ఎపిఎం పైడి కూర్మారావు



ఆమదాలవలస, నవంబర్ 19 (ప్రభాతవార్త) : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న బాల, బాలికలంతా స్కూలుకు వచ్చిన ప్పుడు విధిగా యూనిఫాం ధరించాలని మండల విద్య మరియు సమగ్రశిక్ష అధికారి, ఎపిఎం పైడి కూర్మారావు వివరించారు. ప్రభుత్వం ఎంతో ఉన్నతమైన ఆశయంతో ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకూడదన్న ఉద్దేశ్యంతో డ్రాప్ అవుట్స్ లేకుండా శతశాతం అక్షరాస్యతను సాధించే సంకల్పంతో అమ్మఒడి పథకంతో పాటు అందిస్తున్న జగనన్న విద్యాకానుక పథకం ద్వారా కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మన ఊరు మన బడులలో చదువు కుంటున్న పేద పిల్లలు, చిన్నారులు హుందాగా ఉండాలన్న సంకల్పంతో అందిస్తున్న యూనిఫాం, షూ, బెల్ట్, బ్యాగు తదితర అన్నింటిని సక్రమంగా వినియోగించుకునేటట్లు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల కమిటీలు బాధ్యత వహించాలని సూచించారు. స్థానిక శ్రీనివాసాచార్యులపేట పాఠశాల పరిశీలనలో మధ్యాహ్న భోజనంతో పాటు, పాఠశాల పరిసరాలను పరిశీలించి స్కూల్ లోపల, బయట సక్రమంగా ఉండేటట్లు పేరెంట్స్ కమిటీతో పాటు గ్రామస్తులంతా బాధ్యత వహించాలని తెలిపారు. పాఠశాలను దేవాలయంతో సమానంగా భావిస్తేనే మన పిల్లల భవిష్యత్తు కూడా బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాసరావుతో పాటుసచివాలయ సిబ్బంది, స్థానిక వైఎస్సార్ పార్టీ ప్రతినిధి గురుగుబెల్లి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పాలన స్ఫూర్తిదాయకం

– రాష్ట్ర బిసి సెల్ కన్వీనర్ సింహాద్రినాయుడు



రణస్థలం, నవంబర్ 19 (ప్రభాతవార్త) : నేటి రాజకీయ నేతలకు ఇందిరమ్మ పాలన ఎంతో స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బిసి సెల్ కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొత్తకోట్ల సింహాద్రినాయుడు అన్నారు. శనివారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సార్లు దేశ ప్రధానిగా రాజభరణాలు రద్దు, బ్యాంకులు జాతీయ కరణ, 20సూత్రాలు అమలు, పేదలకు భూమి పంపిణీ, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన ఇందిరాగాంధీ దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మి, మండల అధ్యక్షుడు కె.జోగినాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకుడు జగదీష్‌నాయుడు, సూరిబాబు, రాజు, ఎమ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 20 నవంబర్ 2022

# శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో లక్షదీపారాధన



కొత్తూరు, నవంబర్ 19 (ప్రభాతవార్త) : మండల కేంద్రమైన కొత్తూరు పారాపురం ప్రధాన రహదారిలో గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం కార్తీకమాస సందర్భంగా అంగరంగ వైభవంగా లక్ష దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక విలేకర్లకు తెలిపారు. లక్ష దీపారాధన కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. ఆలయానికి ఉదయం నుంచే భక్తుల తాకిడి ఉండడం విశేషం. లక్ష దీపారాధన కార్యక్రమంలో కొత్తూరు పారాపురం గ్రామాలకు చెందిన భక్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామల ప్రజలు పాల్గొన్నట్లు కమిటీ పేర్కొంది. అభయాంజనేయస్వామి వారిని భక్తులు దర్శించుకుని మనసులోని కోరికలు తీర్చమని వేడుకుంటూ తీర్థప్రసాదాలు స్వీకరించారన్నారు. అంతకంటే ముందు ఆలయప్రాంగణం ఆవరణలో బాణాసంచా పేల్చి సందడి చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు వందలాది మంది భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు.

# సచివాలయాల సేవలు మరింత చేరువ చేయాలి



బూర్జ, నవంబర్ 19 (ప్రభాతవార్త) : సచివాలయాల ద్వారా అందిస్తున్న సేవలు ప్రజలకు మరింత చేరువ చేయాలని సీతంపేట ఐటిడిఏ పిఓ బి.నవ్య ఆదేశించారు. శనివారం మండలంలోని కొల్లివలస, నీలాదేవిపురం, బూర్జ, ఎపిపేట సచివాలయాలను ఆమె సందర్శించారు. చలానా, రిజిస్ట్రేషన్స్ వంటి రికార్డులను పరిశీలించారు.సచివాలయ సేవలతో పాటు జగనన్నహౌసింగ్ నిర్మాణాల పనితీరు అలాగే ప్రభుత్వ భవనాల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా సచివాలయాలు వ్యవస్థ ద్వారా అర్హులైన పేదలను గుర్తించి తద్వారా ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేలా సచివాలయాల ఉద్యోగులు పని చేయాలని సూచించారు. దీంతో పాటు జగనన్న కాలనీల పురోగతిపై చర్చించారు. మండలంలోని వెల్‌నెస్ సెంటర్లు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు పనితీరు, రైతు భరోసా కేంద్రాలు, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఆమెతోపాటు ఎంపిడిఓ సురేష్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న ఉచిత లింగదీక్ష



జలుమూరు, నవంబర్ 19 (ప్రభాతవార్త) : శ్రీకాకుళం జిల్లాలో గల జంగమ జాతి వారికి ఉచితంగా లింగ దీక్ష డిసెంబర్ 4న జరుగుతుందని జిల్లా ఐక్య జంగం సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు సారవకోట విశ్వేశ్వరరావు తెలిపారు. చల్లవానిపేటలో ఆయన మాట్లాడుతూ ప్రతీకే మూడు వందల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా ఐక్య జంగం ఆధ్వర్యంలో జరుగుతుందని, రాష్ట్ర జిల్లా అధ్యక్షులు లోకనాథం ఆనందరావు, సత్యనాథం పర్యవేక్షణలో జరుగుతుందని వారు చేసిన కృషికి అభినందనీయమని తెలిపారు. అదే విధంగా మండల కార్యవర్గం సహకరిస్తుందని అన్నారు. డిసెంబర్ 4న ఈ కార్యక్రమం శ్రీకాకుళం కలెక్టర్ బంగ్లా వద్ద నిర్వహించబడుతుందని విశ్వేశ్వరరావు తెలిపారు.

# వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 8వ స్థానం సాధించిన ధనం



సంతబొమ్మాళి, నవంబర్ 19 (ప్రభాతవార్త) : ఉత్తరప్రదేశ్‌లో మోడీ నగర్‌లో ఇటీవల జరిగిన ఖేలో ఇండియా జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సంతబొమ్మాళి మండలం, గొదలాం గ్రామానికి చెందిన పాలిన ధనం 8వ స్థానం సాధించింది. ఈ మేరకు కోచ్ పిలక ధనుంజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ధనం గ్రామంలోనే శ్రీవీరాంజనేయ వ్యాయామ మండలిలో సీనియర్ వెయిట్ లిఫ్టర్ పిలక ధనుంజయ కుమార్ దగ్గర శిక్షణ పొందింది. గతంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో పలు పతకాలు సాధించింది. ప్రస్తుతం ధనం టెక్కలి బిఎస్ అండ్ జెఆర్ కళాశాలలో బిఎ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. జాతీయస్థాయిలో 8వ స్థానం సాధించిన ధనకి గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు.

# చంద్రబాబు వ్యాఖ్యలు సరికాదు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి, నవంబర్ 19 (ప్రభాతవార్త) : కర్నూలులో మాజీ సిఎం చంద్రబాబు మాట్లాడిన తీరు రాష్ట్ర ప్రజలందరూ చూశారని, వికృత చేష్టలు, అసభ్య పద జాలంతో మాట్లాడా రని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం బురద రామచంద్రాపురంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రిని దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిని నోటికొచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి ఓర్వలేక కడుపు మంటతో రగిలిపోయి అక్కసు వెళ్లగక్కారన్నారు. ప్రజలను కూడా చూస్తూ మహిళలు వినలేని భాషలో తిట్టడం చూస్తే చంద్రబాబుకి మతి భ్రమించినట్లుందన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం దాచుకోవడం మాత్రమే చేశారన్నారు. 2019లో చిత్తుగా ఓడించి ఇంటికి పంపినా సిగ్గు రాలేదా.. రానున్న ఎన్నికల్లో మళ్లీ అదే జరుగుతుందన్నారు.

ప్రభాత వార్త
రిపోర్టర్లు కావలెను
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
– 35 ఏళ్ళ లోపు వయస్సు – స్థానికంగా నివాసం ఇంటర్ లేదా డిగ్రీ
రిపోర్టర్లు కావలెను
శ్రీకాకుళం (స్టాఫ్ రిపోర్టర్), ఎచ్చెర్ల, లావేరు, పోలాకి, జి.సిగడాం, బామిని, నందిగాం, వజ్రపుకొత్తూరుకు రిపోర్టర్లు కావలెను.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 9848306312, 9848997281


## 'దాస్ కా ధమ్కీ' ట్రైలర్ అద్భుతం: నందమూరి బాలకృష్ణ

యంగ్ ప్రామిసింగ్‌హీరో విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ ట్రీట్స్ అందించారు.. తాజాగా తన చిత్రం దాస్ కా ధమ్కీ ఫస్ట్‌లుక్‌ను విడుదలచేవారు. ఇందులో ఇంటెన్స్ అవతారాల్లో కన్పించారు.. కాగా నటసింహ నందమూరి బాలకృష్ణ ఈ పాన్‌ఇండియా సినిమా తెలుగు ట్రైలర్‌నులాంచ్ చేశారు.. అద్యంతం ఆసక్తికరంగా సాగిన దాస్ కా ధమ్కీ ట్రైలర్ చాలా క్యూరియాసిటీని పెంచింది. విశ్వక్‌సేన్ 10 వేల కోట్ల టర్నోవర్ గల ఇండస్ట్రీ ధనికుడిగా, వెయిటర్‌గా ద్విపాత్రాభినయంలో కన్పించారు.. ధనికుడి మరణం తర్వాత అతని కంపెనీ, కుటుంబం ప్రమాదంలోపడుతుంది.. వెయిటరైన విశ్వక్‌ని. కంపెనీ, కుటుంబ బాధ్యతతీసుకోవాలనిరావు రమేష్‌కోరాతారు.. ధనవంతుడు



నిజంగా చనిపోయాడా? కంపెనీని విశ్వక్‌సేన్‌కుటుంబాన్ని కుప్పకూలే ్చందుకు ఎవరు ప్రయత్నిస్తున్నారు? అనేది ఆసక్తికరంగా ఉంది.. కథాంశం చాలా ఆసక్తికరంగా ఉంది. ఈచిత్రానికి దర్శకత్వం వహించిన విశ్వక్‌సేన్ అన్ని కమర్షియల్ హంగులను జోడించి పూర్తి వినోదాత్మకంగా రూపొందిం చారు. ఇందులో హ్యూమర్, రొమాన్స్, యాక్షన్, థ్రిల్స్, ఎమోషన్స్, డ్రామా ఉన్నాయి.. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.. ట్రైలర్‌చాలా అద్భుతంగా ఉందన్నారు.విశ్వక్‌సేన్‌కు అభినందనలు అని తెలిపారు. వండర్‌ఫుల్‌గా వర్క్‌చేశాడని అన్నారు.. ఎన్నో ఒడిదుడుకులుదాటి ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. తెలుగు ప్రేక్షకులు మంచి సినిమాను కొత్తదనంను ఎపుడూ ఆదరిస్తారని అన్నారు. ఈసినిమాకు ఆయననటనతోపాటు దర్శకత్వం చేయటం చాలా అరుదైన విషయం అన్నారు.. ఇలాంటి సినిమాలు చూస్తున్నపుడు నన్ను నేను ఊహించుకుంటానని అన్నారు. ఈచిత్రం థియేటర్‌లోచూడాల్సి సినిమా అన్నారు. టీంకు అభినందనలు అని అన్నారు. విశ్వక్ సేన్ మాట్లాడుతూ, బాలయ్యగారు ఎంత పవర్‌ఫుల్లో అంత స్వీట్ అన్నారు. కాల్ చేస్తే హాయ్ బ్రో అని ఎంతో ప్రేమగా పలకరిస్తారని అన్నారు. బాలయ్యగారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అందరికీ తప్పకుండా నచ్చేలా ఉంటుందన్నారు. నిర్మాత కరాటే రాజు మాట్లాడుతూ, తాను ఎన్టీఆర్ అభిమానిని అని బాలకృష్ణగారు ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయటం గొప్ప ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈసినిమాను పెద్ద విజయం అందుకోవాలని, అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## 'రణస్థలి' సెన్సార్ కార్యక్రమాలు కంప్లీట్

ధర్మ, బసవ అండ్ సురెడ్డి విష్ణు సమర్పణలో ఏజెప్రొడక్షన్ పతాకంపై ధర్మ (హీరో), చాందిని రావు (హీరోయిన్) ప్రశాంత్, శివ జామి, అశోక్ సంగా, నాగేంద్ర నటీనటులుగా పరశురామ్ శ్రీనివాస్ దర్శ కత్వంలో అనుపమ సూరెడ్డి నిర్మించిన చిత్రం రణస్థలి.. ఈచిత్రం విజయవంతంగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ సినిమా సెన్సా ర్ కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా చిత్ర నిర్మాత అనుపమ సూరెడ్డి మాట్లాడారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న మా రణస్థలి చిత్రానికి సెన్సా ర్ సభ్యులు సినిమాచూసి క్లీన్ ఎ సర్టిఫికెట్ అందించారన్నారు. ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినిమాచూసిన సభ్యుల బృందం నాతోపాటు మా టీమ్‌తోమాట్లాడుతూ, కొత్త డైరెక్టర్ అయినా పరశురామ్ గారు చాలా బాగా డైరెక్టుచేశారని అన్నారని తెలిపారు. డైలాగులు పవర్‌ఫుల్‌గా ఉన్నాయ న్నారు. ఈవిధంగా ప్రశంసలు అందిస్తూ మాకు చాలా ఆనందంగా ఉందన్నారు.. టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. మంచి కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నఈచిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందన్నారు. ఈసినిమాకు అంతాకష్టపడి పనిచేశామన్నారు.. ఈసినిమాను అందరూఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

## 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' నుంచి మరో సాంగ్

వెర్సటైల్ హీరో 'అల్లరి' నరేష్ ఎన్నికల అధికారిగా నటిస్తున్న సోషల్ డ్రామా మూవీ ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం.. ఈనెల 25న థియేటర్లలో విడుదల కానుంది.. అన్ని కార్యక్రమాలతో పాటుసెనాసర్‌ను పూర్తిచేసుకున్న ఈచిత్రం యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఇదిలా ఉండగా,



ఈచిత్రం నుంచి కోలోకోలోకోయిలా.. సాంగ్ లిరికల్ వీడియోను నిర్మాతలు విడుదలచేశారు.. మారేడుమిల్లి వాసుల సంబరాలను ఈపాట కనులపండువగా ఆవిష్కరించింది.. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రయత్నించే అల్లరి నరేష్‌కు గ్రామస్థులు ఘనస్వాగతం పలకటంతో పాట ప్రారంభమవుతుంది.. దేవుడిని ప్రార్థించటమే కాకుండా ఆఫీసర్ చేసిన అన్ని మంచి పనులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలుపుతారు. శ్రీచరణ పాకాల సంగీతం ఎనర్జిటిక్‌గా ఉంది.. అల్లరి నరేష్ తెల్ల చొక్కా పంచెలో కన్పించారు. ఈపాటకు అల్లరి నరేష్ చేసిన డ్యాను ్సలు అద్భుతంగటా ఉన్నాయి.. ఆనంది హాఫ్ శారీలో అందంగా కని ్పంచింది. ఎఆర్‌మోమన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని జీ స్టూడి యోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## ఆర్జీవీ చే 'గీత సాక్షిగా' లిరికల్ సాంగ్



యువకులు అమ్మాయిలపైతమ ప్రేమను, వ్యామోహాన్ని వ్యక్తం చేసే పద్ధతులు చాలానే ఉంటాయి.. ఆ ప్రేమను, వ్యామోహాన్ని పాట రూపంలోవ్యక్తం చేస్తేఎలా ఉంటుందో తెలుసా.. ఆ కిక్ మరోరేంజ్‌లో ఉంటుందని, ఈసినిమా హిస్టరీలో ఈ స్టైల్ ఆఫ్ సాంగ్స్ అన్ని చార్ట్‌బస్టర్‌లోటాప్‌లో నిలిచి ఓ ఊపుఊపేశాయని 'గీత సాక్షిగా' టీం పేర్కొంది. పుష్పక్, జెబిహెచ్‌ఆర్‌ఎన్‌కెల్ సమర్పణలో చేతన్ రాజ్ ఫిలిమ్స్ పతాకంపై ఆదర్శ్, చిత్ర శుక్లా, రూపేష్ శెట్టి ,శ్రీకాంత్ అయ్యంగార్‌తదితరులు నటిస్తున్నారు.. ఈచిత్రానిక అంథోని మట్టిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. చేతన్ రాజ్ నిర్మిస్తు న్నారు.. నిజ జీవితంలో సంఘటనల ఆధారగా తెర కెక్కుతున్న ఈచిత్రం నుంచి తాజాగా అబ్బా.. అబ్బా.. ఓ అబ్బాయా.. అనే సాంగ్‌ను సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఆవిష్కరించారు. సాంగ్ చాలా క్యాచీగా ఉందన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు మాట్లాడారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు..






## ఇది నాకు గొప్ప బహుమతి

స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ రోల్‌లో నటించిన తాజా చిత్రం యశోద.. ఈచిత్రం విడుదలైన ప్రేక్షకుల నీరాజనాలు అందుకుంటూ విజయం సాధించింది ఈసందర్భంగా సమంత అభిమానులు, తెలుగుప్రేక్షకుల నుద్దేశించి ఓ ప్రకటనచేశారు. 'యశోద' పై మీరు చూపిస్తున్న ప్రేమ, ఆదరణకు ధన్యవాదాలు. మీ ప్రశంసలు, మీరు ఇస్తున్న మద్దతుచూస్తున్నాను. ఇదేనాకు లభించిన గొప్ప బహుమతి.. సినిమాకు వస్తున్న స్పందన నాకెంతోసంతోషాన్ని ఇస్తోంది.. యశోద చిత్రాన్ని ప్రదర్శిస్తున్న థియేటర్లలోమీ సంబరాలు చూశాను.. సినిమా గురించి మీరుచెప్పిన మాటలు విన్నాను. దీనివెనుక మాచిత్ర బృందం అహర్నిశలు నిర్విరామంగా పడ్డ కష్టం ఉంది.. ఇపుడు నా మనసు గాల్లో తేలుతున్నట్టుగా ఉంది.. యశోద మీ ముందుకు రావటానికి కారణమైన వాళ్లకు, ఈ ప్రాజెక్టులోఇన్వాల్వ్ అయిన వాళ్లకు ఈ సందర్భంగా థాంక్స్ చెబుతున్నాను.. నా పైన, ఈ కథపైన నమ్మకం ఉంచిన నిర్మాత , శ్రీదేవి మూవీస్ శివలెంక కృష్ణప్రసాద్ గారికి కృతజ్ఞులు.. దర్శకులు హరి, హరీష్‌తో పనిచేయటం నాకు ఎంతో సంతోషాన్ని కల్గించింది.. ఈకథ కోసం ఎంతోరీసెర్చ్ చేశారు.. వరలక్ష్మీశరత్‌కుమార్‌గారికి , ఉన్నిముకుందన్ గారికి మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరితో పనిచేయటం నాకు ఎంతో ఆనందానిచ్చింది.సదా వినయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తునాను అంటూ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రకటనచేశారు.

## 'లవ్ టుడే' అందరికీ నచ్చే సినిమా: దిల్‌రాజు


ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం లవ్ టుడే.. ఇవాన హీరోయిన్‌గా నటించింది. తమిళంలో విడుదలైన ఈచిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తి ఘన విజయం అందుకుంది.. ఇప్పడీ సినిమాను నవంబర్ 25న విడుదల చేయటానికి నిర్మాత దిల్‌రాజు సిద్ధమవుతున్నారు.. తాజాగా ఈమూవీ ట్రైలర్, ఆడియో లాంచ్



వేడుకను నిర్వహించారు. వంశీ పైడిపల్లి, అనీల్ రావిపూడి, రాధికా శరత్‌కుమార్ బిగ్ సిడిని విడుదల చేశారు. ఈసందర ్భంగా దిల్ రాజు మాట్లాడారు. తమిళనాడులోచిన్న చిత్రంగా విడుదలైన లవ్ టుడే యాభై కోట్లకు పైగానే కలెక్ట్ చేసిందన్నారు. చాలా గొప్ప విషయం అన్నారు. ఈసినిమా తమిళ ట్రైలర్‌నుచూశానని, తర్వాత సినిమాకూడ చూశానని, రీమేక్ చేయాలా వద్దా అని ఆలోచించానని, రీమేక్ చేస్తే మ్యాజిక్ కాదు కాబట్టి డబ్ చేయాలని డిసైడ్ అయినట్టు తెలిపారు. సినిమా చూసినవారందరూ ఏదో ఒక పాత్రకు కనెక్ట్ అవుతారన్నారు.. నవంబర్ 25న మూవీ తెలుగులో రిలీజ్ అవుతుందనిఅందరికీ పిచ్చపిచ్చగా నచ్చుతుందన్నారు.కార్యక్రమంలో సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా, రాధికా శరత్‌కుమార్, ఏజీఎస్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ అర్చన, నటి రవీనా, హీరోయిన్ ఇవాన, హీరో , దర్శకుడు ప్రదీప్ రంగనాథ్, ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, వంశీ పైడిపల్లి తదితరులు మాట్లాడారు.

## ఇద్దరు అమ్మాయిల ప్రేమతో ... రాంగోపాల్‌వర్మ 'డేంజరస్'

కంపెనీ పతాకంపై రామ్‌గోపాల్‌వర్మ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'డేంజరస్'..దీనికి మా ఇష్టం అన్నది ఉపశీర్షికగా పెట్టారు అందాల తారలు నైనా గంగూలీ, అప్స ర రాణి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ముఖ్యపాత్రల్లో రాజ్‌పాల్ యాదవ , మిధున్ పురందర్ కన్పిస్తారు. తెలుగు,హిందీ, తమిళ భాషలకు సంబంధించిన సినిమా ట్రైలర్‌ను శనివారం హైదరాబాద్‌లోని ప్రొడ్యూసర్స్ కౌన్సి ల్ హాలులో జరిగిన కార్యక్రమలోరామ్‌గోపాల్ వర్మ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. మూడు భాషల్లో డిసెంబర్ 9న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.. నా సినిమాల్లో మరో కొత్తకోణం ఈ సినిమా అన్నారు. హీరో,హీరోయిన్లుతో వేలాది సినిమాలు

వచ్చాయి. దానికి భిన ంనగా ఇద్దరు అమ్మాయిల మధ్య ప్రేమకథతో దీన్ని మలిచామ న్నారు. మగవాళ్లతో వారిద్దరూ ఎలాంటి చేదు అనుభవాలను ఎదుర్కొన్నారన్న నేపథ్యంలో రొమాంటిక్ క్రైమ్, యాక్షన్, సస్పెన్స్ అంశాలతో సాగే సినిమా అన్నారు. హీరోల డేట్స్ దొరక్క పోయినా హీరోయిన్స్‌తో కూడ సినిమాలుచేయవచ్చని చెప్పేవిధంగా ఈసినిమా ఉంటుం దన్నారు. గతంలో తాను తీసిన సినిమా రీరిలీజ్ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ కొన్ని సినిమాలను రీ రిలీజ్ చేయాలన్న ఆలోచనలో ఉన్నామని, అందుకు సంబంధించి ప్రాసెస్ జరుగుతోందన్నారు. ఫ్యామిలీస్ ఈసినిమాను చూడరేమోనన్న అభిప్రాయాన్ని ఓపాత్రికేయుడు వ్యక్తంచేయగగా, ఫ్యామిలీస్ అంతా కలిసి చూడకపోయినా ఒక్కొక్కరు వేర్వేరుగా చూస్తారని ఆయన బదులిచ్చారు. ఈసినిమాను తనకు చెందిన విశాఖ టాకీస్ డిస్ట్రిబ్యూషన్ తరపున విడుదల చేస్తున్న నట్టికుమార్ మాట్లాడుతూ కొన్ని కారణాలతో ఈసినిమా విడుదలను తాను అడ్డుకున్నమాట వాస్తవమే అని, కానీ వరమ,నాకు మధ్య అరమరికలు అన్నీతొలగిపోవటంతోఇకపై ఇద్దరం కలిసి సినిమాలు చేయదల్చు కున్నట్టు తెలిపారు.. రొమాన్స్ మాత్రమే కాదని, మంచి కంటెంట్‌తో ఆసక్తిదాయకంగా ఈ సినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నాకు సొంతిల్లులా అన్పిస్తుంది: వరుణ్ ధావన్

వరుణ్ ధావన్ , కృతిసనోన్ కాంబినేన్‌లో వస్తున్న చిత్రం భేదియా.. ఈచిత్రం తెలుగులోతోడేలు టైటిల్‌తోగీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల అవుతుంది.. ఈచిత్రం ఈనెల 25న థియేటర్లలోవిడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా మేకర్స్ తెలుగు ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. నిర్మాత దినేష్ విజన్ మాట్లాడుతూ, అరవింద్‌గారికి, గీతా ఆర్ట్స్‌కు థాంక్స్ అని అన్నారు. మీరు మాకు ఇన్‌స్పిరేషన్ అని చెబుతూ, ఈ సినిమాను తెలుగులోరిలీజ్ చేయటం మాకు చాలా



ఆనందంగా ఉందన్నారు. తోడేలు సినిమా నవంబర్ 25న రిలీజ్ అవుతుందని అందరికీ కచ్చితంగా నచ్చేలా ఉంటుందన్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, బాహుబలి సినిమా తర్వాత తెలుగు, హిందీ, సౌత్, నార్త్ అని ఎల్లలు తీసేశాం అన్నారు. మంచి సినిమానుఎక్కడున్నా చూడటం అనేది ఒక కల్చర్‌గా మారిందన్నారు. నిర్మాత దినేష్‌విజన్ గురించి మాట్లాడూత, పుష్ప సినిమా కటే ముందే అల్లు అర్జున్ పెద్ద స్టార్ అవుతాడు అని నమ్మిఅల్లు అర్జున్‌తో సినిమాచేయటానికి వచ్చారని, ఫ్యూచర్‌లో ఆయన అల్లు అర్జున్ సినిమా తీయాలని కోరుకుంటున్నానని అన్నారు.వరుణ్ ధావన్ గురించి మాట్లాడుతూ, ఆయన హిందీలో సినిమా చేస్తే తెలుగులో డబ్‌చేయటం కాదు.. నువ్వు గీతా ఆర్ట్సలో సినిమా చేస్తేఆలిండియా డబ్ చేసి రిలీజ్ చేద్దాం అన్నారు. ఈసినిమాను తెలుగులో విడుదల చేయటం మంచి అవకాశంగా ఫీల్ అవుతున్నానని అన్నారు. వరుణ్ ధావన్ మాట్లాడూత, ఇది నాకు సొంత ఇల్లులా ఉందన్నారు. ఒక దర్శకుడు కొడుకుగా సినిమా నా బ్లడ్ లోనే ఉందన్నారు. మేం ఎపుడు సినిమాల గురించేచర్చించుకుంటామన్నారు.. ఓన్లీ హిందీ సినిమాలు మాత్రమే కాదు మేం తెలుగు సినిమాలు గురించి కూడ మాట్లాడుకుంటామని, ఇండియా లో చాలా మంది టాలెంటెడ్ పీపుల్ ముంబై,హైదరాబాద్‌కు చెందినవారే అన్నారు.మనం వేర్వేరు భాషలు మాట్లాడుకోవచ్చు. కానీ మనందరం ఇండియన్స్ అన్నారు. హీరోయిన్ కృతిసనోన్ మాట్లాడుతూ, చాలా రోజుల తర్వాత మళ్లీ ఇక్కడకు రావటం చాలా హ్యాపీగాఉందన్నారు. నాకెరీర్‌ను ఇక్కడే స్టార్ట్‌చేశానని,తోడేలు సినిమా ఈనెల 25న విడుదల అవుతుందన్నారు. మరోసారి మీ ప్రేమను అందివ్వండి అని కోరారు.. ఒక ఫన్ జర్నీమూవీ అని చెబుతూ ఈమూవీలో తోడేలు మెయిన్ హీరో అన్నారు. తెలుగు, హిందీ, తమిళ్‌లో2డి, 3డి వెర్షన్స్‌లో సినిమా రిలీజ్ కాబో తోందని అందరూ తప్పకుండా చూడాలని అన్నారు.

## ప్రశాంత్ వర్మ మూవీ 'హను-మాన్'

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్, యంగ్ ట్యాలెంటెడ్ హీరో తేజల ఫస్ట్ ఎవర్ ఒరిజినల్ ఇండియన్ సూపర్ హీరో చిత్రం 'హను-మాన్'.టీజర్‌ను ఈనెల 15న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే గత 15న సూపర్‌స్టార్ కృష్ణ మరణంతో టీజర్ విడుదలను వాయిదా వేశారు. కాగా శనివారం మేకర్స్ టీజర్ రిలీజ్ కోసం కొత్త తేదీని ప్రకటించారు. నవంబర్ 21న మధ్యాహ్నం విడుదల చేయనున్నట్టు తెలిపారు. హన్ను-మాన్ ఆయుధాన్ని చూపిస్తూ ఓ అద్భుతమైన పోస్టర్ ద్వారా మేకర్స్




టీజర్ డేట్‌ను ప్రకటించారు.. పోస్టర్‌లోతేజసజ్జ చేయి కొండపైన గధను ఎత్తటం కన్పిస్తోంది.. అతని చేతికి బ్రాస్‌లెట్, రాగి కంకణం , వేలికి రెండు ఉంగరాలు కూడ ధరించాడు.. పోస్టర్ టీజర్‌పై క్యూరియాసిటీని పెంచుతోంది.. అమృత అయ్యర్ హీరోయిన్‌గానటిస్తోంది. ఈ క్రేజీ పాన్‌ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్‌రాయ్, రాజ్ దీపక్‌శెట్టి కీలకపాత్రల్లో నటిస్తున్నారు. టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. హను-మాన్ ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది.. మేకర్స్ త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తారు.

## తెలుగులో 'జయ జయ జయ జయహే'

బేసిల్ జోసెఫ్, దర్శన రాజేంద్రన్ జంటగా విపిన్ దాస్ దర్శకత్వంలో రూపొందిన మలయాళ సినిమా జయ జయ జయ జయహే... మలయాళ సినిమాను 5 నుంచి 6 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు లక్ష్మీవారియర్, గణేష్ మీనన్. అక్టోబర్ 28న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీసువద్ద రూ.40కోట్లు వరకూ వసూలుచేసింది.. ఈచిత్రం కథాంశంను పరిశీలిస్తూ జయ తెలివైన మధ్య తరగతి అమ్మాయి. ఆమె తల్లిదండ్రులు కుమారుడి కోసం ఖరీదైన స్కూలులో చేర్పిస్తారు. అయితే జయను మాత్రం తన ఆశలకు వ్యతిరేకంగా ఇంటి దగ్గరలో చేరుస్తారు. అందుకే తల్లిదండ్రులపై అపుడపుడు తిరుగుబాటు చేస్తూ ఉంటుంది జయ... దీంతో చదువు పూర్తికాకముందే ఆమెకు పెళ్లి చేయాలనుకుంటారు పేరెంట్స్.. పౌల్ట్రీ యాజమానిరాజేష్‌ను జయకు సరైన వరుడిగా నిర్ణయిస్తారు. అయితే తన చదువును కొనసాగించటానికి అంగీకరించిన తర్వాత పెళ్లికి అంగీకరిస్తుంది జయ.. పెళ్లి తర్వాత రాజేష్ , జయ చదువు వాయిదా వస్తే ఇంట్లో జరిగే ప్రతిదీ తన ఇష్టప్రకారమే జరగాలని మొండిగా ఉంటాడు. ఆ తర్వాత జయను శారీరకంగా హింసిస్తాడు.. అది సర్వసాధారణ వ్యవహారంగా మారటంతో జయపేరెట్స్ మద్దతు కోరుతుంది.. కానీ వారు సర్దుకుపొమ్మని చెబుతారు. తనకు సాయం చేసేందుకు ఎవరూ రానన్న నిజాన్ని గ్రహించి తదనుగుణంగా చర్యలు తీసుకుని తన కష్టాలకు ఎలా ముగింపు పలికింది అనేది మిగతా కథ.. మే నెలలో షూటింగ్ మొదలు పెట్టి 42 రోజులోల పూర్తి చేసి అక్టోబర్‌లో విడుదల చేశారు. అంకిత్ మీనన్ సంగీతం అందించారు. కాగా ఈసినిమా డిజిటల్ రైట్స్‌ను డిస్నీ హాట్‌స్టార్ సొంతం చేసుకుంది.. త్వరలోతెలుగులో ఈసినిమా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.. తెలుగులో ఒక పెద్ద నిర్మాత ఈచిత్రం థియట్రికల్ రైట్స్‌ను సొంతం చేసుకోవటం విశేషం.



## సత్యదేవ్‌కు జోడీగా జెనిఫర్ పిచినెటో

వెర్సటైల్ హీరోసత్యదేవ్:, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కలిసి ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెర కెక్కుతున్న చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. సత్యదేవ్, డాలీ ధనంజయ్ ఇద్దరికీ ఇది 26వ ప్రాజెక్టు. నిర్మా తలు బాల సుందరం, దినేష్ సుందరం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం1గా క్రిమినల్ యాన్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఈచిత్రంలో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. ఒక హీరోయిన్‌గా ప్రియా భవానీశంకర్ పేరును ఇటీవలే ప్రకటించారు. కాగా శనివారం మరో హీరోయిన్ పేరును ప్రకటించారు.. ఈచిత్రంలో మరో హీరో యిన్‌గా జెనిఫర్ పిచినెటో నటిస్తోంది.. ఈ మేరకు విడుదల చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో జెనిఫర్ అల్ట్రా మోడ్రన్ లుక్‌లో ఆకట్టుకుంది. వెటరన్ యాక్టర్ సత్యరాజ్ ఈసినిమాలోకీలకపాత్రలో నటిస్తున్నారు. కథలో ఆయన పాత్ర చాలా



ఇంపాక్ట్‌ఫుల్‌గా ఉండబోతోంది.. చరణ్‌రాజ్ సంగీతం అందిస్తున్నారు. సత్యదేవ్ , ధనంజయ వైవిధ్యమైన పాత్రలతో అలరించి తమకంటూ ఒక మార్క్‌ను సంపాదించుకున్నారు. వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈసినిమాపై సహజంగానేప్రేక్షకుల్లో క్యూరియాసిటీ నెలకొంది.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
ఆదివారం, 20 నవంబర్ 2022

# యుద్ధప్రాతిపదికన పైపులీకు మరమ్మతులు

## 'వార్త'కు స్పందన



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 19 ప్రభాతవార్త :**
నగరపాలకసంస్థ కార్యాలయంలో పైపులీకును అరికట్టేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. 'ఇల్లు అయితే ఇలాగేనా', 'మేయర్ అంటే అంతచులకనా' అనే శీర్షికలతో వార్తలో వచ్చిన వార్తలపై ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. కార్యాలయంలో మేయర్ ఛాంబర్ వెనుక భాగంలో పైపులీకు అవడంతో భవనం తడిచి పాడవడమే కాకుండా కార్యాలయ ఆవరణం నాచుపట్టింది. దీంతో అటువైపు వెళ్ళిన ఉద్యోగులు జారిపడిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై వార్త దినపత్రికలో వార్తలు వచ్చాయి. ఈ వార్తలకు స్పందించిన ఇంజనీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు.

# పోలీస్ పహారాలో జోరుగా విస్తరణ పనులు



**గజపతినగరం, నవంబర్ 19 ప్రభాతవార్త :**
ఎప్పుడా...ఎప్పుడా అని ఎదురు చూస్తున్న గజపతినగరం పట్టణ పరిధి లోని 26వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులుకు ఎట్టకేలకు శనివారం తొలి అడుగు పడింది. హైవే అధికారులు ముందుస్తుగా తెలిపిన ప్రకారమే శనివారం ఉదయం పోలీస్ పహారా నడుమ విస్తరణ పనులో భాగంగా భవనాలు, దుకాణాలు తొలగింపు ప్రక్రియ మొదలు పెట్టారు. సి.ఐ లెంక అప్పలనాయుడు ఆధ్వర్యంలోని పోలీస్ సిబ్బంది, సెంట్రల్‌ఫోర్స్ బందోబస్తు నడుమ డి.ఇ నర్సింహమూర్తి, మూడు జెసిబిల సహాయంతో తొలగింపు పనులు చేపట్టారు. ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్ ప్రహరీగోడ తొలగింపుతో విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆ తరువాత హైవే అధికారులు మార్క్ చేసిన పాయింట్ వరకు తొలగింపు పనులు జోరు పెంచారు. ఈ క్రమంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రహరీగోడ ఆనుకుని ఉనన బడ్డీలు తొలగింపుతో చిరు వ్యాపారులు పూర్తిగా ఆధారం కోల్పోయారు. అలాగే వినాయకగుడి, ప్రభుత్వాసుపత్రి మధ్యగల చిన్న చిన్న దుకాణాలను కూడా పూర్తిగా తొలగించడంతో వారి పరిస్థితి కూడా దయనీయంగా మారింది. మిగతా చోట్ల భవనాలు కొద్ది వరకు మాత్రమే తొలగింపునకు గురవ్వడంతో వారి వ్యాపారులకు అడ్డంకి ఏర్పడలేదు. భవనాల తొలగింపు సమయంలో కొలతలు విషయంతో కొంత వివాదం చోటు చేసుకుంది. కొందరు భవనాలు యజమానులు డిఇ, సిఐలతో వాగ్వి వాదదానికి దిగారు. మార్కింగ్ పాయింట్ వరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తొలగించాలని ఇందులో మినహాయింపు లేదని డిఇ నర్సింహమూర్తి తేల్చి చెప్పారు.

# నూతన రైతుభరోసా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**రామభద్రపురం, నవంబర్ 19 ప్రభాతవార్త :**
రైతుదేశానికి వెన్నుముక అని నమ్మిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక సంస్క రణలు తీసుకొచ్చారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని తారాపురం గ్రామంలో 21 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభిం చారు. అనంతరం రైతుభరోసా కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, వైస్ ఎంపిపి బెల్లాన ప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, ఎంపిడిఒ రామమణి, తహశీల్దార్ గణపతిరావు, వైసిపి నాయకులు అద్దాల వెంకట రమణ, బోను చిన్నయ్య, చింతల సింహచలం, దర్రు పైడిరాజు, అప్పారావు, ఏకనాథ్, చందు, బాలకృష్ణ, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

## – గృహ నిర్మాణ సంస్థ ఇఇ శ్రీనివాస్



**నెల్లిమర్ల, నవంబరు 19 ప్రభాతవార్త :**
జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణాలను లబ్దిదారులు త్వరిత గతిన పూర్తి చేయా లని గృహ నిర్మాణ శాఖ ఇఇ వి.శ్రీనివాస్ సూచించారు. హౌసింగ్ డే కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలోని లేఅవుట్‌ను, అలాగే మండల పరిధిలోని చినబూరాడపేటను సందర్శించారు. ఈ సందర్భంగా రెండు చోట్ల గృహ లబ్దిదారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లా డుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, ఎంపీడీఓ జి.గిరిబాల, ఎఇ మురళీ మోహన్,ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు,తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాధం,వైసిపి నాయకుడు బెల్లాన రామారావు పాల్గొన్నారు.

# అక్రమ చర్చి నిర్మాణాన్ని తొలగించండి



**శృంగవరపుకోట, నవంబర్ 19 ప్రభాతవార్త :**
ఎస్.కోట పుణ్యగిరి దేవస్థానం పరిధిలో ఏర్పాటు చేసిన అక్రమ చర్చి నిర్మాణాన్ని తొలగించాలని కోరూతూ శ్రీ ఆదిభట్ల శ్రీ పీఠం అద్యక్షులు కల్యాణి ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ హిందూ మత సంఘం సభ్యులతో కలిసి శనివారం ఎస్.కోట దేవీబొమ్మ జంక్షన్ నుంచి పుణ్యగిరి దేవస్థానం, అలాగే చర్చి నిర్మాణం ప్రాంతం వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ఆదిభట్ల పీఠం అద్యక్షులు కల్యాణి మాట్లా డుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతనమైన పుణ్యగిరి మహాదేవస్థానం ప్రాంతంలో అక్రమంగా చర్చి నిర్మాణం చేపట్టడం ఎంతవరకు న్యాయమన్నారు. చర్చి నిర్మాణం చేపట్టిన ప్రాంతం అటవీశాఖ అనుమతులు లేకుండా అక్రమంగా చర్చి నిర్మాణం ఎలా చేపడతారన్నారు. గత కొంతకాలంగా అక్రమ చర్చి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇక ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని వారం రోజుల్లో అక్రమంగా నిర్మించిన చర్చిని వెంటనే తొలగించాలని, లేకపోతే చర్చి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించే వరకు ఉద్యమాన్ని మరికొంత ముందుకు తీసుకెళతామన్నారు. ఇప్పటికే మత మార్పిడిలు ఎక్కువయ్యాయని హిందూ మతస్తులను టార్గెట్ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలు హిందూ ధార్మిక సంఘాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను శనివారం గురాన అయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



**పాచిపెంట, నవంబర్ 19 ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పాచిపెంటలో శనివారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా శాఖాగ్రంథాల యంలో జరిగిన ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకొన్నారు. సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల ఉపన్యాసకులు దిశాచట్టం, మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన జాతీయ వారోత్స వాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారోత్సవ కార్యక్రమం నిర్వహించనునున్నట్టు లైబ్రరీయన్ ఉదయబాస్కర్ తెలిపారు. దిశా చట్టంపై హిందీ లెక్చరర్ మాట్లాడుతూ దిశా చట్టం మహిళలకు విద్యార్థినులకు శ్రీరామరక్ష అని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని ఈ చట్టంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో బహిరంగ ప్రదేశాల్లో పోలీస్‌శాఖ విస్తృత ప్రచారం నిర్వహించారని తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణాపై దృష్టిపెట్టాం

## – విశాఖ రేంజి డిఐజి ఎస్.హరికృష్ణ



**బొబ్బిలి, నవంబర్ 19 ప్రభాతవార్త :**
గంజాయి అక్రమ రవాణా దారులపై నిఘా పెంచామని విశాఖ రేంజి డిఐజి ఎస్.హరికృష్ణ తెలియజేసారు. శని వారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిశీ లించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ గంజాయి అక్రమ నిల్వలు, రవాణాను అరి కట్టేయందకు అన్ని చర్యలు తీసుకొంటామన్నారు. చెక్ పోస్టులు స్థాయి పెంచామన్నారు. పోలీసులకుటుంభాలకు ప్రభుత్వ అదేశాల ప్రకారం వీక్లీ సెలవులు వచ్చే విధంగా చర్యల తీసుకొంటున్నామన్నారు. జిల్లాకు ఒక క్యాంటిన పెట్టామన్నారు. బొబ్బిలి క్యాంటిన్ మొబైల్ క్యాంటిన్ వస్తుందన్నారు. గత సంవత్సరం 7500 ఎకరాలు పంట నాసనం చేసారన్నారు. చెక్ పోస్టులు పెంచామన్నారు. 79 మందిని అరెస్టు చేసామన్నారు. బొబ్బిలిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వచ్చేయందకు ప్రయత్నం చేస్తామన్నారు. చెడు మార్గాలలోకి వెళ్లకుండా 10వేల విద్యాసంస్థలలో కౌన్సిలింగ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దీపికా, డిఎస్పీ మెహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతీ ఒక్కరూ పొందాలి!



**గరివిడి, నవంబర్ 19 ప్రభాతవార్త :**
18 ఏళ్ళ నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని గరి విడి మండల తహశీల్దార్ తాడ్డి గోవింద సూచించారు. ప్రతీ విద్యార్థి తాను ఓటుహక్కు పొందడమే కాకుండా ప్రజల్ని ఓటు నమోదుపై చైతన్య పరచాలని ఆయన పేర్కొన్నారు. స్వీప్ సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్స్ కార్యక్రమంలో భాగంగా ఓటు నమోదుపై ప్రజలను చైతన్య చకితుల్ని చేసేందుకు శ్రీరాంనగర్ ఎస్.డి.ఎస్ స్వయంప్రతిపత్తి కళాశాలలో ఓటరు నమోదు అవగాహన సదస్సు జరిందీ. ఈ సదస్సులో తహశీల్దార్ గోవింద్ ఉపన్యసించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్లో ఓటు హక్కుఒకటని విద్యార్థులు ఓటు హక్కుపై నిర్లక్ష్య వైఖరి అవలంబించకూడదన్నారు. ఓటుహక్కు పొందడం మరింత మందిని ఓటర్లుగా చేర్పించే గురుతర బాధ్యతను విద్యార్థులు గుర్తెరిగి నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు ఓటు హక్కుకి సంబంధించి పలు అంశాలు వివరిం చారు. విద్యార్థులు ఓటుహక్కు పొందడం బాద్యత అని, వినియోగించుకుని ప్రజాస్వామ్యం లో ఉత్తమ పౌరులుగా మెలగాలని వక్తలు విద్యాలోకానికి దిశా నిర్దేశం చేశారు.

# మైనింగ్‌పై అభ్యంతరం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**మెరకముడిదాం, నవంబర్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని గరుగుబిల్లిలో మెస్సర్స్ ఆంధ్రా కంపెనీ వారు చేపట్టిన ప్రజాభిప్రా యసేకరణలో గ్రామస్తులు మైనింగ్ చేపట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు అద్యక్షతన జరిగిన ఈ అభిప్రాయసేకరణలో తమ గ్రామ సమీపంలో మైనింగ్ జరిపితే దుమ్ముధూళి చెలరేగే అవకాశం ఉందని, దారిలో పాఠశాల ఉందని అదికాక కొనిన వందల సంవత్సరాల నుంచి ఈ కొండపై వర్షాలు పడక పోయినప్పుడు ప్రతీ ఏడాది కొండపై పూజలు చేస్తున్నామని గ్రామస్తులు వ్యక్తం చేశారు. ఇదీ తమ మనోభాలను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ ఇ.ఇ.సుదర్శనరావు, తహశీల్దార్ రత్నకుమార్ మండల నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు దిమాగ్ కరాబ్ : వైకాపా నాయకులు



**సాలూరు, నవంబర్ 19 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టి జేజేలు పలుకుతుంటే అది ఒర్వలేక చంద్రనాయుడు అండ్‌కో మతిస్థిమితం కోల్పోయి మాట్లా డుతున్నారని వైకాపా నాయకులు ఎద్దేవా చేశారు. శనివారం రాష్ట్ర నాయకుడు, కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ జరజాపు ఈశ్వరరావు వైకాపా నాయకులు ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని, ఆయనకు ప్రజలకు అందిస్తున్న అభిమానాన్ని చూసి చంద్ర బాబు ఒర్వలేక పోతున్నారని విమర్శించారు. 14 సంవత్సరాల చంద్రబాబు ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధిని జగన్ ప్రభుత్వం మూడున్నరేళ్ళలో చేసి చూపెట్టిందని స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనిమ ఊడు రాజధానుల ప్రతిపాదన సిఎం చేస్తే దానిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అమరావతిని రాజధాని చేస్తే అక్కడ రియల్ ఎస్టేట్ దందా నడిపిద్దామని చంద్రబాబునాయుడు ప్రయత్నించారన్నారు. ఆ ప్రయ త్నాలు ఫలించక చంద్రబాబు మతిస్థిమితం లేకుండా పలు రకాలుగా మాట్లాడుతున్నారని దీంతో దిమాగ్‌కరాబ్ అయ్యిందని తెలియజేశారు. వైకాపా నాయకులు జరజాపు సూరిబాబు, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, గిరి, రఘు, వెంకటరమణ, పప్పల లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి బొత్స



**గరుగుబిల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త :**
జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు కుటుంబాన్ని శనివారం రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారా యణ పరామర్శించారు. బాపూజీ నాయుడు మాతృమూర్తి అయిన మరిశర్ల రమణమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రావివలస వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈయనతో పాటు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్.వి.డి రమణ పార్వతీపురం రెవెన్యూ డివిజన్ అధికారిని కె.హేమలత, స్థానిక ఎంపిపి ఉరిటి రామారావు, బొబ్బిలి బుడా చైర్మన్ ఇంటి గోపాలరావు తదితరులు ఉన్నారు.

# మంచినీటి ట్యాంకులను పరిశీలించిన టీడీపీ నేతలు





**విజయనగరం (ప్రభాత వార్త) :**
నగరంలోని తాగునీటి సరఫరా తీరుతెన్నులను శనివారం టీడీపీ బృందం పరిశీలించింది. ప్రధానంగా కంటోన్మెంట్ ప్రాంతానికి మంచినీటి సరఫరా కలెక్టరేట్ సమీపంలోని ప్రజారోగ్యశాఖ ఆవరణలో గల వాటర్ ట్యాంక్ నుండి సరఫరా అవుతుంది. తాటిపూడి నుండి గ్రావిటీ ద్వారా నీరు కంటోన్మెంట్‌లోని వాటర్ ట్యాంక్‌లకు వస్తోంది. అక్కడ నుండి కంటోన్మెంట్ ప్రాంతంలోని పలు వార్డుల ప్రజలకు తాగునీటి సరఫరా రోజు విడిచి రోజు జరుగుతోంది. అయితే గత కొద్ది రోజులుగా తాగునీరు బురదమయంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బురదతో కలిసిన తాగునీటిని ఎలా వినియోగించాలో అర్థం కాక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ బృందం ఇటీవల త్రాగునీటి సరఫరా తీరుపై జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ సరఫరాలో ఎటువంటి మార్పు లేదు. ఈ పరిస్థితుల్లో టీడీపీ నాయకులు కంటోన్మెంట్‌లోని త్రాగునీటి సరఫరా నీళ్ల ట్యాంకులను పరిశీలించింది. నీళ్ల ట్యాంకుల అడుగున బురద చేరుకొని ఉండడం, అక్కడ పరిస్థితులను కూడా పరిశీలించారు. సరఫరా జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. బురద నీరు సరఫరా జరుగుతున్న తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తూ మరోమారు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆల్తి బంగారుబాబు, పార్టీ నాయకులు కోంద్రు శ్రీను, కర్రోతు నర్సింగరావు, కంది మురళీనాయుడు, మైలపల్లి పైడిరాజు, మజ్జి త్రినాథ, గంటా పోలినాయుడు, కండువా ప్రకాష్, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన



**బాడంగి, నవంబర్ 19 ప్రభాతవార్త :**
55వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా ఆరవ రోజు బాడంగి గ్రంథాలయంలో ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా దిశచట్టం, మహిళా సాధికా రతపై అంశపై గ్రంథాలయ పాఠకులకు, విద్యార్థిని, విద్యార్థులకు బాడంగి ఎస్.ఐ జయంతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు మంచి ప్రవర్తన కలిగిన ఉండాలని సూచించారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. దిశయాప్ మహిళలకు ఎలా ఉపయోగపడుతుందో తెలియజేశారు. దిశ చట్టం అమలు చయడంలో రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత బాడంగి ఎస్.ఐ జయంతి పిన్నవయస్సులో ఉన్నత పదవిని చేపట్టిన ఉత్తమ ప్రజాప్రతినిధిగా సేవలు అందించిన బాడంగి ఎంపిపి గౌరీ బాడంగి గ్రంథాలయ తరపున సన్మానం చేయడం జరిగింది. తరువాత గ్రంథాలయంలో పాటు సమాజానికి ఉత్తమ సేవలు చేస్తున్న ఎంఎల్ఒ రవి బాబును, గ్రంథాలయాధికారి దుర్గా ప్రసాద్‌ను అభినందిస్తూ బాడంగి ఎస్.ఐ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బోగి గౌరి, జడ్పీటీసీ రామారావు, కెజిబివి ప్రిన్సిపాల్ నజియా, వివిధ పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రబీలో నీరు విడుదల చేయడం లేదు



**పార్వతీపురం, నవంబర్ 19 ప్రభాతవార్త :**
జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శనివారం జిల్లా కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు గోనె సంచులు సమకూర్చుకుటే ప్రభు త్వమే గోనె సంచులు ఖరీదు ఇస్తుందని తెలిపారు. గోనె సంచుల సమస్యను పరిష్క రించుటకు ఈ విషయంపై రైతులకు విస్తృతంగా తెలియజేయాలన్నారు. గత సంవత్సరం రవాణా చార్జీలపై తుది నిర్ణయం జరిగిందని మిల్లర్లకు సర్దుబాటు జరుగుతుందని తెలిపారు. జలవనరుల ప్రాజెక్టులలో మరమ్మతు, నిర్మాణ పనులు చేపడుతున్న దృష్ట్యా ప్రాజెక్టు పరిధిలో ఆయకట్టుకు నీరు విడుదల జరిగిందని తెలియజేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అద్యక్షులు వాకాడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇక్రాప్ నమోదు చేసుకున్న రైతు లందరి నంఉచి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. ఒడిసా నుంచి దాన్యం ఈ జిల్లాకు రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు ఇక్రాప్ మేరకు మాత్రే ధాన్యం అమ్మాలని తెలి పారు. గోనె సంచులు ఇంకా కొన్ని రైతుభరోసా కేంద్రాలకు చేరలేదని వెంటనే అన్నీ రైతు భరోసా కేంద్రాలకు అందజేయాలన్నారు. ఎనభైశాతం పంట కోతకు సిద్ధమైందని, కోతలు మొదలు అవుతున్నాయని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. హమాలీలను, రవాణా చార్జీలు వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగానే మిల్స్ అనుసంధానం చేయాలని, అవసరం మేరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు పంపుటకు ప్రణాళిక సిద్దం చేసుకోవాలని తెలిపారు. క్రూర మృగాల సమస్యను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అడవి ఏనుగులు వలన నష్ట పోయిన పంటలకు నిబంధనలు ప్రకారం నష్టపరిహారం అదించుటకు ఆర్థికశాఖకు ప్రతిపాద నలు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి ఎ.ఈశ్వర రావు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్‌కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి వేమూరి తిరుపతయ్య, వ్యవసాయాధికారి రేఖ, తదితరులు పాల్గొన్నారు.

20-11Pg10exHMNWJQEBPRG:Layout 1 11/20/22 12:53 AM Page 1



# సెలక్షన్‌కమిటీపై బిసిసిఐ వేటు






**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరలేకపోవడంతో చేతన్‌శర్మ ఆధ్వర్యంలోని సెలక్షన్ కమిటీపై బిసిసిఐ వేటువేసింది. సీనియర్‌పురుషులజట్టు జాతీయ సెలక్టర్ల నియామకంకోసం బోర్డు దరఖాస్తులు ఆహ్వానించింది. నవంబరు 28వ తేదీవరకూ దరఖాస్తులు దాఖలుచేయవచ్చని బిసిసిఐ సూచించింది. సీనియర్ సెలక్షన్‌కమిటీ నాలుగేళ్లపాటు బాధ్యతలు నిర్వహించేలా బిసిసిఐ ఛాన్స్ ఇస్తుంది. అవసరం అనుకుంటే కమిటీ గడువును కూడా పొడిగిస్తుంది. కానీ ఈసారి మాత్రం గడువుకుముందే వారిని బాధ్యతల నుంచి తప్పించడం గమనార్హం.

బిసిసిఐ ఎజిఎం తర్వాత చేతన్‌శర్మను సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌పదవినుంచి తొలగిస్తారని అక్టోబరు 18న ఒక కథనం వచ్చింది. కానీ తొలగింపుపరంగా నలుగురుసభ్యుల సెలక్షన్‌కమిటీకి ఇంకా సమాచారం రాలేదు. కొత్త సెలక్షన్‌కమిటీ ఛైర్మన్ ఒక్కోఫార్మాట్‌లో కెప్టెన్‌ను ఎంపికచేయాల్సి ఉంటుంది. స్ప్లిట్‌కెప్టెన్సీ దిశగా బిసిసిఐ అడుగులువేస్తోందని తెలుస్తోంది ఒకే కెప్టెన్‌స్థానంలో ఇద్దరులేదా ముగ్గురు కెప్టెన్లు ఉంటారు. ఉత్తర ప్రాంతానికిచెందిన చేతన్‌శర్మ సెంట్రల్‌జోన్‌నుంచి హర్విందర్‌సింగ్, సౌత్‌జోన్‌నుంచి సునీల్‌జోషి, ఈస్ట్‌జోన్‌నుంచి దేబశిష్‌మహంతి సీనియర్‌జట్టు సెలక్టర్లుగా ఉన్నారు. జోషి, హర్విందర్ 2020 ఫిబ్రవరిలో జాతీయసెలక్టర్లుగా నియమితులయ్యారు. 2021 జనవరిలో నిర్వహించిన బిసిసిఐ వార్షిక సమావేశం తర్వాతచేతన్‌శర్మ సెక్షన్ కమిటీ ఛైర్మన్‌పదవిని చేపట్టారు. మహంతి, అబే కురువిల్ల సెలక్టర్లుగాచేరారు. ఈ ఏడాదిఫిబ్రవరిలో కురువిల్లా తప్పుకున్నాక వెస్ట్‌జోన్‌నుంచి ఎవ్వరూ లేరు. టి20 ప్రపంచకప్ ఓటమితో చేతన్‌శర్మపై ఒత్తిడిపెరిగింది. ఆతడి హయాంలోనే గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లో నిష్క్రమించింది. టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఓడింది.

చేతన్‌శర్మ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగాలంటే భారత్ టి20 ప్రపంచకప్ గెలవడం మినహా మరోదారిలేదు. కానీ న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌పర్యటనలకోసం ఒకేసారి నాలుగుజట్లను ఎంపికచేయా లని ఆతడిని అడగడం అసాధారణం అని బిసిసిఐ వర్గాలుచెపుతున్నాయి. సరైన జట్టును ఎంపికచేయలేకపోవడం, ఏడాది లోనే ఎనిమిది మందికెప్టెన్లను నియమించడం, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడం, గాయంకారణంగా 8 నెలలపాటు దూరంగా ఉన్న కెఎల్ రాహుల్‌ను టి20 ప్రపంచకప్‌కు ఎంపిక చేయడం, టీమిండియా వెంట ప్రతి టూర్‌కువెళ్లినా జట్టుకూర్పులో ఒకనిర్ణయా నికి రాలేకపోయినట్లు చేతనశర్మపై విమర్శలున్నాయి. 37 ఏళ్లశిఖర్‌ధావన్‌ను వచ్చే ఏడాది వన్డే వరల్డ్‌కప్‌కోసం సమాయత్తంచేస్తుండటం ఆతడి వయసును పరిశీలించకపోవడంకూడా చేతన్‌కు ప్రతిబంధకం అయింది. రెండు ప్రపంచకప్‌లకు సెలక్టర్లుగా ఉన్నా చేతన్‌శర్మ కమిటీ దేశవాళీక్రికెట్ ఐపిఎల్ క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వలేదు. స్పెషలిస్టులను ఎంపికచేయలేకపోయింది. రెండు టి20 ప్రపంచకప్‌ల్లో భారత్ పదివికెట్ల తేడాతో ఓడింది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు.

వన్డేలో టెస్ట్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా ఉంటే 2024 టి20 ప్రపంచకప్‌కు హార్ధిక్‌పాండ్య పొట్టిఫార్మాట్‌కెప్టెన్‌గా ఉంటాడని తెలుస్తోంది. 60 ఏళ్లలోపు వయసు ఉండి కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు లేదా పది వన్డేలతోపాటు 20 ఫస్ట్‌క్లాస్‌మాచ్‌లు ఆడి ఉండాలని బిసిసిఐ అర్హతలు వెల్లడించింది. జనవరి 2023లో కొత్తప్యానెల్ ఏర్పడుతుందని అంచనా.

# నేటినుంచి ఫిఫా అంతర్జాతీయ పోటీలు



**దోహా:** ఫుట్‌బాల్ అభిమానులకోసం సాకర్‌పండుగవచ్చేసింది. ఖతార్ వేదికగా ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ పోటీలు ప్రారంభం అవుతున్నాయి. 20నుంచి డిసెంబరు 18వరకూ ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఖతార్‌లోనే జరుగుతుంది. క్రికెట్‌లో 16 జట్లు పాల్గొంటుంటే ఫుట్‌బాల్ పోటీల్లో అందుకు రెట్టింపు 32జట్లు పోటీపడుతున్నాయి. ఫుట్‌బాల్ చరిత్రలోనే ఖతార్ తొలిసారి ఆతిథ్యం ఇస్తోంది. 20న జరిగే తొలిమ్యాచ్‌లో ఈక్వెడార్‌తో ఆతిథ్య ఖతార్‌జట్టు తలపడుతోంది. ఫుట్‌బాల్‌పోటీల్లో ఖతార్‌కు ఇదే మొదటిసారి.

ఆతిథ్యహోదాలో ఖతార్ ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. మొత్తంగా ఏడు అత్యాధునిక స్టేడియాలను ఖతార్‌నిర్మించింది. గత ఏడాదియూరోకప్ ఛాంపియన్‌గా నిలిచిన ఇటలీ ఈ ప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోయింది. 32 జట్లను గ్రూప్‌నకు నాలుగుజట్ల చొప్పున ఎనిమిది గ్రూపులుగా విభజించారు. మొదట లీగ్‌దశ జరుగుతుంది. ప్రతిగ్రూపులో ఉన్న ప్రతిజట్టు గ్రూపులోని ఇతర మూడుజట్లతో ఒక్కోమ్యాచ్ ఆడుతుంది. లీగ్‌ముగిసాక ప్రతిగ్రూప్‌లోను టాప్2లో నిలిచిన రెండుజట్లు ప్రీక్వార్టర్స్‌కు అర్హతసాధి స్తాయి. అంటే 16 జట్లు నాకౌట్‌దశకు చేరతాయి.

అక్కడినుంచి ప్రతిజట్టుకు రెండో ఛాన్స్ ఉండదు. గెలిచిన జట్టు ముందుకు. ఓడినజట్టు ఇంటికి అన్న తీరున టోర్నీ ఉంటుంది. 16 జట్లమధ్య ప్రీక్వార్టర్స్ ఎనిమిది మ్యాచ్ లుంటాయి. గెలిచిన నాలుగుజట్లు సెమీస్‌కు వెళతాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు ఫైనల్‌కు వెళతాయి. ఫైనల్స్‌లో ఓడిన రెండుజట్లమధ్య మూడోస్థానంకోసం మ్యాచ్ ఉంటుంది. ఇక ఫైనల్ డిసెంబరు 18న జరుగుతుంది. తొలిమ్యాచ్ భారత్ కాలమానం ప్రకారం రాత్రి 9.30కి ప్రారంభం అవుతుంది. ప్రతిరోజు మూడు లేదా నాలుగు మ్యాచ్‌ల చొప్పున జరుగుతాయి.

# సన్‌రైజర్స్‌కు కెప్టెన్ ఎవరు!




**ముంబయి:** ఐపిఎల్ 2023కి సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను రిలీజ్‌చేసింది. విలియమ్సన్‌కోసం గత సీజన్‌లో వార్నర్‌ను వదిలేసిన ఆరెంజ్ ఆర్మీ ఇపుడు కేన్‌మామను కూడా వదిలేసింది.వచ్చే సీజన్‌లో ఎవరు కెప్టెన్ అవుతారన్న అంశంపై ఇపుడు ఉత్కంఠ రేకెత్తిస్తోంది.సన్‌రైజర్స్ జట్టులో మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్‌లకు మాత్రమే కెప్టెన్‌గా ఉండే ఛాన్స్ ఉంది. మార్‌క్రమ్ గతంలో సఫారీ కెప్టెన్‌గా వ్యవహరిస్తే భువనేశ్వర్ గతంలో వార్నర్ గైర్హాజరీలో సన్‌రైజర్స్‌కు నాయకత్వం వహించాడు. గతంలో వేలానికి ముందు రూ.14 కోట్లకు విలియమ్సన్‌ను రిటైన్‌చేసుకున్న సన్‌రైజర్స్ ఈసారి వేలానికిముందు ఆతడిని రిలీజ్‌చేసినా వేలంలో ఆతడిని తిరిగి దక్కించుకునే ఛాన్స్‌లేక పోలేదు. మిగిలినజట్లు పోటీ పడినా విలియ మ్సన్‌ను 10 కోట్లకు ఆరెంజ్ ఆర్మీ దక్కించుకో వచ్చు. అలాచేయడంవల్ల మేనేజ్‌మెంట్‌కు నాలుగు కోట్లు ఆదా అవుతాయి. ఇక సన్‌రైజర్స్‌కు కెప్టెన్ సత్తా ఉన్నోడు శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక. బలమైన జట్టుకాక పోయినా శ్రీలంకను ఈ ఏడాది ఆసియకప్ విజేతగా షనక నిలిపాడు. పేస్‌బౌలింగ్ ఆల్‌రౌండర్‌గాను షనకకు మంచి రికార్డు ఉంది. కెప్టెన్సీ ఇస్తే దీర్ఘకాలం ఆతడినే కొనసాగించే ఛాన్స్ ఉంది. టి20ల అండర్‌రేటెడ్ ఆల్‌రౌండర్లలో జేసన్ హోల్డర్‌ఒకడు. గతసీజన్‌లో ఎల్ఎస్‌జి తరపన 12 మ్యాచ్‌లు ఆడిన హోల్డర్ 14వికెట్లుతీసాడు. గతంలో సన్‌రైజర్స్ తరపునాడి హోల్డర్ టీమ్ విజయంలో కీలకపాత్రపోషించాడు. ఆరెంజ్ ఆర్మీతరపున 16 మ్యాచ్‌ల్లో 167 పరుగులుచేయడంతో పాటు 31 వికెట్లుతీసాడు. విలియమ్సన్ వద్దనుకుంటే మయాంక్ అగర్వాల్‌వైపు చూసేఛాన్స్‌ఉంది. గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఆతడే కెప్టెన్. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌వైపు సన్‌రైజర్స్ చూస్తోంది. భారీ మొత్తంలో నగదు ఉండటంతో బెన్‌స్టోక్స్‌ను ఆరెంజ్ ఆర్మీ వేలంలో దక్కించుకునే అవకాశం లేకపోలేదు. బెన్‌స్టోక్స్‌వస్తే కెప్టెన్సీ పగ్గాలు ఇస్తుందని అంచనా.

# రెండో మ్యాచ్‌కూ తప్పని వరుణుడి గండం

## మౌంట్ మాంగనూయిలో భారీ వర్షాలు



**వెల్లింగ్టన్:** టీమిండియాతోజరగాల్సి నన్యూజిలాండ్ తొలి టి20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయినసంగతి తెలిసిందే. ఇక సిరీస్‌లోభాగంగా ఆదివారం న్యూజి లాండ్‌తో జరిగే రెండో వన్డేలో తలపడేందుకు టీమిండియా సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో హార్ధిక్ పాండ్యా నేతృత్వంలోని భారత జట్టు శనివారం మౌంట్ మంగనూయ్‌లో ప్రవేశించింది. అక్కడకు చేరుకున్న టీమిండియాకు అక్కడి సాంప్రదాయ మావోరి పొహిరి స్వాగతం లభించింది. స్వాగత వేడుకలో డ్యాన్స్, గానం, హొంగీభాగంగా ఉంటాయి. సాధారణంగా అతిథులను ఆహ్వానించేసమయంలో వీటిని ఉపయోగిస్తారు. ఇందుకు సంబంధించిన విడియోను టీమిండియా వెటరన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌సోషల్‌మీడియాలో షేర్‌చేసాడు. దీనితో ఈ విడియోసోషల్‌మీడియాలో వైరల్ అయింది. రెండో టి20కి కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. గత రెండురోజులుగా మౌంట్ మాంగనూయ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక రెండో టి20 మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభం అవుతుంది. తొలి టి20 జర్కపోవడంతో రెండో టి20లో జట్టుమార్పులు కష్టంగా ఉంది. టాస్‌లేకుండానే తొలిమ్యాచ్ రద్దయింది. ఈనేపథ్యంలోనే తొలిమ్యాచ్ జట్టుతోనే రెండో మ్యాచ్‌కు ఆడేఛాన్స్ ఉంది. ఇదేజరిగితే వికెట్‌కీపర్ సంజూశాంసన్, పేసర్ ఉమ్రాన్ మాలిక్‌కు మళ్లీ నిరాశతప్పదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.